


# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు


**Voice of the leader**

రహదారులు ఆర్థిక, సామాజిక అభివృద్ధికి దోహదపడతాయి. అటువంటి రోడ్ల పరిస్థితి జగన్ పాలనలో అధ్వాన్నంగా మారింది. గజానికో గుంత... అడుగుకో గొయ్యి అన్న విధంగా రోడ్ల దుస్థితి ఉంది. రోడ్లు నరకప్రాయంగా మారి ప్రయాణీకులు, వాహనాలు దెబ్బతింటున్నాయి. గత నాలుగున్నరేళ్లుగా రోడ్లు కనీస నిర్వహణ మరమ్మత్తులు లేక 2022లో 18,739 రోడ్డు ప్రమాదాలు జరిగాయి. అనంత-అమరావతి ఎక్స్ ప్రెస్ హైవేకు భూసమీకరణ చేయలేదు. – నారా చంద్రబాబునాయుడు

FIRST TELUGU MULTIMEDIA E-PAPER


ఏపీజీ పొన్నవోలు వ్యాఖ్యలు కోర్టు ధిక్కారమే: కనకమేడల 2

గంగపుత్రులకు మత్స్యదినోత్సవ శుభాకాంక్షలు: అచ్చెన్నాయుడు 2

నేషనల్ హెరాల్డ్ కేసు: రూ. 752 కోట్ల ఆస్తులు అటాచ్! 5


# రాష్ట్రంలో ప్రజాస్వామ్యం ఖూనీ: అచ్చెన్నాయుడు



- ఓటర్ల జాబితాల్లో లెక్కలేనన్ని అక్రమాలు
- సీనియర్ అధికారులను సైతం బ్లాక్‌మెయిల్ చేస్తున్నారు
- ఏపీలో జగన్ సొంత వ్యవస్థ ద్వారా ఎన్నికల ప్రక్రియ నిర్వహణ
- వాలంటీర్లు, సచివాలయ ఉద్యోగుల కనుసన్నల్లోనే ఓటర్ల చేర్పులు, తొలగింపులు
- వారిని ఎన్నికల విధులకు దూరంగా ఉంచాలి
- టీడీపీ ఓట్లను ఇష్టానుసారం తొలగిస్తున్నారు
- చర్యలు తీసుకోవాలని సీఈసీకి టీడీపీ నేతల ఫిర్యాదు

2



జగన్ కిరాయి సైన్యంలా మారిన

## ఖాకీల కోరలు ప్రజలే పీకేస్తారు: లోకేష్

అమరావతి: అధికార పార్టీ నేతల తొత్తులుగా మారిన కొందరు ఖాకీలు పోలీసు వ్యవస్థకే మచ్చ తెస్తున్నారని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ విమర్శించారు. కర్నూలు జిల్లా మంత్రాలయం నియోజకవర్గం కోసిగి ఐటీడీపీ అధ్యక్షుడు షేక్.హుస్సేన్ సాబ్‌పై అక్కడి ఎస్సై విచక్షణా రహితంగా దాడి చేసి గాయపరిచారన్నారు. టీడీపీ అంటే అంత ఇష్టమా అని ఎస్సై సతీష్‌కుమార్ దుర్భాషలాడటం, స్టేషన్‌కి పిలిచి కొట్టడం దారుణం. అంబులెన్స్ డ్రైవర్‌గా పని చేస్తున్న హుస్సేన్ సాబ్‌ను... రోగిని ఆసుపత్రికి తీసుకెళ్లాలని అబద్ధం చెప్పి పోలీసులు స్టేషన్‌కు తీసుకెళ్లి, తీవ్రంగా కొట్టారన్నారు. జగన్ కిరాయి సైన్యం మాదిరి మారి, గీత దాటిన వారికి ప్రజలే కోరలు పీకుతారని హెచ్చరించారు. హుస్సేన్ సాబ్‌కు పార్టీ అండగా ఉంటుందని లోకేష్ భరోసా ఇచ్చారు.

భవిష్యత్తు గ్యారెంటీ సక్సెస్‌తో

## వైసీపీ నేతల్లో వణుకు: అచ్చెన్నాయుడు

- హైకోర్టు వ్యాఖ్యలతో జగన్ రెడ్డి మైండ్ బ్లాక్
- దొంగ ఓట్లపై టీడీపీ ఢిల్లీ స్థాయిలో పోరాటం
- ఈ అంశాలనుండి ప్రజల దృష్టి మళ్లించేందుకే సజ్జల అబద్ధాల ప్రెస్ మీట్
- టీడీపీ ప్రచార కార్యక్రమాన్ని అడ్డుకునేందుకే డేటా చౌర్యం అంటూ దుష్ప్రచారం



అమరావతి,చైతన్యరథం: టీడీపీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమానికి వస్తున్న స్పందనతో వారి భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారుతోందనే భయంతో వైసీపీ నేతలు నిద్రలేని రాత్రులు గడుపుతున్నారని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. చంద్రబాబు బెయిల్ పిటిషన్‌పై సీఐడీ, ఏఏజీ పొన్నవోలు సుధాకరరెడ్డి అసత్య ఆరోపణలపై హైకోర్టు సీరియస్ వ్యాఖ్యలు చేసిందని, విచారణ సందర్భంలో సుప్రీంకోర్టు, హైకోర్టు తీవ్ర వ్యాఖ్యలు చేయడం సహజంగా జరుగుతున్నదనేనన్నారు. కానీ సజ్జల రామకృష్ణారెడ్డి హైకోర్టును ధిక్కరించేలా, దురుద్దేశాలు ఆపాదించే విధంగా మాట్లాడటాన్ని ప్రజలు అసహ్యించుకుంటున్నారని, చంద్రబాబు బెయిల్‌ని ప్రజలు స్వాగతిస్తున్నారని తెలిపారు. టీడీపీపై సజ్జల లేనిపోని అభాండాలు వేస్తున్నారన్నారని మంగళవారం ఒక ప్రకటనలో అచ్చెన్నాయుడు విమర్శించారు. ప్రజల వ్యక్తిగత గోప్యతకు భంగం కలుగుతుందని సజ్జల బాధపడుతున్నారా లేక వారు చేసే దొంగ పనులకు భంగం కలుగుతోందని బాధపడుతున్నారా అని ప్రశ్నించారు. రకరకాల యాప్‌ల ద్వారా సమాచారాన్ని ఫీల్డ్ ఆపరేటింగ్ ఏజెన్సీ సేకరిస్తున్న విషయం వాస్తవం కాదా అని అడిగారు.

- మిగతా 2లో..

## అవినీతి మీడియాలో న్యాయస్థానాలు, న్యాయమూర్తులపై విష ప్రచారమా: షరీఫ్



చంద్రబాబుని అన్యాయంగా 52 రోజులు జైల్లో పెట్టి తప్పు చేసినందుకు జగన్‌రెడ్డి, అతని జేబు సంస్థ సీఐడీ బేషరతుగా క్షమాపణ చెప్పాలి

4

పేదలు సంతోషంగా ఉంటే

## జగన్‌రెడ్డి చూడలేడు: సౌమ్య



ప్రజల్ని వీరబాదుడు బాదుతూ.. తన ఖజానా నింపుకుంటున్నాడు

5

చైతన్యరథం

# మత్స్య రంగ అభివృద్ధి చంద్రబాబుతోనే సాధ్యం

- మత్స్యకారుల బతుకుల్ని ఛిద్రం చేసిన జగన్‌రెడ్డి
- గంగపుత్రులకు మత్స్యదినోత్సవ శుభాకాంక్షలు: అచ్చెన్నాయుడు

అమరావతి: టీడీపీ అధికారంలో ఉన్నపుడు రాష్ట్ర మత్స్య రంగాన్ని అంతర్జాతీయ స్థాయిలో అగ్రస్థానంలో నిలపడమే లక్ష్యంగా పని చేశామని పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. జగన్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన తరువాత మత్స్యకారుల బతుకుల్ని ఛిద్రం చేశారన్నారు. అంతర్జాతీయ మత్స్యకార దినోత్సవ సందర్భంగా రాష్ట్రంలోని గంగపుత్రులకు అచ్చెన్నాయుడు ఒక ప్రకటనలో శుభాకాంక్షలు తెలియజేశారు. సుదీర్ఘ సముద్రతీరం, నిపుణులైన మన మత్స్యకుటుంబాలు రాష్ట్రానికి ఓ వరమన్నారు. టీడీపీ అధికారంలో ఉన్నపుడు రాష్ట్ర మత్స్య రంగం అభివృద్ధి కోసం 2014-19 ఐదేళ్ల కాలంలోనే ఏకంగా రూ.788.38 కోట్లను ఖర్చు చేశాం. ఆదరణ పథకం కింద వలలు, పడవలు, ఐస్ బాక్సులు సహా ఇతర వృత్తి పరికరాలను 90శాతం సబ్సిడీతో అందించాం. ఇన్ ఇన్ ల్యాండ్ సొసైటీ మత్స్యకారులకు 75 శాతం సబ్సిడీతో వలలు, పడవలు అందించాం. డీప్ సీ ఫిషింగ్ నెట్స్, ఏరియేటర్స్, ఇన్లాండ్ నెట్స్, ఇన్లాండ్ బోట్స్, ఫైబర్ బోట్స్, గిల్ నెట్స్, రిఫర్ వ్యాన్స్, సముద్రపు పంజరాలు అందించాం. డీజిల్ సబ్సిడీ తీసుకొచ్చి మత్స్యకారులకు తోడుగా నిలిచాం. దేశంలో తొలిసారిగా 50ఏళ్లు దాటిన మత్స్యకారులకు పెన్షన్ అందించిన ఘనత తెలుగుదేశం ప్రభుత్వానిదే. మత్స్యకారుల పిల్లల చదువుల కోసం శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, పశ్చిమ గోదావరి, గుంటూరు, ప్రకాశం జిల్లాల్లో ఆరు రెసిడెన్షియల్ పాఠశాలలు ప్రారంభించాం. వేటకు వెళ్లి మరణించిన వారికి నెల రోజుల్లోనే డెత్ సర్టిఫికెట్ అందించి రూ.5లక్షల బీమా కల్పించాం. హేచరీల్లో చేపపిల్లలు పెంచి చెరువులు, రిజర్వాయర్లలో వదిలి మత్స్యకారులకు వేట బాధ్యతలు అప్పగించాం.

గతంలో ఆక్వా ఉత్పత్తుల్లో అగ్రస్థానంలో ఉన్న రాష్ట్రం ప్రస్తుత ప్రభుత్వ విధానాలు, చేతకానితనంతో దిగజారిపోయింది. ఆక్వా రైతులకు జగన్ రెడ్డి వచ్చాక విద్యుత్ సబ్సిడీ నిలిపివేశారు. రాష్ట్రంలోని చెరువులు, రిజర్వాయర్లను మత్స్యకార సొసైటీలకు కాకుండా బహిరంగ వేలం వేసేలా జీవో నెం.217 తెచ్చి మత్స్యకారుల పొట్టకొట్టారు. రాష్ట్రంలోని మత్స్యకారులకు, మత్స్యరంగానికి మెరుగైన రోజులు రావాలంటే తిరిగి తెలుగుదేశం ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకోవాల్సిన ఆవశ్యకత ప్రజలందరిపైనా ఉందని అచ్చెన్నాయుడు అన్నారు.



# రాష్ట్రంలో ప్రజాస్వామ్యం ఖూనీ: అచ్చెన్నాయుడు



న్యూఢిల్లీ: ఆంధ్రప్రదేశ్‌లో యథేచ్ఛగా ఓట్ల తొలగింపు, దొంగ ఓట్ల చేర్పులపై కేంద్ర ఎన్నికల సంఘం (సీఈసీ)కి ఫిర్యాదు చేసినట్లు తెదేపా రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు తెలిపారు. తెదేపా ఓట్లే లక్ష్యంగా ఓట్లు తొలగించడంపై సీఈసీ కి ఫిర్యాదు చేసినట్లు చెప్పారు. అచ్చెన్నాయుడు నేతృత్వంలోని తెదేపా నేతల బృందం మంగళ వారం కేంద్ర ఎన్నికల సంఘం అధికారులను కలిసింది. ఎంపీ కనకమేడల రవీంద్రకుమార్, శాసన మండలి ప్రతిపక్ష నేత యనమల రామకృష్ణుడు, పీఏసీ చైర్మన్ పయ్యావుల కేశవ్, టీడీఎల్పీ ఉపనేత నిమ్మల రామానాయుడు, పొలిట్‌బ్యూరో సభ్యుడు బొండా ఉమామహేశ్వరరావు తదితరులు ఈసీని కలిసిన వారి లో ఉన్నారు. అనంతరం అచ్చెన్నాయుడు మీడియాతో మాట్లాడుతూ దేశం మొత్తం మీద ఒక విధానం అను సరిస్తుంటే ఏపీలో మరో విధానాన్ని అనుసరిస్తున్నారని, రాజకీయ ఒత్తిళ్లతో తప్పుడు ఓటర్ల జాబితా తయారు చేస్తున్నట్లు సీఈసీకి ఫిర్యాదు చేశామన్నారు. రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాలను అధికారులు పాటించడం లేదు. అధికార యంత్రాంగమంతా ముఖ్యమంత్రి జగన్ కనుసన్నల్లో పని చేస్తోంది. అధికారులను సైతం బ్లాక్ మెయిల్ చేస్తున్నారు. వైసీపీ నేతలు చెప్పినట్టు చేయక పోతే వారిపై కేసులు పెడతామని సీనియర్ ఐఏఎస్ అధికారు లను బెదిరిస్తున్నారు. కేంద్ర సర్వీసులో ఉన్న అధికారులను ఏపీలోని జిల్లాలకు ఇన్‌ఛార్జులుగా నియమించాలి. దేశంలో ఏ ఎన్నికలు వచ్చినా సరే ఉపాధ్యాయుల సేవలను వినియోగించుకుంటారు. కానీ ఏపీలో సీఎం జగన్ ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేశారు. వాలంటీర్ల వ్యవస్థ, గ్రామ సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేశారు. వారి కనుసన్నల్లోనే ఎన్నికలకు సంబంధించిన పనులు జరుగుతున్నాయి. ఏపీలో ప్రజాస్వామ్యం ఖూనీ అవుతోందని సీఈసీకి స్పష్టంగా చెప్పాం. అక్టోబర్ 27 వరకు దేశమంతా ఓటరు వెరిఫికేషన్ ప్రక్రియ జరిగింది. ఏపీలో ఆ విధానం పూర్తిగా జరగలేదు. ఈ విషయాన్ని ఆధారాలతో సహా సీఈసీకి వివరించాం. రాష్ట్రంలో దాదాపు 10 లక్షల మంది ఫారమ్ 6, ఫారమ్ 7. ఫారమ్ 8ని దరఖాస్తులు చేశారు. వీటిపై రాష్ట్ర ఎన్నికల సంఘం దృష్టి సారించలేదు. గతంలో ఏపీలో ఒక కుటుంబానికి చెందిన వ్యక్తులు ఒకే పోలింగ్ బూత్ పరిధిలోకి వచ్చేవారు. ఇప్పుడు పరిస్థితి మారింది. కుటుంబంలో నలుగురు ఉంటే ఒక్కొక్కరికి ఒక్కో పోలింగ్ బూత్ పరిధిలో పేరు నమోదు చేశారు. రాష్ట్రంలో డెత్ సర్టిఫికెట్లతో సహా చనిపోయినవారి వివరాలు ఇచ్చాం. ఒకే వ్యక్తికి రెండు ఓట్లు ఉన్నట్లు ఆధారాలతో సహా చూపించాం. అయితే, ఈ ఓట్లను రాష్ట్ర ఎన్నికల సంఘం తొలగించలేదు. వాలంటీర్ వ్యవస్థను వినియోగించి తెదేపా సానుభూతిపరుల ఓట్లను మాత్రం ఇష్టానుసారంగా తొలగిస్తున్నారు. సుమారు 160 పోలింగ్ స్టేషన్లు ఈసీ నిబంధనలకు విరుద్ధంగా ఉన్నాయి. వాటిపై చర్యలు తీసుకోవాలని కోరాం. గ్రామ సచివాలయ ఉద్యోగులను బీఎల్‌వో (బూత్ లెవల్ ఆఫీసర్లు)గా నియమించారు. రాష్ట్ర ప్రభుత్వం వై ఏపీ నీడ్స్ జగన్ అని ఒక కార్యక్రమం పెట్టారు. దాంట్లో గ్రామ సచివాలయం అధికారులను నియమించారు.

ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామ సచివాలయ సిబ్బంది ప్రభుత్వ ప్రచారంలో పాల్గొంటున్నారు. వైసీపీ జెండాలు పట్టుకుని ఇంటింటికీ వెళ్లి ప్రచారం చేస్తున్నారు. ఇలా ఇష్టానుసారంగా చేయడం పై సీఈసీ దృష్టికి తీసుకెళ్లాము. గ్రామ సచివాలయ సిబ్బందిని ఎన్నికల ప్రక్రియను దూరంగా ఉంచాలని చెప్పాం. దొంగ ఓట్లు తొలగించాలని సీఈసీని కోరాం. తప్పనిసరిగా చర్యలు తీసుకుంటామని ఈసీ అధికారులు తెలిపారని అచ్చెన్నాయుడు వెల్లడించారు.

## ఏఏజీ పొన్నవోలు వ్యాఖ్యలు కోర్టు ధిక్కారమే: కనకమేడల

న్యూఢిల్లీ: ఏఏజీ పొన్నవోలు సుధాకర్ రెడ్డి వ్యాఖ్యలు కోర్టు ధిక్కారమేనని తెదేపా ఎంపీ కనకమేడల రవీంద్ర కుమార్ ఆక్షేపించారు. పొన్నవోలుపై న్యాయపరమైన చర్యలు చేపట్టాలన్నారు. న్యాయమూర్తికి పొన్నవోలు దురుద్దేశాలు అంటగట్టారు. తీర్పు వారికి అనుకూలంగా వస్తేనేమో న్యాయం గెలిచిందంటారు. తీర్పు వ్యతిరేకంగా వస్తే వ్యవస్థలను భయపెట్టే విధంగా మీడియా సమావేశాలు పెడుతున్నారు. ప్రభుత్వం నుంచి జీతం తీసుంటున్న ఏఏజీ ఏదైనా ఉంటే కోర్టులో వాదించాలి. అంతే కానీ, మీడియా ముందు కాదు. అలా చేయదల్చుకుంటే ఉద్యోగానికి రాజీనామా చేసి... వైకాపాలో చేరాలి. అప్పుడు మీ ఇష్టం వచ్చినట్టు మాట్లాడుకోవచ్చు. ప్రభుత్వ న్యాయవాది హోదాలో ఉండి ఇలా మాట్లాడటం... న్యాయవ్యవస్థలను ధిక్కరించడమే అవుతుంది. న్యాయమూర్తులను పరోక్షంగా భయభ్రాంతులకు గురిచేసేలా చేయడమే. దీనిపై న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తాం... చర్యలు తీసుకోవాలని కోరతాం" అని ఎంపీ కనకమేడల తెలిపారు.

# భవిష్యత్తు గ్యారెంటీ సక్సెస్‌తో వైసీపీ నేతల్లో వణుకు: అచ్చెన్నాయుడు

(మొదటి పేజీ తరువాయి)

రాష్ట్ర వ్యాప్తంగా 2.60 లక్షల మంది వాలంటీర్లతో గడపగడపకు వెళ్లి వ్యక్తిగత సమాచారాన్ని సేకరిస్తున్నది వాస్తవం కాదా? చివరికి అక్రమ సంబంధాలు ఉన్నాయా అని కూడా వివరాలు సేకరించడం ప్రజల్ని బ్లాక్ మెయిల్ చేసే కుట్రతో కాదా అని అచ్చెన్నాయుడు ప్రశ్నించారు. వైసీపీ వ్యక్తిగత సమాచార సేకరణ ద్వారా రాష్ట్రంలో మహిళల అదృశ్యం కేసులు పెరిగిపోయాయని అన్నారు. ఒకే డోర్ నెంబర్‌తో పదులు, వందల సంఖ్యలో ఓట్లు నమోదు చేసుకుంటున్న నీచమైన చరిత్ర జగన్ రెడ్డిది. దొంగ ఓట్లలో జగన్ రెడ్డి పీహెచ్‌డీ సాధించాడు. దొంగ ఓట్లతో తిరుపతి, కుప్పం, స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలిచిన జగన్ రెడ్డి రానున్న సార్వత్రిక ఎన్నికల్లోనూ ఇదే పద్ధతిని అవలంబించేందుకు ప్రయత్నిస్తున్నారు. గడపగడపకూ అంటూ జగన్ రెడ్డి ముఠా ఇళ్లకు వెళ్తే.. ప్రజలు చీపుర్లతో చీత్కరించారు..కానీ, అదే సమయంలో భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంతో ప్రజల్లోకి వెళ్తున్న టీడీపీ నేతలకు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని అచ్చెన్నాయుడు చెప్పారు.

**టీడీపీ కార్యక్రమాన్ని అడ్డుకునేందుకే..**

జగన్ రెడ్డి పాలనలో ప్రజలపై పడుతున్న భారాలను, సామాజిక భద్రత కరువైన వైనాన్ని ప్రజలకు బాబు ష్యూరిటీ-భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో టీడీపీ నేతలు, కార్యకర్తలు వివరిస్తున్నారు. ఈ కార్యక్రమాన్ని అడ్డుకునేందుకే డేటా చౌర్యం అంటూ వైసీపీ నేతలు దుష్ప్రచారానికి తెరలేపారు. తెలుగుదేశం పార్టీ ఎక్కడా ప్రజల వ్యక్తిగత సమాచారాన్ని తీసుకోవడం లేదు. ప్రజా సమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీసేందుకు అవసరమైన సమాచారాన్ని మాత్రమే సేకరిస్తోంది. ఓటు ఉందో లేదో పరిశీలించుకోమని తెలుగుదేశం పార్టీ ప్రజల్ని అప్రమత్తం చేస్తుంటే.. ప్రజల వ్యక్తిగత స్వేచ్ఛకు భంగం కలిగిస్తున్నారంటూ వైసీపీ నేతలు దుష్ప్రచారం చేస్తున్నారు. రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కుని తొలగిస్తున్న వైసీపీ నేతలు ప్రజల హక్కులను దిగమింగుతున్న విషయం వాస్తవం కాదా అని అచ్చెన్నాయుడు ప్రశ్నించారు.

**120 సంక్షేమ పథకాలను జగన్ రెడ్డి రద్దు చేయటం వాస్తవం కాదా?**

తెలుగుదేశం పార్టీ చేపట్టే ఓటర్ వెరిఫికేషన్‌పై ఎందుకు అంతలా ఉలిక్కి పడుతున్నారు. మీరు నమోదు చేయించిన దొంగ ఓట్ల బాగోతం బయటపడుతుందనా అని ప్రశ్నించారు. అందుకే ఇటువంటి చర్యలపై ప్రజల్ని అప్రమత్తం చేసేందుకే ఓటర్ జాబితాను పరిశీస్తున్నామని, డూప్లికేట్ ఓట్లు, చనిపోయిన ఓటర్ల వివరాలను క్షుణ్ణంగా పరిశీలిస్తున్నామని చెప్పారు. తెలుగుదేశం పార్టీ 2014 ఎన్నికల మేనిఫెస్టో వెబ్‌సైట్ నుండి తొలగించామని చెప్పడం పచ్చి అబద్ధం. ఎన్నికల కమిషన్ వెబ్ సైట్లో మేనిఫెస్టో ఉంది. కళ్లుండి చూడలేని వైసీపీ నేతలకు అది కనబడదు అని అర్ధమవుతోంది. 2014-19 మధ్య తెలుగుదేశం అభివృద్ధి, సంక్షేమం, సామాజిక న్యాయంలో ఇచ్చిన హామీల కంటే అధికంగా అమలు చేసింది. తెలుగుదేశం అమలు చేసిన 120 సంక్షేమ పథకాలను జగన్ రెడ్డి రద్దు చేయడం వాస్తవం కాదా అని అచ్చెన్నాయుడు ప్రశ్నించారు.

**మేనిఫెస్టోలో జగన్‌రెడ్డి అమలుచేసింది 15 శాతమే**

2019 ఎన్నికల్లో ఇచ్చిన వైసీపీ మేనిఫెస్టోలో జగన్ రెడ్డి అమలు చేసింది 15 శాతమే. ఎగనామం పెట్టింది, మాట తప్పింది, మడమ తిప్పింది 85 శాతం. నవరత్నాలు నవమోసాలయ్యాయి. మద్యనిషేధం, ప్రత్యేక హోదా, జాబ్ క్యాలెండర్, సీపీఎస్ రద్దు, పెన్షన్ల పెంపు వంటి ప్రతి హామీపైనా మాట తప్పి మడమ తిప్పి ప్రజల్ని దగా చేయడం వాస్తవం కాదా. బైబిల్, ఖురాన్, భగవద్గీత అని చెప్పి, మద్య నిషేధం హామీ అమలు చేయకుండా పవిత్ర గ్రంథాలకు అపచారం చేశాడు. మద్యం ఆదాయాన్ని 15 ఏళ్లు తాకట్టు పెట్టి రూ.38 వేల కోట్లు అప్పు తెచ్చి, మహిళల మాంగల్యాలు తెంపుతున్నారు. టీడీపీ అధికారంలోకి వచ్చాక, ఒక్కో కుటుంబానికి ఎంత లబ్ధి చేకూరుతుందో చెప్పడం నేరమా? మేం చెప్పేది చేస్తాం.. చేసేదే చెప్తాం అని అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు.

చైతన్యరథం

### ఐఆర్ఆర్ కేసులో చంద్రబాబు ముందస్తు బెయిల్‌పై
## విచారణ రేపటికి వాయిదా

అమరావతి: ఇన్నర్ రింగ్ రోడ్డు(ఐఆర్ఆర్) కేసులో టీడీపీ అధినేత చంద్రబాబు ముందస్తు బెయిల్ పిటిషన్‌పై తదుపరి విచారణను ఏపీ హైకోర్టు ఈనెల 23కి వాయిదా వేసింది. వాదనలు వినిపించేందుకు తమకు కొంత సమయం కావాలని ఏపీ సీఐడీ తరపు న్యాయవాదులు ఉన్నత న్యాయస్థానాన్ని కోరారు. దీంతో విచారణను హైకోర్టు వాయిదా వేసింది. రింగ్ రోడ్డు అలైన్‌మెంట్‌లో అవకతవకలు జరిగాయంటూ సీఐడీ కేసు నమోదు చేసింది. ఈ కేసులో చంద్రబాబుతో పాటు మాజీ మంత్రి నారాయణ,లింగమనేని రమేశ్, తదితరులను నిందితులుగా సీఐడీ పేర్కొంది.

### మద్యం కేసులో చంద్రబాబు, కొల్లు రవీంద్ర ముందస్తు బెయిల్‌పై విచారణ నేటికి వాయిదా

అమరావతి: మద్యం కంపెనీల అనుమతుల కేసులో టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు, మాజీ మంత్రి కొల్లు రవీంద్ర ముందస్తు బెయిల్ పిటిషన్లపై హైకోర్టులో విచారణ బుధవారానికి వాయిదాపడింది. ఈ పిటిషన్లపై మంగళవారం హైకోర్టులో విచారణ జరిగింది. చంద్రబాబు తరపున సీనియర్ అడ్వకేట్ నాగ ముత్తు వాదనలు వినిపించారు. మద్యం కంపెనీలకు అనుమతుల సమయంలో ఎటువంటి అభ్యంతరాలు తెలపలేదని.. ఆసమయంలో ఇప్పుడు ప్రభుత్వంలో ఉన్నవారు అప్పుడు ప్రతిపక్షంలోనే ఉన్నారని, అప్పుడు అభ్యంతరాలు చెప్పలేదన్నారు. రాజకీయ కారణంతో కేసునమోదు చేశారని నాగముత్తు తెలిపారు. ప్రివిలేజ్ ఫీజు నిర్ణయం కూడా నిబంధనల ప్రకారమే తీసుకున్నారన్నారు. సీనియర్ అడ్వకేట్ నాగముత్తు వాదనల అనంతరం సీఐడీ తరుపు న్యాయవాది వాదనల నిమిత్తం తదుపరి విచారణను హైకోర్టు బుధవారానికి వాయిదా వేసింది.

# మత్స్యకారుల సంక్షేమంపై జగన్‌రెడ్డికి చిత్తశుద్ధి లేదు

## రాబోయే ఉమ్మడి ప్రభుత్వంలో మెరుగైన సంక్షేమం, ఉపాధి కల్పిస్తాం: పవన్

అమరావతి: కాయకష్టాన్ని నమ్ముకుని ఆటుపోట్లతో జీవనం సాగిస్తున్న మత్యకారుల జీవన ప్రమాణాలు మెరుగుపడివారు సంపూర్ణ ఆనందంతో ఉండాలని ఆకాంక్షిస్తున్నానని జనసేన అధినేత పవన్‌కల్యాణ్ చెప్పారు. ఎన్నికల తర్వాత రాబోయే ఉమ్మడి ప్రభుత్వంలో ఆ దిశగా అడుగులు వేస్తామని తెలిపారు. ప్రపంచ మత్స్యకార దినోత్సవం సందర్భంగావారికి పవన్ శుభాకాంక్షలు తెలిపారు. మెరైన్ ఫిషింగ్‌కు తగినట్టుగా మన రాష్ట్రానికి సుదీర్ఘ సముద్ర తీరం ఉందని... ఇన్‌ల్యాండ్ ఫిషింగ్‌కు అనువుగా ఎన్నో జలవనరులు ఉన్నాయని పవన్ చెప్పారు. మన మత్స్యకారులకు సరైన జీవనోపాధి లేకపోవడంతో ఇతర రాష్ట్రాలకు వలసపోతున్నారని అన్నారు. మత్స్యకారుల సంక్షేమం, ఉపాధి కల్పనపై ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేకపోవడమే దీనికి కారణమని చెప్పారు. గుజరాత్, కేరళ తీరాల్లో ప్రతి 30కిలోమీటర్లకు ఒక జెట్టీ ఉండటంతోవారి ఉపాధికి, వేటకు సౌలభ్యం ఏర్పడిందని అన్నారు.



ముఖ్యమంత్రి జగన్ నివాసానికి రూ.451కోట్ల వెచ్చించేందుకు నిధులు విడుదల చేసే ఈ ప్రభుత్వం...మత్స్యకారులకు జట్టీలు,హార్బర్లను నిర్మిచేందుకు మాత్రం ఆసక్తి చూపడం లేదని విమర్శించారు. విశాఖ రుషికొండపై నిర్మిస్తున్న రాజ్ మహల్ కోసం వెచ్చిస్తున్న డబ్బుతో ఒక హార్బర్ నిర్మించవచ్చని చెప్పారు. వైసీపీ ప్రభుత్వానికి మత్స్యకారుల సంక్షేమం ముఖ్యం కాదని... రుషికొండను కొట్టేసి మహల్‌ను నిర్మించుకోవడమే ముఖ్యమని తెలిపారు. మత్స్యకారుల సంక్షేమ పథకాల్లో కూడా నిబంధనల పేరుతో కోతలు విధిస్తున్నారని దుయ్యబట్టారు. రాబోయే ఉమ్మడి ప్రభుత్వంలో హామీలు, శంకుస్థాపనలతో సరిపుచ్చకుండా... మత్స్యకారుల ఉపాధి కల్పనపై ప్రణాళికాబద్ధంగా ముందుకు వెళ్తామని చెప్పారు.

### బోట్లు కాలిపోయి నష్టపోయిన వారికి స్వయంగా సాయం అందిస్తా: పవన్

విశాఖపట్నం ఫిషింగ్ హార్బర్‌లో ఆదివారం రాత్రి ఘోర అగ్నిప్రమాదంలో బోట్లు దగ్ధమై నష్టపోయిన వారికి జనసేన 50వేల రూపాయల నష్ట పరిహారాన్ని ప్రకటించారు. ఈ ప్రమాదంలో పెద్ద సంఖ్యలో బోట్లు అగ్నికి ఆహుతిఅయ్యాయి. కోట్లాది రూపాయల ఆస్తినష్టం జరిగినట్టు అంచనా. ఈ ఘటనపై జనసేనాని పవన్ కల్యాణ్ స్పందించారు. విశాఖ హార్బర్‌లో జరిగిన అగ్నిప్రమాదంలో 60కి పైగా బోట్లు దగ్ధమయ్యాయని వెల్లడించారు. బోట్లు కాలిపోయి నష్టపోయిన యజమానులకు, వారి కుటుంబాలకు జనసేనపార్టీ తరఫున రూ.50 వేలు చొప్పున ఆర్థిక సాయం అందజేయాలని నిర్ణయించుకున్నట్టు తెలిపారు. వచ్చే రెండు మూడు రోజుల్లో తానే స్వయంగా వచ్చి బాధితులకు సాయం అందిస్తానని పవన్ వివరించారు. బోట్లు నష్టపోయినవారి కుటుంబాలకు జనసేన అండగా ఉంటుందని పేర్కొన్నారు.

# జగన్‌కు కేసుల భయం

### అందుకే కేంద్రాన్ని ప్రశ్నించడం లేదన్న సీపీఐ నారాయణ



విజయవాడ: రాష్ట్రంలో 440కి పైగా మండలాల్లో కరవుఉందని సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ అన్నారు. కరువుపై రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యంపైన, రాష్ట్ర ప్రయోజనాలను దెబ్బతీసేలా ఉన్న కృష్ణా జలాల పునఃపంపిణీ గెజిట్ నోటిఫికేషన్‌కు వ్యతి రేకంగా సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ విజయవాడలో 30 గంటల నిరసన దీక్ష చేపట్టిన విషయం తెలిసిందే. ఈ దీక్షకు నారాయణతో పాటు మంగళవారం మాజీ మంత్రులు వడ్డే శోభనాద్రీశ్వరరావు, దేవి నేని ఉమా మహేశ్వరరావు సంఘీభావం తెలిపారు.

ఈ సందర్భంగా నారాయణ మాట్లాడు తూ.. రాష్ట్రంలో రైతులు కరవుతో అల్లాడి పోతున్నారని విమర్శించారు. అయితే కర వు తీవ్రత తక్కువగా ఉందనేలా ముఖ్య మంత్రి జగన్‌రెడ్డి మాట్లాడుతున్నారని ఆరోపించారు. నీటి కొరతతో ప్రాజెక్టులు ఎండిపోయాయన్నారు. కేంద్రాన్ని ప్రశ్నిం చడంలో జగన్‌రెడ్డి విఫలమయ్యారని విమర్శించారు. కేసుల భయంతో కేంద్రాన్ని ఆయన ప్రశ్నించడం లేదన్నారు. ప్రజలు భారీ మెజారిటీతో వైకాపాను గెలిపిస్తే ప్రజా సమస్యలు పార్లమెంటులో లేవనెత్త డంలో ఆపార్టీ విఫలమైందని ఆరోపించా రు. జైలుకు వెళ్లకుండా ఉండేందుకే కేం ద్రానికి జగన్ మద్దతు పలుకుతున్నారన్నా రు. జగన్ ఢిల్లీకి వెళ్లేది రాష్ట్ర సమస్యలు పరిష్కారం కోసం కాదని.. తన కేసుల మాఫీకే కేంద్రం చుట్టూ తిరుగుతున్నారని ఎద్దేవా చేశారు. తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందని నారాయణ ఆశాభావం వ్యక్తం చేశారు.

### జగనిది తుగ్లక్ పాలన: వడ్డే శోభనాద్రీశ్వరరావు

కృష్ణాజలాల పంపిణీ విషయంలో కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలకు తీరని అన్యాయం చేసిందని మాజీ మంత్రి వడ్డే శోభనాద్రీశ్వరరావు ధ్వజమెత్తారు. మిగులు జలాల్లో ఒక్క టీఎంసీ నీరు కూడా మనకు కేటాయించక పోవడం వల్ల రాష్ట్రానికి అన్యాయం జరిగిందన్నారు. ఏపీకి ఇంత అన్యాయం జరుగుతున్నా సీఎం జగన్ కేంద్రాన్ని ప్రశ్నించడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో సాగునీటి కొరత తీవ్రంగా ఉందని.. పోలవరం ఎప్పటికి పూర్తవుతుందో తెలియదన్నారు. మిగతా ప్రాజెక్టుల పరిస్థితి అలాగే ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. జగన్ పాలన తుగ్లక్ పాలనను తలపిస్తోందన్నారు.

### 444 మండలాలను కరవు మండలాలుగా ప్రకటించాలి: దేవినేని

దేవినేని ఉమ ముఖ్యమంత్రి జగన్ నిర్లక్ష్యం వల్ల రాష్ట్రంలో కరవు పరిస్థితులు దాపురించాయని మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు అన్నారు. సీఎం జగన్‌కు వ్యవసాయం పట్ల అవగాహన లేదని విమర్శించారు. తక్షణమే 444 మండలాలను కరవు మండలాలుగా ప్రకటించాలని ఆయన డిమాండ్ చేశారు. పోలవరం ప్రాజెక్టు పూర్తి చేయడంలో వైకాపా విఫలమైందన్నారు. భవిష్యత్తులో కరవు పరిస్థితి పై అన్ని పార్టీలతో కలిసి పోరాడతామని చెప్పారు.

## సజ్జల మాటల కంటే.. సాక్షిలో రాతలు రోతగా ఉన్నాయి: రఘురామ



న్యూఢిల్లీ: టీడీపీ అధినేత చంద్రబాబుకు బెయిల్ రావడంతో వైసీపీ అగ్రనేతలు తట్టుకోలేకపోతున్నారు.. ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి మాటల కంటే సాక్షిలో రాసిన రాతలు మరి ంత రోతగా ఉన్నాయని వైసీపీ రెబల్ ఎంపీ రఘురామ కృష్ణం రాజు అన్నారు. మంగళవారం ఆయన ఢిల్లీలో మీడియాతో మాట్లా డుతూ.. వైసీపీ నేతల వ్యాఖ్యలను కోర్టు సుమోటోగా తీసుకొని కేసు ఫైల్ చేయాలన్నారు. న్యాయ వర్గాల్లో విస్మయం అని రాశా రని, సాక్షి ఇష్టానుసారంగా రాయడం ఏంటని ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసీపీకి అనుకూలంగా కేసు వస్తే ఒక రకంగా.. లేదంటే మరో రకంగా మాట్లాడుతారని విమర్శించారు. చంద్రబాబుకు గతంలో ఏసీబీ కోర్టు రిమాండ్ ఇచ్చిందని.. అప్పుడు వైసీపీ నేత లు స్వాగతించారని.. ఇప్పుడు హైకోర్టు బెయిల్ ఇస్తే ఏడుస్తున్నా రని.. ఇక నుంచి వైసీపీకి అన్ని ఏడుపులే ఉంటాయని రఘురామ అన్నారు.

ఏపీలో దొంగఓట్ల లొల్లి ఢిల్లీకి చేరిందని,రాష్ట్రవ్యాప్తంగా అనేక మంది ఓట్లు తీసేస్తున్నారని రఘురామ ఆరోపించారు. వాలంటీర్ వ్యవస్థ ద్వారా ఎవరు వైసీపీకి ఓటు వేయరో తెలుసుకుని వారి ఓట్లు తొలగిస్తున్నారన్నారు. రాష్ట్ర ఎన్నికల అధికారిని సహితం వైసీపీ నేతలు బెదిరిస్తున్నారని, సీఎం జగన్ రాజకీయ విధ్వంసానికి పాల్పడుతున్నారని, కేంద్ర ఎన్నికల సంఘం జోక్యం చేసుకోవాలని కోరారు. ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని రఘురామ సూచించారు.







చైతన్యరథం

## సాక్ష్యాలు, ఆధారాలు చూపలేక పరువు పోగొట్టుకొని, సిగ్గులేకుండా..

# అవినీతి మీడియాలో న్యాయస్థానాలు, న్యాయమూర్తులపై విష ప్రచారమా: షరీఫ్

- స్కిల్ కేసులో చేసిన ఆరోపణల్లో ఒక్కదానికీ న్యాయస్థానం ముందు సరైన ఆధారం చూపలేకపోయారు
- చంద్రబాబుని అన్యాయంగా 52 రోజులు జైల్లో పెట్టి తప్పు చేసినందుకు జగన్‌రెడ్డి, అతని జేబు సంస్థ సీఐడీ బేషరతుగా క్షమాపణ చెప్పాలి
- హైకోర్టులో ఏఏజీ సుధాకర్‌రెడ్డి చేసిన వాదనలు ఆయన అమాయకత్వానికి... అవివేకానికి నిదర్శనం
- చంద్రబాబు ప్రజల్లోకి వెళ్తే తనకు.. తన ప్రభుత్వానికి పుట్టగతులుండవన్న భయం జగన్‌లో మొదలైంది
- అందుకే తన అవినీతి మీడియాలో ఏకంగా న్యాయస్థానాలు.. జడ్జిలపై దుష్ప్రచారానికి తెరలేపాడు



అమరావతి: టీడీపీ అధినేత చంద్రబాబుకి రాష్ట్ర హైకోర్టు రెగ్యులర్‌బెయిల్ మంజూరు చేయడం ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగువారితో పాటు, చంద్రబాబు అభిమానుల్ని ఆనంద డోలికల్లో ఊగిసలాడేలా చేసిందని, ఈ సంతోష సమయంలో అవినీతి పుత్రిక సాక్షి మాత్రం న్యాయస్థానం తీర్పుపై.. న్యాయవ్యవస్థపై బురదజల్లుతూ విషపురాతలు రాసిందని టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు, శాసనమండలి మాజీ ఛైర్మన్ మహమ్మద్ షరీఫ్ ఆగ్రహం వ్యక్తంచేశారు. జగన్‌రెడ్డి రాజకీయ కక్ష సాధింపులు.. వైసీపీ ప్రభుత్వ వికృతచేష్టలకు వంత పాడేలా సాక్షి మీడియా వివక్షతతో వ్యవహరిస్తోందని విమర్శించారు. మంగళగిరిలోని పార్టీ జాతీయ కార్యాలయంలో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ జర్నలిజం ప్రమాణాలకు విరుద్ధంగా సాక్షి దినపత్రిక తప్పుడు రాతలతో.. దుష్ప్రచారంతో న్యాయస్థానాల్ని తప్పుపట్టడం క్షమించరాని తప్పిదమన్నారు. చేయని తప్పుకు చంద్రబాబునాయుడు అన్యాయంగా 52రోజులు జైల్లో ఉన్నారు. ఆ తప్పు చేసినందుకు జగన్‌రెడ్డి, అతని జేబుసంస్థ సీఐడీ బేషరతుగా క్షమాపణ చెప్పాలి. ప్రభుత్వం.. ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి.. చంద్రబాబునాయుడి విషయంలో వ్యవహరించిన తీరుని ప్రశ్నించాల్సిన సాక్షి మీడియా.. ప్రతిపక్ష నేతకు బెయిల్ ఇవ్వడాన్ని తప్పుపట్టడం, పరిధిదాటి న్యాయస్థానంపై విమర్శలు చేయడం నీచాతినీచమని షరీఫ్ మండిపడ్డారు.

**ఆరోపణల్లో ఒక్కదానికి కూడా న్యాయస్థానం ముందు సరైన ఆధారం చూపలేకపోయారు**

స్కిల్ డెవలప్ మెంట్ కేసులో చంద్రబాబునాయుడిని గత సెప్టెంబర్ 9వ తేదీన అరెస్ట్ చేసిన సీఐడీ ఇప్పటికీ ఆయన తప్పు చేశారని చెప్పే ఒక్క ఆధారం కూడా తమముందు ఉంచలేకపోయిందని న్యాయస్థానమే చెప్పింది. తమ చేతగానితనాన్ని కప్పిపుచ్చుకోవడానికే పాలకులు సాక్షిలో ఇంకా విషపు రాతలు రాయిస్తూ తాత్కాలిక ఆనందం పొందుతున్నారు. స్కిల్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ ద్వారా 2.3 లక్షల మందికి ఉపాధి, ఉద్యోగావకాశాలకు శిక్షణ అందించి, దాదాపు 70 వేల మందికి ఉద్యోగాలు వచ్చేలా చేశారు. అలాంటి ప్రాజెక్ట్‌లో తప్పు జరిగిందని చంద్రబాబు అవినీతి చేశారని.. ఆయన దాదాపు రూ.3వేల కోట్లు తిన్నారని చెప్పిన జగన్ సర్కార్..ఏపీ సీఐడీ తమ వాదనలకు బలంగా నిలిచే ఒక్క సాక్ష్యాన్ని కూడా ఎందుకు న్యాయస్థానంలో ఉంచలేకపోయారు. నిజంగా నిధులు దారిమళ్లితే.. ఏపీ.ఎస్.ఎస్.డీ.సీ. (ఆంధ్రప్రదేశ్ స్టేట్ స్కిల్ డెవలప్ మెంట్ కార్పొరేషన్)కి నష్టం జరిగితే దానికి సంబంధించిన ఆధారాలను హైకోర్టు ముందు సీఐడీ ఎందుకు ఉంచలేకపోయిందో చెప్పాలి. ఇన్ కంటాక్స్ విభాగం వారు చంద్రబాబుకు నోటీసులు ఇచ్చారని చెప్పిన సీఐడీ.. రాష్ట్ర ప్రభుత్వం, ఆ నోటీసులకు సంబంధించిన సాక్ష్యాలను కూడా ఎందుకు కోర్టు ముందు ఉంచలేదు. కేవలం ఇన్ కంటాక్స్ పేరుచెప్పి సీఐడీ కేసుని తప్పు దారి పట్టించింది. స్కిల్ డెవలప్‌మెంట్ ప్రాజెక్ట్ అమలుకు సంబంధించిన అగ్రిమెంట్లో అధికారులు.. ఇతరులు పెట్టిన సంతకాలతో చంద్రబాబునాయుడికి ఏం సంబంధమని, స్కిల్ డెవలప్‌మెంట్ శిక్షణా కేంద్రాల్లో అన్ని రకాల పరికరాలు.. సాఫ్ట్ వేర్ ఉన్నాయో లేదో పరిశీలించాల్సింది ఫోరెన్సిక్ ఆడిట్ విభాగం వారేనని.. దానితో చంద్రబాబుకి ఎలాంటి సంబంధం ఉంటుందో చెప్పాలని న్యాయస్థానం ప్రశ్నిస్తే, సీఐడీ న్యాయవాది ఎందుకు సమాధానం చెప్పలేకపోయారు? ముఖ్యమంత్రి స్థానంలో ఉన్న చంద్రబాబు నిధులు విడుదల చేయాలని మౌఖికంగా ఉత్తర్వులు ఇచ్చినంత మాత్రాన ఆయన తప్పుచేశారని ఎలా చెబుతారన్న న్యాయస్థానం ప్రశ్నకు కూడా సీఐడీ న్యాయవాది నుంచి సమాధానం లేదు. శరత్ అసోసియేట్స్ ఇచ్చిన ఆడిట్ నివేదిక.. ఏపీ.ఎస్.ఎస్.డీ .సీ ఇచ్చిన నివేదికకు ఎక్కడా పొంతన లేదని, రెండింటిలో దేన్ని నమ్మాలో చెప్పాలని న్యాయస్థానం ప్రభుత్వ న్యాయవాదిని ప్రశ్నించింది నిజం కాదా? చంద్రబాబు ఏ రకంగా సాక్షుల్ని ప్రభావితం చేస్తారో.. ఆధారాలు రూపుమాపుతారో చెప్పాలన్న న్యాయస్థానం ప్రశ్నకు కూడా ప్రభుత్వ న్యాయవాది స్పష్టమైన సమాధానం చెప్పలేకపోయారు. చంద్రబాబు బెయిల్ పై కండిషన్లు పెట్టాలన్న ప్రభుత్వ న్యాయవాది వాదనల్ని కూడా న్యాయస్థానం పరిగణనలోకి తీసుకోలేదు. చంద్రబాబు రాజకీయ సమావేశాల్లో పాల్గొనకుండా షరతులు విధించడం ఆయన వాక్ స్వాతంత్ర్యాన్ని హరించడమేనన్న న్యాయస్థానం వ్యాఖ్యలు ప్రభుత్వానికి చెంపపెట్టు కావా? 2017జూన్ 30న స్కిల్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ ఏర్పాటుకు సంబంధించిన అగ్రిమెంట్ జరిగితే, 2014, 2016లో జరిగిన వాట్సాప్ ఛాటింగ్ ఆధారంగా ఏపీ.ఎస్.ఎస్.డీ.సీ నిధులు దారి మళ్లించారని చెప్పడాన్ని బట్టే ప్రభుత్వం వద్ద ఈ కేసుకు సంబంధించి ఎలాంటి ఆధారాలు లేవని స్పష్టమైంది. హైకోర్టులో ఏఏజీ పొన్నవోలు సుధాకర్‌రెడ్డి వాదనలు ఆయన అమాయకత్వానికి నిదర్శనమా.... లేక ఆయన అవివేకమనుకోవాలో తెలియని స్థితి. ఈ విధంగా ప్రభుత్వం వైపు నుంచి స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో లెక్కకు మిక్కిలి తప్పులు కనిపిస్తుంటే... వాటిని వదిలేసి సాక్షి మీడియా బెయిల్ ఇచ్చిన న్యాయ స్థానాల్ని..బెయిల్ పొందిన చంద్రబాబుని తప్పుపడుతూ సిగ్గులేకుండా తప్పుడు రాతలు రాయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని షరీఫ్ స్పష్టం చేశారు.

**చంద్రబాబు ప్రజల్లోకి వెళ్తే తనకు పుట్టగతులు ఉండవన్న భయంతోనే..**

చంద్రబాబునాయుడు కడిగిన ముత్యంలా మరలా ప్రజల్లోకి వెళ్తే తనకు.. తన ప్రభుత్వానికి పుట్టగతులుండవన్న భయంతోనే తన అవినీతి మీడియాలో జగన్‌రెడ్డి విషపురాతలు రాయిస్తున్నాడు. తప్పుడు కేసులతో ఏదో రకంగా చంద్రబాబుని ప్రజల్లోకి వెళ్లకుండా చేయాలనుకున్న జగన్‌రెడ్డి కుట్రలు..కుతంత్రాలకు హైకోర్ట్ చెక్ పెట్టిందనే చెప్పాలి. న్యాయస్థానం తీర్పు ధర్మానికి అనుకూలంగా వచ్చిందని ఇప్పటికైనా ప్రభుత్వం గ్రహించాలి. తప్పుడు కేసులు.. అక్రమ అరెస్టులతో చంద్రబాబుని, ఇతర టీడీపీ నేతల్ని ఏ రకంగా జగన్‌రెడ్డి ఇబ్బంది పెడుతున్నాడో ప్రజలు గమనించాలి. భవిష్యత్‌లో జగన్ రెడ్డి.. వైసీపీ నేతలు ఇప్పుడు చేస్తున్నదానికి రెండింతలు అనుభవిస్తారు. తెలుగుదేశం అధికారంలోకి వచ్చాక జగన్‌రెడ్డి నిర్ణయాలు.. అతని పాలనాపరమైన లోపాలపై కచ్చితంగా విచారణ జరిపించి తగిన విధంగా శిక్షిస్తుందని షరీఫ్ చెప్పారు.

**జగన్‌రెడ్డి ఫ్యాక్షన్ పాలనలో తమ మానప్రాణాలు.. ఆస్తులకు రక్షణలేదని మైనారిటీలు గ్రహించారు**

మైనారిటీ ఓట్లతో అధికారంలోకి వచ్చిన జగన్ రెడ్డి పాలనలో ముస్లిం మైనారిటీల మానప్రాణాలకు.. వారి ఆస్తులకు ఎలాంటి రక్షణ లేకుండా పోయింది. మైనారిటీల సంక్షేమానికి ప్రభుత్వం బడ్జెట్లో కేటాయించే నిధులు కూడా క్షేత్రస్థాయిలో వారి సంక్షేమానికి ఉపయోగపడటంలేదు. వైసీపీ ప్రభుత్వంలో మైనారిటీలపై జరిగిన 100కు పైగా దాడులు ముమ్మాటికీ వైసీపీ నేతలు.. పోలీస్ వ్యవస్థ వైఫల్యం వల్లే జరిగాయి. రాష్ట్రంలో సాగుతున్న ఫ్యాక్షన్ పాలనలో దళితులు.. బీసీలు.. మైనారిటీలు సహా ఏ వర్గంవారు కూడా సంతోషంగా లేరు. జగన్‌రెడ్డి హయాంలో తమకు రక్షణలేదని.. వైసీపీ ప్రభుత్వం మాకు వద్దు అని మైనారిటీలు ఇప్పటికే ఒక నిర్ణయానికి వచ్చారు. వచ్చే ఎన్నికల్లో మైనారిటీలు పూర్తిగా తెలుగుదేశానికి సహకరిస్తారని షరీఫ్ తేల్చిచెప్పారు.

---

### టీడీపీ పథకాలపై ప్రచారం

## నిబంధనలకు విరుద్ధమా?

### బుర్ర తక్కువ సలహాదారు సజ్జల చెప్పాలన్న ధూళిపాళ్ల

**టెన్షన్ వద్దు సజ్జలా... మీకు కూడా పథకాలు ఇస్తామని వ్యంగ్యం**

టీడీపీ ప్రకటించిన పథకాలపై ఇంటింటి ప్రచారం చేయటం నిబంధనలకు విరుద్ధం ఎలా అవుతుందో బుర్ర తక్కువ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి చెప్పాలని టీడీపీ సీనియర్ నాయకుడు, మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర ప్రశ్నించారు. బాబు ష్యూరిటీ – భవిష్యత్‌కు గ్యారెంటీపై టీడీపీ ఇంటింటి ప్రచారంతో జగన్ అండ్ కో కు భయం పట్టుకున్నట్లు ఉందని ధూళిపాళ్ల ఎద్దేవా చేశారు. మ్యానిఫెస్టో ద్వారా ప్రజలకు ఏం చేస్తామో చెపుతూ మేం గ్రామ గ్రామాన తిరుగుతుంటే వైసీపీకి వచ్చిన నొప్పేంటి? ఎన్నికల హామీలపై ప్రచారం నిబంధనల ఉల్లంఘన ఎలా అవుతుంది? వైసీపీలో ఉన్న ఓటమి ఫ్రస్టేషన్ అంతా బుర్ర తక్కువ క్యాంప్ ఆఫీస్



సీనియర్ క్లర్క్ సజ్జలలో కనిపిస్తోంది. రేపు మేం అధికారంలోకి రావడం ఖాయం... నువ్వు, నీ కొడుకు ఉద్యోగాలు ఊడి నిరుద్యోగులు అవ్వడం ఖాయం. టెన్షన్ వద్దు సజ్జలా... మీ అబ్బాయికి యువగళం పథకం కింద నెలకు రూ.3 వేలు ఇస్తాం. ఎటువంటి వివక్ష లేకుండా మీ కొంపకీ బాబు ష్యూరిటీ పథకాలు అందజేస్తామని ఎక్స్‌లో నరేంద్ర ఎద్దేవా చేశారు.

---

## బీటెక్ రవిని కిడ్నాప్ చేసి చంపాలనుకున్నారు: సీఎం రమేష్

కడప: కడప కేంద్ర కారాగారంలో రిమాండ్‌లో ఉన్న తెదేపా నేత, పులివెందుల నియోజకవర్గ ఇన్‌ఛార్జి బీటెక్ రవిని భాజపా ఎంపీ సీఎం రమేశ్ మంగళవారం పరామర్శించారు. 10 నెలల క్రితం కడప విమానాశ్రయం వద్ద ఆందోళన కేసులో పోలీసులు అరెస్టు చేయటంతో బీటెక్ రవికి న్యాయస్థానం రిమాండ్ విధించిన విషయం తెలిసిందే. రవిని కలిసిన తర్వాత సీఎం రమేశ్ మీడియాతో మాట్లాడారు. బీటెక్ రవిని ఈ నెల 14న కిడ్నాప్ చేసి చంపేయాలనుకున్నారు. కడప నగర శివార్లలో పోలీసు వాహనంలో మూడు గంటల పాటు తిప్పారు. ఆ తర్వాత పాడుబడ్డ భవనంలోకి తీసుకెళ్లారు. నిజం చెప్పకపోతే చంపేస్తామని బీటెక్ రవిని బెదిరించారు.

బతికి ఉంటే కదా నువ్వు పులివెందులలో పోటీ చేసేది అని హెచ్చరించారు. మీడియా వల్లే రవి బయటపడ్డారు. ఈ వ్యవహారం అంతా మీడియాలో వస్తుందని తెలియగానే పాత కేసులో అరెస్ట్ చూపించారు. సీఐ అశోక్ రెడ్డి వైకాపాకు తొత్తుగా పని చేస్తున్నారు. అశోక్ రెడ్డికి కచ్చితంగా బుద్ధి చెబుతాం. ఎవరి కోసమో ఇలాంటి అక్రమాలకు పాల్పడి ఉద్యోగాలు పోగొట్టుకోవద్దు. ఈ ఘటనను సీరియస్‌గా తీసుకుంటాం. అశోక్ రెడ్డి అండ్ టీమ్... బీటెక్ రవిని కిడ్నాప్ చేసింది. అందుకు సంబంధించిన ఆధారాలున్నాయి. సీఎం జగన్‌కు రోజులు దగ్గర పడ్డాయి. బీటెక్ రవిని అరెస్టు చేసిన తీరుపై కేంద్ర హోంశాఖకు ఫిర్యాదు చేస్తామని సీఎం రమేశ్ తెలిపారు.

## ప్రవీణ్‌కుమార్‌రెడ్డికి బెయిల్ మంజూరు

కడప, చైతన్యరథం: కడప జిల్లా ప్రొద్దుటూరు నియోజవర్గం టీడీపీ ఇంఛార్జ్ జివి ప్రవీణ్‌కుమార్‌రెడ్డికి కడప కోర్టు బెయిల్ మంజూరు చేసింది. రేపు ఉదయం కడప జైలు నుండి ప్రవీణ్‌కుమార్‌రెడ్డి విడుదల కానున్నారు. హత్యాయత్నం కేసులో ఈనెల 13న ప్రవీణ్‌కుమార్‌రెడ్డిని పోలీసులు అరెస్ట్ చేశారు. టిడిపి నేత నందం సుబ్బయ్య హత్యకేసులో నిందితుడిగా ఉన్న బెనర్జీపై భరత్‌కుమార్‌రెడ్డి, రాములు గత నెల 28వ తేదీన కత్తితో దాడిచేశారు. బెనర్జీకి తలపై, చేతిపై గాయాలయ్యాయి. దాడి తర్వాత భరత్‌కుమార్‌రెడ్డి, రాము పారిపోయారు. అయితే భరత్‌కుమార్‌రెడ్డి ప్రవీణ్‌కుమార్‌రెడ్డికి అనుచరుడని, ఆయన కుట్రతోనే ఈదాడి జరిగిందంటూ పోలీసులు తప్పుడు కేసు పెట్టి ప్రవీణ్ కుమార్‌రెడ్డిని అరెస్ట్ చేశారు. ఆ తర్వాత కడప జైలుకు రిమాండ్‌కు పంపగా మంగళవారం రోజు బెయిల్ మంజూరు అయ్యింది. సంఘటన జరిగినప్పుడు తాను లేకున్నా రాజకీయ కక్షతోనే తనపై తప్పుడు కేసు పెట్టారని ప్రవీణ్‌కుమార్‌రెడ్డి ఆరోపించారు.

# పేదలు సంతోషంగా ఉంటే జగన్‌రెడ్డి చూడలేడు: సౌమ్య

## ప్రజల్ని వీరబాదుడు బాదుతూ.. తన ఖజానా నింపుకుంటున్నాడు

- నాడు బాదుడే బాదుడని దుష్ప్రచారం
- నేడు జగన్ పాలనలో ఆకాశాన్ని అంటుతున్న నిత్యావసరాల ధరలు
- దోపిడీ పాలనలో అధ్వాన్నంగా పేద, మధ్య తరగతి వర్గాల ఆదాయం, జీవనం
- పెట్రోల్.. డీజిల్, విద్యుత్, ఆర్టీసీ ఛార్జీల పెంపు భారంతో పాటు, మద్యం ధరలు పెంచి, పిచ్చి పన్నులేస్తూ ప్రజల్ని పీల్చిపిప్పి చేస్తున్నాడు

అమరావతి: రాష్ట్రంలో నిత్యావసరాలు అమ్మాలంటే అడవి... కొనాలంటే కొరివి అన్న విధంగా తయారయ్యాయని టీడీపీ నాయకురాలు, మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య అన్నారు.జగన్‌రెడ్డి చేస్తున్న అప్పులు, దోపిడీతో ప్రతికుటుంబంపై రూ.2.80లక్షల అప్పుల భారం పడిందన్నారు. వైసీపీ ప్రభుత్వంలో పేద, మధ్య తరగతి వర్గాల ఆదాయం అత్తెసరుగా మారిందన్నారు. మంగళగిరిలోని పార్టీ జాతీయ కార్యాలయంలో మంగళవారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ టీడీపీ ప్రభుత్వంతో పోలిస్తే జగన్ రెడ్డి హయాంలో నిత్యావసరాలు.. ఇతర ధరలు విపరీతంగా పెరిగాయి. పెట్రోల్ డీజిల్‌తో సహా గ్యాస్.. కూరగాయలు... పాలు.. పప్పు దినుసుల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయనే చెప్పాలి. జగన్ ప్రభుత్వంలో చింతపండు(కేజీ) రూ.240, ఎండుకారం(కేజీ) రూ.500, కందిపప్పు(కేజీ) రూ.200, నూనె ప్యాకెట్ (పామాయిల్) రూ.100, సన్ ఫ్లవర్ ఆయిల్ (కేజీ ప్యాకెట్) రూ.120, వేరుశనగనూనె (కేజీ) రూ.180, పంచదార(కేజీ) రూ.48కి చేరాయని సౌమ్య తెలిపారు.

**జగన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక ప్రజల్ని వీరబాదుడు బాదుతున్నాడు**

నిత్యావసరాల ధరలకు అదనంగా పెట్రోల్, డీజిల్ ధరలను దేశంలో ఏ రాష్ట్రంలో లేనివిధంగా జగన్‌రెడ్డి పెంచేశాడు. టీడీపీ ప్రభుత్వంలో పెట్రోల్, డీజిల్ ధరలు ఎక్కడా లేని విధంగా పెంచారని ప్రజల్ని బాదేస్తున్నారని, బాదుడేబాదుడు అంటూ ప్రతిపక్షనేత హోదాలో నానా గగ్గోలు పెట్టిన జగన్‌రెడ్డి.. ఇప్పుడు తన ప్రభుత్వంలో దేశంలో ఎక్కడాలేని విధంగా భారీస్థాయిలో ధరలు పెంచి, ప్రజల్ని వీరబాదుడు బాదుతున్నాడు. పెట్రోల్ డీజిల్ ధరల పెంపుతో జగన్ రెడ్డి ప్రజలపై ఏడాదికి రూ.500కోట్ల భారం మోపుతున్నాడు. అలానే గ్యాస్ సిలిండర్ ధర కూడా రెండు రెట్లు పెరిగింది. గతంలో గ్యాస్ సిలిండర్ ధర రూ.600లు ఉంటే, ఇప్పుడు రూ.1100లకు పైగా ఉంది. సైకో ముఖ్యమంత్రి విద్యుత్ వ్యవస్థను నాశనం చేసి గతంలో ఒక్కో కుటుంబానికి నెలకు రూ.500లు వచ్చే విద్యుత్ బిల్లుని అమాంతం రూ.2 వేలకు పెంచాడు. ఆర్టీసీ ఛార్జీలు 20శాతం పెంచిన సైకో జగన్ రెడ్డి.. మొత్తంగా రాష్ట్రప్రజలపై రూ.1000కోట్ల భారం మోపాడని తంగిరాల సౌమ్య విమర్శించారు.

చంద్రబాబునాయుడు ఇసుకను ప్రజలకు ఉచితంగా అందిస్తే అది తప్పంటున్న ఇసుకాసురుడు జగన్ రెడ్డి.. నదుల్లో ఎక్కడా ఇసుక దొరక్కుండా దోపిడీ చేస్తున్నాడు. ప్రభుత్వమే స్వయంగా ఇసుక అమ్మకాలు సాగిస్తూ.. వైసీపీ నేతలతో భారీ ఇసుక మాఫియానే నడుపుతోంది. కేవలం ఇసుక అమ్మకాల ముసుగులోనే జగన్ రెడ్డి నాలుగేళ్లలో రూ.40వేల కోట్లకు పైగా దిగమింగాడని సౌమ్య ఆరోపించారు.

**కల్తీమద్యం అమ్మిస్తూ మహిళల మాన ప్రాణాలతో జగన్‌రెడ్డి చెలగాటమాడుతున్నాడు**

అధికారంలోకి వచ్చిన వెంటనే మద్యాన్ని నిషేధిస్తానని చెప్పిన జగన్‌రెడ్డి పిచ్చి మద్యాన్ని.. కల్తీమద్యాన్ని అధికధరకు అమ్మిస్తూ ఆడబిడ్డల మానప్రాణాలతో చెలగాటమాడుతున్నాడు. రాష్ట్రవ్యాప్తంగా అమ్మేదే కల్తీ మద్యం..అదికూడా నాలుగు రెట్లు అధిక ధరకు. జగన్ రెడ్డి ధన దాహానికి..అతని ప్రభుత్వంలో పేట్రేగిపోతున్న



మద్యం మాఫియాతో రాష్ట్రంలో నేరాలు ఘోరాలు అధికమయ్యాయి. మహిళలు, చిన్నారులు, వృద్ధులనే తేడా లేకుండా మద్యం మత్తులో కామాంధులు దురాగతాలకు పాల్పడుతున్నా.. ప్రభుత్వంలో చలనం లేదు. కల్తీ మద్యానికి తోడు ముఖ్యమంత్రి గంజాయి, ఇతర మాదకద్రవ్యాలను కూడా విచ్చలవిడిగా అమ్మిస్తున్నాడని సౌమ్య విమర్శించారు.

**పేదలు కడుపునిండా తినడం ఇష్టం లేకనే జగన్ రెడ్డి అన్న క్యాంటీన్లు మూసేశాడు**

చంద్రబాబునాయుడు పేదల కడుపు నింపడం కోసం రూ.5లకే రుచికరమైన భోజనం పెట్టేలా అన్న క్యాంటీన్లు ఏర్పాటు చేశారు. పేదలు సంతోషంగా పండుగలు జరుపుకోవాలని ఆనాడు టీడీపీ ప్రభుత్వం రంజాన్ తోఫా.. క్రిస్మస్.. సంక్రాంతి కానుకల రూపంలో పండుగ సరుకులు అందించింది. జగన్‌రెడ్డి వచ్చీ రావడంతోనే ధరలుపెంచి..పేదలకు పండుగలు లేకుండా చేశాడు. వారు కడుపునిండా తినడం చూసి ఓర్వలేక, వారి సంతోషాన్ని జీర్ణించుకోలేకే అన్న క్యాంటీన్లు మూసేశాడు. పేదలకు అందుబాటులో లేకుండా అన్ని ధరలు పెంచాడు. ఇలాంటి సైకో ముఖ్యమంత్రి ఇంకా సిగ్గులేకుండా తాను పేదలపక్షమని కల్లబొల్లి మాటలు చెబుతున్నాడు.

ధరల్ని నియంత్రించి నాణ్యమైన సరుకులు ప్రజలకు అందించడంలో కూడా జగన్ ప్రభుత్వం ఘోరంగా విఫలమైంది. మంత్రులు.. అధికారులు ధరల పెరుగుదల.. వస్తువులు నాణ్యత.. ఆహారపదార్థాల నాణ్యతపై అసలు దృష్టిపెట్టడం లేదు. పర్యవేక్షణా లోపంతో దళారుల జోక్యం పెరిగి, బ్లాక్ మార్కెట్ విక్రయాలు అధికమై... పేద, మధ్యతరగతి ప్రజల జీవనం చెప్పలేనంత కష్టంగా మారింది. ఆఖరికి పేదలకు ఇచ్చే రేషన్ బియ్యాన్ని కూడా వైసీపీ ఎమ్మెల్యేలు, మంత్రులు అమ్ముకునే దుస్థితికి దిగజారారని సౌమ్య ఆరోపించారు.

**ప్రజల సంతోషం.. తన సంతోషంగా భావించే ఏకైక నాయకుడు చంద్రబాబు ఒక్కరే**

తెలుగుదేశం ప్రభుత్వం వస్తేనే.. అన్ని ధరలు అదుపులో ఉంటాయి. చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయితే పేదలకు కడుపునిండా తిండి... చేతినిండా పని.. ఉండటానికి మంచి అధునాతనమైన ఇళ్లు లభిస్తాయి. భవిష్యత్‌కు గ్యారెంటీలో భాగంగా ఇప్పటికే మహిళలు...రైతులు.. యువతకు అందించే సంక్షేమం, ఇతర ప్రయోజనాల గురించి ప్రజలకు చంద్రబాబు చెబుతున్నారు. చంద్రబాబు ముఖ్యమంత్రి అయితే ప్రతి పేద కుటుంబానికి సంవత్సరానికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా అందిస్తారు. పెట్రోల్ డీజిల్ ధరలు తగ్గుతాయి. విద్యుత్ ఛార్జీలు నామమాత్రంగా ఉంటాయి. నాణ్యమైన విద్యుత్ 24గంటలు అందుబాటులో ఉంటుంది. కల్తీ మద్యం బెడద లేకుండా పోతుంది. ప్రజల సంతోషం..సంక్షేమమే తన సంతోషంగా భావించే ఏకైక నాయకుడు చంద్రబాబు ఒక్కరేననే వాస్తవాన్ని ప్రజలు గ్రహించాలని సౌమ్య హితవు పలికారు.

# టీడీపీతోనే మైనార్టీ వర్గాల అభివృద్ధి

- మైనార్టీ సామాజిక వర్గాన్ని పార్టీకి దగ్గర చేయడమే లక్ష్యంగా ప్రచార కార్యక్రమాలు
- 25,26 తేదీల్లో ముస్లిం మైనార్టీ నాయకులతో ఉమ్మడి జిల్లాల విస్తృతస్థాయి సమావేశం
- డిసెంబర్ 2 నుంచి రాష్ట్ర వ్యాప్తంగా విస్తృత పర్యటనలు
- టీడీపీ మైనారిటీ సెల్ రాష్ట్ర నాయకుల సమావేశం నిర్ణయాలు
- మండలి మాజీ చైర్మన్ ఎంఏ షరీఫ్ ఆధ్వర్యంలో ముఖ్యనేతల సమావేశం



అమరావతి: టీడీపీ హయాంలో ముస్లిం మైనార్టీలకు చంద్రబాబునాయుడు రంజాన్ తోఫా ఇస్తే... అనంతరం అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం మైనార్టీలకు ధోఖా ఇచ్చి మోసం చేసిందని, మైనారిటీ వర్గాల అభివృద్ధి తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమని టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు, శాసనమండలి మాజీ చైర్మన్ ఏం.ఏ షరీఫ్ వ్యాఖ్యానించారు. తెలుగుదేశంపార్టీ గతంలో మైనార్టీలకు అందించిన సంక్షేమం, అభివృద్ధి... నేడు వైసీపీ ప్రభుత్వంలో ముస్లిం మైనార్టీలకు జరుగుతున్న అన్యాయాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకువెళ్లేందుకు టీడీపీలోని ప్రతి ముస్లిం మైనార్టీ నాయకుడు కృషిచేయాలని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఇచ్చిన పిలుపు మేరకు మంగళవారం మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో షరీఫ్ అధ్యక్షతన ముస్లిం మైనార్టీ నాయకులు ప్రత్యేక సమావేశం నిర్వహించారు. రాష్ట్రవ్యాప్తంగా ముస్లిం మైనార్టీలు అధికంగా ఉన్న ప్రాంతాలపై ప్రధానంగా దృష్టి సారించి పార్టీ ముఖ్య నేతలతో కలిసి ఆయా జిల్లాల్లో ప్రత్యేక సమావేశాలు, సభలు నిర్వహించాలని ఈ సమావేశంలో చర్చించి నిర్ణయం తీసుకున్నట్లు షరీఫ్ తెలిపారు. రాష్ట్రానికి టీడీపీ ప్రభుత్వ అవశ్యకతను తెలియజేసేలా ప్రచార కార్యక్రమాలు నిర్వహించాలని ఈనెల 25, 26 తేదిల్లో ముస్లిం మైనార్టీ నాయకులతో ఉమ్మడి జిల్లాల విస్తృతస్థాయి సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు. పార్టీ గెలుపుకు ముఖ్య భూమిక పోషించే ఉమ్మడి జిల్లాల్లోని కృష్ణా,గుంటూరు, ప్రశాశం, నెల్లూరు, చిత్తూరు, కడప, అనంతపూర్, కర్నూల్ జిల్లాల్లోని నియోజక వర్గాలపై ప్రధానంగా దృష్టిసారించి ప్రత్యేక కార్యక్రమాలు చేపడతామన్నారు. వైసీపీ ప్రభుత్వంలో మైనార్టీలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను తెలుసుకోవడంతో పాటు... దగాపడ్డ మైనార్టీ కుటుంబాలకు టీడీపీ అన్ని విధాలుగా అండగా ఉంటుందనే భరోసాను కల్పిస్తామన్నారు. జగన్‌రెడ్డి పాలనలో మైనార్టీలకు జరుగుతున్న ద్రోహం,దాడులు, దౌర్జన్యాలను ఎదుర్కొనేందుకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించి పార్టీకి దూరమైన మైనార్టీ వర్గాలను పార్టీకి చేరువ చేసేందుకు విశేషమైన కృషి చేస్తామన్నారు. డిసెంబర్ 2 నుంచి రాష్ట్ర వ్యాప్తంగా రోజుకోక నియోజకవర్గంలో పర్యటిస్తూ వైసీపీ ప్రభుత్వ అకృత్యాలను ఎక్కడికక్కడ ఎండగడతామన్నారు. టీడీపీతోనే మైనార్టీల సంక్షేమం, అభివృద్ధి సాధ్యమని 2024 ఎన్నికల్లో పార్టీ గెలుపులో మైనార్టీల భాగస్వామ్యం ఉండేలా చర్యలు తీసుకుంటామని షరీఫ్ వెల్లడించారు. కార్యక్రమంలో కడప తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ మాజీ ఇన్‌చార్జ్ విఎస్ అమీర్‌బాబు, రాష్ట్ర మైనార్టీ సెల్ అధ్యక్షుడు ముస్తాక్ అహ్మద్ మౌలానా, గుంటూరు తూర్పు తెలుగుదేశంపార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ నసీర్, కదిరి మాజీ ఎమ్మెల్యే చాంద్‌బాషా, విజయవాడ మాజీ ఎమ్మెల్యే జలీల్ ఖాన్, రాష్ట్ర పోలీసు గృహనిర్మాణ మాజీ చైర్మన్ నాగుల్ మీరా, వైజాగ్ నజీర్ అహ్మద్, మాజీ చైర్మన్ బొబ్బన్ సాహెబ్, మాజీ హజ్ కమిటీ చైర్మన్ అహ్మద్ హుస్సేన్,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నజీర్, రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి ముక్తియర్, తదితర నేతలు పాల్గొన్నారు

## నేషనల్ హెరాల్డ్ కేసు రూ. 752 కోట్ల ఆస్తులు అటాచ్!

న్యూఢిల్లీ: నేషనల్ హెరాల్డ్ పత్రికకు సంబంధించిన మనీలాండరింగ్ కేసులో రూ.751.90కోట్ల విలువైన ఆస్తులను అటాచ్ చేసినట్లు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) వెల్లడించింది. ఈ మేరకు మనీలాండరింగ్ నిరోధక చట్టం (పీఎంఎల్ఏ) కింద అసోసియేటెడ్ జర్నల్స్ లిమిటెడ్ తోపాటు దాన్ని నిర్వహిస్తోన్న యంగ్ ఇండియన్ ప్రైవేట్ లిమిటెడు సంస్థకు తాత్కాలిక ఆదేశాలు ఇచ్చినట్లు తెలిపింది. అసోసియేటెడ్ జర్నల్స్ లిమిటెడ్ (ఏజేఎల్) ఢిల్లీ, ముంబయి, లక్నో నగరాల్లో రూ.661.69 కోట్ల ఆస్తులను కలిగి ఉన్నట్లు దర్యాప్తులో తేలిందని ఈడీ వెల్లడించింది. దీంతోపాటు ఏజేఎల్‌లో ఈక్విటీ షేర్ల రూపంలో యంగ్ ఇండియన్ రూ.90.21కోట్లు కలిగి ఉందని తెలిపింది. మరోవైపు నేషనల్ హెరాల్డ్ పత్రికకు సంబంధించిన మనీలాండరింగ్ కేసులో కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా, రాహుల్ గాంధీలతోపాటు ప్రస్తుత కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, సీనియర్ నేత పవన్ కుమార్ బన్సల్‌ను ఇదివరకే విచారించిన ఈడీ వారి స్టేట్మెంట్లను రికార్డు చేసింది.

ఇదిలాఉంటే, నేషనల్ హెరాల్డ్ పత్రికకు అసోసియేటెడ్ జర్నల్స్ లిమిటెడ్(ఏజేఎల్) ప్రచురణ కర్తగా ఉంది. సోనియా, రాహుల్ సహా కొందరు కాంగ్రెస్ నేతలు ప్రమోటర్లుగా ఉన్న యంగ్ ఇండియన్ ప్రైవేట్ లిమిటెడ్ దానికి యాజమాన్య సంస్థ. యంగ్ ఇండియన్‌లో ఆర్థిక అవకతవకలు జరిగాయన్న ఆరోపణలపై ఈడీ దర్యాప్తు చేస్తోంది.

కాంగ్రెసుకు ఏజేఎల్ బకాయి పడ్డ రూ.90.25 కోట్లను వసూలు చేసుకునే హక్కును కేవలం రూ.50 లక్షలు చెల్లించడం ద్వారా సొంతం చేసుకోవాలని సోనియా, రాహుల్ తదితరులు కుట్ర పన్నినట్లు భాజపా నేత సుబ్రమణ్యస్వామి 2013 లో ఫిర్యాదుచేసిన సంగతి తెలిసిందే.

# చంద్రబాబు అక్రమ కేసులుపై హైకోర్టు కర్రు కాల్చివాతలు!

స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో ప్రతిపక్షనాయకుడు చంద్రబాబుకు హైకోర్టు బెయిల్ మంజూరు చెయ్యడం హర్షణీయం. ఈ కేసులో మొత్తం 39 పేజీలతో కూడిన తీర్పు ఇస్తూ చంద్రబాబుపాత్రపై ఆరోపణలే కానీ ఎటువంటి ఆధారాలు లేవని న్యాయమూర్తి కీలక వ్యాఖ్యలు చేశారు. స్కిల్ కేసులో రాష్ట్ర ప్రభుత్వ ఖజానాకు నష్టం వాటిల్లినట్లు సీఐడీ ఎటువంటి ఆధారాలు చూపించలేక పోయిందని, నిధులు విడుదల చేయమన్నంత మాత్రాన నేరంలో చంద్రబాబు పాత్ర ఉందని చెప్పలేమని, చంద్రబాబు తప్పు చేసినట్లు ఇన్‌కంటాక్స్ డిపార్టుమెంట్ ఆరోపణలు చేసింది కానీ ఆధారాలు చూపలేకపోయిం దని, స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్లు ఉన్నది నిజమని, రెండు లక్షల మందికి పైగా శిక్షణ ఇచ్చినట్లు సీఐడీ అంగీకరించిందని, టీడీపీ ఖాతాకు స్కిల్ స్కామ్ డబ్బులు వచ్చాయని సీఐడీ ఆరోపణలు చేసినప్పటికీ ఆధారాలు చూపించలేకపోయిందని జగన్ ప్రభుత్వానికి హైకోర్టు కర్రు కాల్చి వాతలు పెట్టింది. స్కిల్ కేసు 2021లో ప్రారంభం కాగా అప్పటి నుంచి చంద్రబాబు ఈ కేసులో జోక్యం చేసుకున్నట్లుగానీ, రికార్డులు టాంపర్ చేసినట్లుగానీ సిఐడి నిరూపించలేదని, సబ్ కాంట్రాక్టర్ పన్ను ఎగవేస్తే, చంద్రబాబుకు ఏం సంబంధమని, సీనియర్ న్యాయవాది లూథ్రా చేసిన వాదనతో ఏకీభవిస్తున్నాను. చంద్రబాబుకు ఈ కాంట్రాక్టులో ఉల్లంఘనలు చేశారని అధికారులు చెప్పారన్న అంశానికి సాక్ష్యాలు లేవని. రూ.370 కోట్ల నిధులను షెల్ కంపెనీలకు మళ్లించి ఆ సొమ్మును నగదు రూపంలో చంద్రబాబు ఉపసంహరించారన్న వాదనకు బలం చేకూర్చేలా సిఐడి ఎలాంటి ఆధారాలు చూపించలేకపోయిందని, ఈ కేసులో ఇప్పటికే 149 మంది సాక్షులను విచారించి 4 వేల పేజీల డాక్యుమెంట్లు సేకరించినట్లు దర్యాప్తు సంస్థ తెలిపింది. ఇప్పటికీ ఈ డాక్యుమెంట్లు సీఐడీ అధీనంలో ఉండటంతో చంద్రబాబు వీటిని ట్యాంపర్ చేసే అవకాశం లేదని, జడ్ ప్లస్ కేటగిరీ భద్రతలో ఉన్న చంద్రబాబు పారిపోయే అవకాశం అంతకన్నా లేదని, సాక్షులను చంద్రబాబు ప్రభావితం చేస్తున్నారని సీఐడీ తరపు న్యాయవాదులు చేసిన వాదనలకు ఆధారాలు లేవని, స్కిల్ కేసులో సుజ యత్ ఖాన్ ఇచ్చిన వాంగ్మూలంలో చంద్రబాబు పాత్ర ఉన్నట్లు ప్రాథమిక సాక్ష్యాలు చూపించలేదని, మాజీ పీఏ పెండ్యాల శ్రీనివాస్ గైర్హాజరుకు, చంద్రబాబు బెయిల్ ఇవ్వడానికి సంబంధం లేదని, చంద్రబాబుకు ఇచ్చిన మధ్యంతర బెయిల్ నేపథ్యంలో హైదరాబాద్‌లో నమోదైన కేసులో బెయిల్ షరతులు ఉల్లంఘించినట్లుగా పరిగణించడం లేదని, హైకోర్టు సిఐడిని చివాట్లు పెట్టింది. కక్ష సాధించడం కోసం పెట్టె కేసులు నిలబడవని మరోసారి రుజువైంది. జగన్ ఇంటి ముందు పాలేళ్ళుగా వ్యవహరిస్తున్న సిఐడి జగన్ కళ్ళల్లో ఆనందం చూసేందుకు న్యాయస్థానాలను తప్పు దారి పట్టించాలని చూసింది. చంద్రబాబుపై అవినీతి ఆరోపణలు చేస్తూ వైసిపి నాయకుల అవతారం ఎత్తి విజయవాడ, హైదరాబాద్, ఢిల్లీల లో ప్రెస్ మీట్లు పెట్టి కాకి లెక్కలు, కట్టు కథలు చెబుతూ ఏదో జరిగిపోయిందని ఎగిరెగిరి పడుతూ ఆరోపణలు చేసిన సిఐడి ఛీఫ్ సంజయ్, ఏఐజి పొన్నవోలు సుధాకరరెడ్డి ఇప్పుడు తలకాయలు ఎక్కడ పెట్టుకొంటా రో సమాధానం చెప్పాలి? మొదట రూ.3000 కోట్లు అవినీతి జరిగింది అన్నారు. తర్వాత రూ.371 కోట్లని, తర్వాత రూ.241 కోట్లని నోటికి వచ్చిన ఆరోపణలు చేశారు. చంద్రబాబు ప్రధాన నిందితుడని ఆరోపణలు చేసి అందుకు తగిన ఆధారాలు సీఐడి చూపలేకపోయినందుకు చంద్రబాబుకు క్షమాపణ చెప్పాలి.

ఆరోపణలే తప్ప ఆధారాలు చూపకుండా కేవలం కక్ష సాధించడంకోసం చంద్రబాబుని అరెస్టు చేయించిన సైకో మనస్తత్వంపై ప్రజలు ఛీ కొడుతున్నారు. జగన్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన నాటి నుంచి జగన్ రెడ్డి చంద్రబాబుని అరెస్టు చేసి కక్ష తీర్చుకొనేందుకు రగిలిపోతున్నారు. అవినీతి కేసులలో తాను జైలు జీవితం అనుభవించాల్సి రావడానికి చంద్రబాబు కూడా కారణం అన్న అభిప్రాయంతో చంద్రబాబునే టార్గెట్ చేసారు. స్కిల్ దేవలప్మెంట్ కేసులో లబ్దిదారుడు చంద్రబాబు అని ఆరోపించిన సిఐడి ఛీఫ్ నిధులు ఆయనకు చేరినట్లు ప్రాథమిక ఆధారాలు మాత్రం చూపలేకపోయారు. నిధులు ఎక్కడికి వెళ్లాయో దర్యాప్తు చేయకుండా, నిర్ధారించకుండా ముందే చంద్రబాబు అరెస్టు చేసి చెయ్యని నేరానికి రిమాండ్‌కి పంపి 52 రోజులు జైలులో నిర్బంధించడం దారుణం. చంద్రబాబును దోషిగా నిర్ధారించాల్సింది న్యాయస్థానాలు. కానీ దర్యాప్తు సంస్థలు చంద్రబాబుని దోషిగా చూపగానే కింది కోర్టు చంద్రబాబును జైలుకు పంపడం ఏమిటి? విచారణ చేయకుండానే దీర్ఘకాలం జ్కెలులో ఉంచడం సహజ న్యాయ సూత్రాలకే విరుద్ధం. విచారణ జరగకుండానే సమగ్రమైన ఛార్జ్‌షీట్ దాఖలు చేయకుండా 52రోజులు చంద్రబాబు జైలులో మగ్గిపోవాల్సి వచ్చింది. నిందితుడు విచారణకు హాజరు కాకుండా తప్పించుకుంటాడేమో నన్న అనుమానం ఉన్నప్పుడో, లేదా ఆ నిందితుడు స్వేచ్ఛగా తిరిగితే సమాజానికి అపకారం జరుగుతుందని భావించినప్పుడో తప్ప బెయిలు నిరాకరించ నవసరం లేదని మన న్యాయస్థానాలు అనేక సార్లు చెప్పాయి. కానీ ఆచరణలో అవే న్యాయస్థానాలు తాము నిర్దేశించిన సూత్రాలనే విస్మరిస్తున్నాయి. అధికారంలో ఉన్న వారి ఆంతర్యానికి అనుగుణంగా మెలగితే పోలేదా అనుకునే న్యాయమూర్తులు ఉన్నందు వల్ల ఆధారాలు లేకపోయినా అధికారంలో వున్నవారి కళ్ళల్లో ఆనందం చూసేందుకు నిర్దోషులను అన్యాయంగా జైలుకు పంపుతున్నారు.నిందుతుడిపై మోపిన ఆరోపణలపై విచారణ కొనసాగిస్తున్న తీరును కూడా న్యాయమూర్తులు పరిగణనలోకి తీసుకోవాలి. తమకు గిట్టని వారిని నేరంతో నిమిత్తంలేకుండా కేవలం ఆరోపణల ఆధారంగానే సుదీర్ఘ కాలం జైలులో ఉంచడం సహజ న్యాయ సూత్రాలకు విరుద్ధం. ప్రభుత్వానికి అనుకూలంగా నడుచుకోవలసిన అవసరం న్యాయవ్యవస్థకు లేదు. న్యాయాన్యాయ విచక్షణే న్యాయవ్యవస్థ కర్తవ్యం.ఎటువంటి ఆధారాలు లేకుండా సీఐడీ అధికారులు అత్యుత్సాహంతో చంద్రబాబుపై ప్రివెన్షన్ ఆఫ్ కరప్షన్ యాక్ట్ కింద కేసులు పెట్టి అరెస్టు చేశారు. చంద్రబాబుపై చేసిన ఆరోపణలు అన్నీ రాజకీయ కుట్రలో భాగమే.ఒక తప్పుడు కేసుపెట్టి.ఎఫ్ ఐఆర్‌లో ఆయన పేరులేకుండా,ప్రాథమిక సాక్ష్యాధారాలు లేకుండా అరెస్టు చేశారు. కానీ కేసు ఎలాంటి విచారణ లేకుండా, ఎలాంటి ఛార్జ్‌షీట్ వేయకుండా, సాక్ష్యాలు లేకుండా. చంద్రబాబును అరెస్టు చేయడం రాజకీయ కక్ష సాధింపు కాక మరేమిటి? దాదాపు రెండేళ్ల తర్వాత అది కూడా 36 మంది అధికారులు బయట ఉండగా ఎలాంటి పురోగతి లేని కేసులో ఎలాంటి సాక్ష్యాలు బయటపడని 36 మందిని వదిలేసి 37వ వ్యక్తిపై సాక్ష్యాలు లేకుండానే 37వ నిందితుడిగా చంద్రబాబును అరెస్టు చేయడం ఎంత దారుణం.అంతే కాదు సరైనా ఆధారాలు లేకుండా రిమాండ్‌కు ఎలా పంపారు అనే భావన వచ్చేలా కోర్టు వ్యాఖ్యలు చేసింది.

నస తప్ప పస లేని,పనికి మాలిన ఆరోపణలతో చంద్రబాబుకు మసి పుయ్యాలనుకోవడం సాధ్యమా జగన్ రెడ్డి? చంద్రబాబు నీతి, నిజాయితీలకు శిఖరం. ఆ శిఖరాన్ని అందుకోవాలంటే జగన్ రెడ్డి పది జన్మలు ఎత్తాలి. జగన్ ఎన్ని కుట్రలు చేసినా చివరికి న్యాయమే గెలిచింది. చంద్రబాబు వ్యక్తిత్వం ఎందరికో ఆదర్శం, దేశంలో అందరికంటే అనుభజ్ఞుడైన మచ్చలేని ప్రజానాయకుడు ఆయన. తెలుగు ప్రజలు అందరికంటే ఎక్కువగా ఆదరించి అక్కున చేర్చుకున్న నాయకుడుగా ఆయన చరిత్రలో నిలిచిపోతారు. ఏడు పదులు దాటిన వయస్సు అందులో 45 ఏళ్ళు ప్రజాజీవితమే. నాలుగు దశాబ్దాలకు పైగా సుదీర్ఘ రాజకీయ జీవితంలో ఎన్నో సవాళ్లు, మరెన్నో సంక్షోభాలను ఎదుర్కొని వాటినే అవకాశాలుగా మలుచుకొని దార్శనికత నేతగా ఎదిగిన చంద్రబాబు వ్యక్తిత్వం,ఆయన ఆదర్శ విధానాలు నేటి యువతకి స్ఫూర్తి దాయకం. చంద్రబాబు అంటే విజన్, నాకు వ్యక్తిగతం లేదు, ప్రజలు, రాష్ట్రమే ముఖ్యం అంటూ నిరంతరం శ్రమిస్తున్న మచ్చలేని మహానాయకుడు చంద్రబాబుపై అక్రమ కేసు పెట్టి అరెస్టు చేయడం మాటల కందని మహా విషాదం అని చెప్పాలి. కక్ష సాధించడం కోసం అన్యాయంగా గొప్ప నాయకుడిని జైలులో పెట్టి సీఎం జగన్ రెడ్డి తన కళ్ళల్లో నిప్పులు పోసుకొన్నాడు. కానీ గంద సింధూరం రాజమార్గాన పోతుంటే కుక్కలు ఎన్ని మొరిగితే ఏమవుతుంది. నీవు నేర్పిన విద్యయే నీరజాక్షా అన్న విధంగా రాబోయే ప్రభుత్వం జగన్ విషయంలో వ్యవహరిస్తే అప్పుడు ధర్మా, ధర్మాల గురించి వాపోయే అర్హత ఉండదని గమనించాలి.

సకల శాఖా మంత్రి సజ్జల హైకోర్టు కోర్టు తీర్పును అవమానించే విధంగా మాట్లాడటం సిగ్గు చేటు. ఏపీ హైకోర్టు చంద్రబాబుకు రెగ్యులర్ బెయిల్ మంజూరు చేస్తూ తీర్పు ఇచ్చింది. హైకోర్టు తీర్పుపై చప్రాసీ సజ్జల అక్కసు వెళ్ళకక్కారు. వైసీపీ నేతలకు న్యాయస్థానాల తీర్పును గౌరవించే సంస్కృతి లేదు. కోర్టుకు సాక్ష్యాలు ఇచ్చామని సజ్జల అంటున్నారు. మరి హైకోర్టు సాక్ష్యాలు లేవని బెయిల్ మంజూరు చేసింది. నాలుగున్నరేళ్లుగా మూడు వందల సార్లు హైకోర్టు చివాట్లు పెట్టినా జగన్ గ్యాంగ్‌కి సిగ్గు లేదు. నిజంగా జగన్‌కి సిగ్గు, లజ్జ ఉంటే ఎప్పుడో రాజీనామా చేసేవాడు. చంద్రబాబుపై అక్రమ కేసు పెట్టి విష ప్రచారం చేస్తున్నారని ప్రజల అందరికీ అర్థమైంది. సిగ్గు ఉంటే ముందు సజ్జల జగన్ కేసులపై మాట్లాడాలి. జగన్మోహన్‌రెడ్డి బెయిల్‌పై బయట వున్నారు. చంద్రబాబుపై కేసు పెట్టారు కానీ సాక్ష్యాలు లేవు. చంద్రబాబుకు ఎలాంటి షరతులు వర్తించవు. 43వేల కోట్లు ప్రజధానాన్ని దోసుకున్న దొంగ. జగన్ న్యాయస్థానికి హాజరుకాకుండా నాలుగున్నరేళ్లుగా మేనేజ్ చేస్తున్నారు. సీఐడీ జగన్ పై స్వామి భక్తి ప్రదర్శిస్తూ ప్రతిపక్ష నేత చంద్రబాబుపై మాత్రమే కేసులు పెడుతున్నారు. చంద్రబాబు ఆరోగ్యంపై అత్యున్నత హాస్పటల్స్ మెడికల్ రిపోర్టులపై పలురకాల అనుమానాల వున్నాయంటూ సజ్జల విషం కక్కారు. చంద్రబాబు ఆరోగ్యంపై డాక్టర్లు ఇచ్చిన రిపోర్టులు మోసం అవి, పొలిటికల్ రిపోర్టుల్లా ఉన్నాయని ప్రభుత్వ ప్రధాన చప్రాసి సజ్జల మాట్లాడటం అనైతికం. అనారోగ్య సమస్యలపై కండీషన్ బెయిల్‌పై బయటకు వచ్చిన చంద్రబాబు ఆరోగ్య సమస్యలపై డాక్టర్లు ఇచ్చిన రిపోర్టులపై అడ్డగోలుగా మాట్లాడి తన బుద్ది ఎలాంటిదో మరోసారి బయట పెట్టుకున్నారు. నిజంగా ఐదేళ్లతో అన్నం తినే, మనిషి జన్మ ఎత్తి, మానవత్వం వున్నవాడు ఎవడు కూడా చంద్రబాబు ఆరోగ్యంపై డాక్టర్లు ఇచ్చిన రిపోర్టులపై ఈ విధంగా మాట్లాడరు. వైద్యులు ఎవరికి ఏ పరీక్షలు చేయాలో, ఏ రకమైన రిపోర్టులు ఇవ్వాలో, న్యాయమూర్తులు తీర్పులు ఎలా ఇవ్వాలో మీరు చెప్పే విదంగా ఒక చట్టం చెయ్యండి. డాక్టర్ల రిపోర్టులు నమ్మరు, హైకోర్టు తీర్పులను తప్పు పడతారు. రిపోర్టులు ఇచ్చే డాక్టర్లపై, తీర్పులు ఇచ్చే న్యాయమూర్తులపై కూడా కేసులు పెట్టండి, ఉన్నారుగా పరుగెత్తుకొచ్చే మీ పాలేళ్ళు సిఐడి వాళ్ళు? ఏదిఏమైనా స్కిల్ కేసులో ఆరోపణలే తప్ప ఆధారాలు చూపించ లేకపోయిందుకు జగన్ ప్రభుత్వానికి హైకోర్టు కర్రు కాల్చి వాతలు పెట్టింది.

## తాడేపల్లిలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని అడ్డుకున్న టీడీపీ శ్రేణులు

**- ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డికి వ్యతిరేకంగా నినాదాలు**



మంగళగిరి (చైతన్యరథం): గుంటూరు జిల్లా తాడేపల్లిలో మంగళవారం సాయంత్రం ఉద్రిక్తత చోటు చేసుకుంది. తాడేపల్లి మండలం ఉండవల్లి సచివాలయం వద్ద నిర్వహించిన 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమాన్ని టీడీపీ శ్రేణులు అడ్డుకున్నారు. లబ్ధిదారుల అనుమతి లేకుండా టిడ్కో ఇళ్లను తాకట్టు పెట్టారని అధికారులను ప్రశ్నించారు. దీంతో అక్కడే ఉన్న వైసీపీ నేతలు.. టీడీపీ శ్రేణులతో వాగ్వాదానికి దిగారు. ఇరు వర్గాల మధ్య తీవ్ర వాదులాట జరిగింది. వెంటనే అక్కడికి చేరుకున్న పోలీసులు టీడీపీ నేతలను బయటకు తీసుకొచ్చారు. పోలీసుల తీరును నిరసిస్తూ కార్యకర్తలు రహదారిపై బైఠాయించారు. ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడుతోందంటూ ఆందోళన చేస్తున్న టీడీపీ నేతలను పోలీసులు అరెస్టు చేశారు.

## జగన్ పాలనలో రహదారులకూ దిక్కు లేదు

**- తెలుగుదేశంపార్టీ అధికారంలోకి రాగానే శివారు పాలెం అభివృద్ధికి కృషి చేస్తాం: బండారు సత్యానందరావు**



రావులపాలెం చైతన్యరథం: మాయ మాటలు చెప్పి గ్రామ శివారు పాలెంల ఓట్లు దండుకున్న వైసీపి ప్రభుత్వానికి కనీస రహదారులు కూడా నిర్మించలేకపోయిందని రాష్ట్ర టీడీపీ ఉపాధ్యక్షులు కొత్తపేట నియోజకవర్గ టీడీపీ ఇంఛార్జ్ బండారు సత్యానందరావు అన్నారు. మంగళవారం ర్యాలి శివారు చిన్నంవారిపాలెం, రావులపాలెం శివారు కడలివారిపాలెం, మెర్లపాలెం గ్రామ శివారు వాసంశెట్టివారిపాలెం గ్రామల్లో బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ, రచ్చబండ కార్యక్రమాలు నిర్వహించి కరపత్రాలు పంపిణీ చేసి వైసీపీ ప్రభుత్వం అసమర్థతకు నిదర్శనమని అన్నారు.

## మండపేటలో 'బాబు షూరిటీ-భవిష్యత్తుకు గ్యారెంటీ'

మండపేట చైతన్యరథం: మండపేట పట్టణంలో 10,11 వార్డులలో "బాబు ష్యూరిటీ.. భవిష్యత్ గ్యారంటీ" కార్యక్రమంలో మంగళవారం శాసన సభ్యులు వేగుళ్ళ జోగేశ్వరరావు, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ చుండ్రు శ్రీవర ప్రకాష్, జనసేన, టీడీపీ శ్రేణులతో కలసి క్లస్టర్ 4లో యూనిట్ 14,15 లో ఇంటింటికీ పర్యటించారు. ముందుగా పార్టీ శ్రేణులతో కలిసి కొండపల్లి వారి వీధిలో ఉన్న శ్రీ దుర్గమ్మ గుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఇంటింటికీ తిరిగి మినీ మేనిఫెస్టోపై ప్రచారం చేశారు. జగన్‌కు దోచుకోవడంపై ఉన్న శ్రద్ధ బలహీన వర్గాల సంక్షేమంపై ఏదని ప్రశ్నించారు. ప్రతీ ఇంటికి వెళ్లి ప్రజలతో మాట్లాడి చంద్రబాబు భవిష్యత్తుకు గ్యారెంటీలో పేర్కొన్న అంశాలను తెలియజేస్తూ, రాబోయే ఎన్నికల్లో బాబును అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసిపి పాలనంతా అవినీతి, అక్రమాలకు పాల్పడుతూ ప్రజాసంపదను దోచుకుంటున్నారని ఆరోపించారు. ప్రశ్నిస్తే



దాడులు అక్రమ కేసులు పెట్టి ఇబ్బందులకు గురిచేస్తున్నారని తెలిపారు. రాబోయే ఎన్నికల్లో వైసిపికి తగిన గుణపాఠం చెప్పాలని కోరారు. సంపదను సృష్టించి ప్రజలకు పంచే సామర్థ్యం చంద్రబాబుకే ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# బీసీలను మోసం చేసిన జగన్‌రెడ్డి

- బీసీ కార్పొరేషన్‌లకు నిధులివ్వకుండా నిర్వీర్యం చేసిన వైసీపీ ప్రభుత్వం
- 30 పైగా సంక్షేమ పథకాలు రద్దు చేయడం దారుణం
- బీసీల అఖిలపక్ష రౌండ్ టేబుల్ సమావేశంలో బీసీ సంఘ నాయకులు



**చిత్తూరు (చైతన్యరథం):** గడిచిన నాలుగున్నర ఏళ్ల వైసీపీ పరిపాలనలో బీసీలను మోసం చేసిన విధానాలను బీసీ కుల సంఘ నాయకులు ఎండగట్టారు. చిత్తూరు పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ బీసీ విభాగంఆధ్వర్యంలో ఆర్ఆర్ గార్డెన్ నందు 7 అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించిన బీసీ కులాల అఖిలపక్ష రౌండ్ టేబుల్ సమావేశం మాజీ ఎమ్మెల్సీ గౌని వారి శ్రీనివాసులు సభ అధ్యక్షులుగా పెద్ద ఎత్తున సభ నిర్వహించడం జరిగినది. ఈ సమావేశానికి రాష్ట్ర పార్టీ నుండి మాజీ ఎంపీ నిమ్మల కృష్ణప్ప ముఖ్య అతిథిగా, జోన్ – 4 తాడి బోయిన చంద్రశేఖర్ యాదవ్ పరిశీలకులుగా హాజరయ్యారు. ఈ బీసీల అఖిలపక్ష సమావేశంలో బీసీ ప్రజాప్రతినిధులు నాయకులు మాట్లాడుతూ.. బీసీలకు 10 శాతం రిజర్వేష న్ తగ్గించి 16,800 పదవులకు బీసీలను దూరం చేసి అన్యాయం చేశారని,56 బీసీ కుల కార్పొరేషన్‌లు నిధులు ఇవ్వకుండా నిర్వీర్యం చేయడం, విదేశీ విద్య స్కిల్ డెవలప్మెంట్ స్టడీ సర్కిల్ వంటి విద్యా పథకాలకు దూరం చేయడం, రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యంతో బీసీలకు ఇస్తున్న కేంద్ర సబ్సిడీలకు దూరం చేయడం, అలాగే బీసీ కార్పొరేషన్ నిధులు రద్దు చేయడం, బీసీ సబ్ ప్లాన్ నిధులు75 వేల కోట్లు నిధులు పక్కదారి పట్టించడం, బీసీలకు సైన్యం ఉపాధి రుణాలు 30 కి పైగా సంక్షేమ పథకాలు రద్దు చేయడం దారుణమని, ప్రభుత్వ నామినేటెడ్ పదవులు, కొలువుల్లో బీసీలకు అన్యాయం చేయడం, బీసీలపై దాడులు, తప్పుడు కేసులు, హత్యలు జరుగుతున్న కనీస న్యాయం చేయకపోవడం.. బ్యాక్ లాగ్ పోస్టులు భర్తీ చేయకపోవడం, కంటి తుడుపు చర్యగా ఎన్నికలలో లబ్ధి కోసం బీసీలను మభ్య పెట్టడానికి కులగణన పేరుతో నాటకాలు, సామాజిక బస్సు యాత్ర పేరుతో మరోసారి బీసీ సామాజిక వర్గ ప్రజలను మోసం చేయడానికి బస్సు యాత్రలు చేయడం.. వీటన్నిటి బీసీ ప్రజలు చైతన్యవంతులై, వైసీపీ దుర్మార్గ పాలన అంతమొందించడానికి వచ్చే సాధారణ ఎన్నికలలో వైసీపీ పార్టీని చిత్తుచిత్తుగా ఓడించి తెలుగుదేశం పార్టీ గెలుపునకు మనమందరం ఒక తాటి పైన నిలబడి పనిచేయాలని ఈ సభలో ముక్తకంఠంతో తీర్మానించడం అయినది, అలాగే తెలుగుదేశం పార్టీతోనే బీసీలకు సామాజిక న్యాయం జరుగుతుందని ఏకకంఠంతో కుల సంఘాలలో తీర్మానించడం జరిగినది. ఈ కార్యక్రమంలో చిత్తూరు జిల్లా తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి కోదండ యాదవ్, రాష్ట్ర వన్నెకుల క్షత్రియ సేవా సంఘం అధ్యక్షులు సి ఆర్ రాజన్, పార్లమెంటు బీసీ సెల్ అధ్యక్షుడు షణ్ముఖ రెడ్డి, అధికార ప్రతినిధి వెంకటేష్ యాదవ్, రాష్ట్ర మొదలయ్య సంఘం కన్వీనర్ త్యాగరాజన్, జనసేన పార్టీ చిత్తూరు నియోజకవర్గ ఇన్చార్జి ఆరని కవిత, మాజీ మేయర్ కటారి హేమలత, సిపిఐ జిల్లా కార్యదర్శి నాగరాజు, రాష్ట్ర ఎన్నికల క్షత్రియ అధ్యక్షుడు ముని రాజ, ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల బీసీ సెల్ అధ్యక్షులు ఈశ్వర్, మునిరత్నం రెడ్డి, ధరణి ప్రకాష్, మురళి, వెంకటేష్, రవి యాదవ్, పార్లమెంట్ యాదవ సాధికార కన్వీనర్ శ్రీధర్ యాదవ్, పార్లమెంట్ వడ్డెర కన్వీనర్ వెంకటేష్, డిప్యూటీ మాజీ మేయర్ సుబ్రి, నగర పార్టీ బీసీ సెల్ అధ్యక్షులు శంకర్, పాలయకిరి కన్వీనర్ దేవి, కురవ కన్వీనర్ బతి గౌడ, విశ్వబ్రాహ్మణ కన్వీనర్ రామ్మూర్తి, దాసరి కన్వీనర్ కోలా జయచంద్ర, యాదమరి మండల పార్టీ అధ్యక్షులు మురార్జీ యాదవ్, మండల ప్రధాన కార్యదర్శులు జనార్దన్ గౌడ్, సోమశేఖర్ గౌడ్, గోపాలకృష్ణ, గోపి, బాల, నాగరాజా, నిత్య, వెంకటేశు, మురుగ, తదితరులు పాల్గొన్నారు.

# కడప జిల్లాలో తూ తు మంత్రంగా ప్రపంచ మత్స్యకారుల దినోత్సవ వేడుకలు

- సమావేశాన్ని బహిష్కరించిన మత్స్యకారులు
- యాటగిరి రాంప్రసాద్

**కడప (చైతన్యరథం) :** నాలుగు సంవత్సరాలుగా జగన్ ప్రభుత్వం ఉపన్యాసాలు మినహా బెస్త లకు చేసింది శూన్యమని బెస్త సాధికార కమిటీ రాష్ట్ర కన్వీనర్ యాటగిరి రాంప్రసాద్ అన్నారు. కడప కలెక్టరేట్‌లోని స్పందన హాల్‌లో ఉదయం 10 గంటలకు వేడుకలు మొదలవుతాయని... చెప్పి 11.40 నిమిషాలకు మొదలు పెట్టారు. అధికారులు చెప్పిన సమయానికి వచ్చిన బెస్తలను హాలు బయట నిలబెట్టడం బెస్తలను అవమానించినట్లు కాదా అని యాటగిరి రాంప్రసాద్ ఆగ్రహం వ్యక్తం చేశారు. టీడీపీ ప్రభుత్వంలో ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం ప్రాధాన్యత ఉండేదనీ...వచ్చే చంద్రబాబు ప్రభుత్వంలోనే బెస్తలకు అన్ని రకాలుగా మేలు జరుగుతుందని యాటగిరి రాంప్రసాద్ స్పష్టం చేశారు. బహిష్కరించిన వారిలో మత్స్య సహకార సంఘం నాయకులు బోలా సుబ్బరాయుడు, మల్లె సుబ్బయ్య, మానా చంద్రశేఖర్, ఆవుల వెంకటేష్, వర్థిబోయిన రాము, జింకా సుగ్రీవ, సాయి తదితరులున్నారు.



# బడుగుబలహీన వర్గాల సంక్షేమం తెలుగుదేశంతోనే సాధ్యం!

- గిద్దలూరు టీడీపీ ఇంచార్జ్ ముత్తుముల



**గిద్దలూరు (చైతన్యరథం):** రాష్ట్రంలో వైసీపీ పాలనలో మోసపోయిన అన్నీ వర్గాల ప్రజల సంక్షేమం తెలుగుదేశంతోనే సాధ్యమని గిద్దలూరు టీడీపీ ఇంచార్జ్ ముత్తుముల అశోక్ రెడ్డి అన్నారు. బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా కొమరోలు మండలం, బ్రాహ్మణపల్లె గ్రామంలో పర్యటించిన అశోక్ రెడ్డి ఇంటింటికి తిరిగి మినీ మ్యానిఫెస్టోలోని అంశాలను తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చాక లబ్ది చేకూర్చే సంక్షేమ పథకాలను గురించి ప్రజలకు, మహిళలకు వివరించారు.. రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమం చంద్రబాబుతోనే సాధ్యమని, రాబోయే ఎన్నికల్లో ప్రజలంతా అరాచక వైసీపీ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు బోనేని వెంకటేశ్వర్లు యాదవ్, ప్రధాన కార్యదర్శి బిజ్జాల తిరుమల రెడ్డి, మాజీ ఎంపీటీసీ సభ్యులు ముత్తుముల సంజీవరెడ్డి, స్థానిక టీడీపీ నాయకులు మాజీ సర్పంచ్ చిన్నపురెడ్డి తిరుమల రెడ్డి, అంబవరపు భాస్కర్ రెడ్డి, పోలేబోయిన మద్దిలేటి, జనార్దన్ రెడ్డి, ఏలూరి చిన్న సుబ్బయ్య, మారంరెడ్డి వీర నారాయణ రెడ్డి, ఈశ్వర్ రెడ్డి బిజ్జాల వెంకటేశ్వర రెడ్డి, బూత్ ఇంచార్జ్ లు వేముల రమణయ్య, జనార్దన్ రెడ్డి, కనపర్తి వెంకటేశ్వర రెడ్డి, గోపాలకృష్ణ యాదవ్, గుర్రం కృష్ణబాబు, బోయిళ్ల బాలిరెడ్డి, షేక్ నభి, నాయబ్ రసూల్, దప్పిలి శ్రీనివాసరెడ్డి, రామకృష్ణారెడ్డి, సుభాని, వీరంరెడ్డి నాగిరెడ్డి, కృష్ణమోహన్ రెడ్డి, చలిజాముల వెంకటయ్య, బాదరయ్య, పేరాల లక్ష్మీనరసయ్య, రామస్వామి, యల్లారెడ్డి మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# చంద్రబాబుతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యం !

- రుద్రవరం మండలం నాగులవరం గ్రామంలో భూమా అఖిల ప్రియ పర్యటన
- టీడీపీ అధికారంలోకి రావడం చారిత్రక అవసరమని వెల్లడి



**ఆళ్లగడ్డ (చైతన్యరథం):** తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబునాయుడు ద్వారానే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని మాజీ మంత్రి భూమా అఖిలప్రియ స్పష్టం చేశారు. ఒక్క పక్క అభివృద్ధి మరో పక్క సంక్షేమం చేయగల సత్తా ఒక్క చంద్రబాబుకే ఉందన్నారు. మంగళవారం బాబు ష్యూరిటీ – భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని రుద్రవరం మండలం నాగులవరం గ్రామంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలకు టీడీపీ మేనిఫెస్టోలో ప్రకటించిన పథకాలను వివరించి డోర్ టు డోర్ కార్యక్రమాన్ని నిర్వహించారు. అలాగే టీడీపీ అధికారంలోకి వస్తే ప్రవేశపెట్టే పథకాల గురించి వివరించి బాబు ష్యూరిటీ – భవిష్యత్ గ్యారెంటీ బాండ్లను అందజేశారు. వైసీపీ పాల నలో రాష్ట్ర సర్వనాశనమైందని, పేద ప్రజలపై జగన్ అదనపు భారాలు మోపారని మండిపడ్డారు.

నిరుద్యోగ యువత నిరాసా నిస్పృహలను పారద్రోలడానికి 20 లక్షల ఉద్యోగాలను కల్పిస్తామని, నెలకు రూ.3వేలు గౌరవ భృతి చెల్లిస్తామని చంద్రబాబు హామీ ఇవ్వడం సంతోషంగా ఉంద న్నారు. అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లు గా టీడీపీ పరిపాలన ఉంటుందన్నారు. అన్ని వర్గాల ప్రయెజనాలు కల్పించేలా టీటీపీ పాలన సాగిస్తుందన్నారు. రాష్ట్రంలోని ప్రస్తుత పరిస్థితులను చక్కదిద్ది, మళ్లీ అభివృద్ధి పథంలో నడిపించాలంటే చంద్రబాబుతోనే సాధ్యమని, టీడీపీ అధికారంలోకి రావడం చారిత్రక అవసరమని భూమా అఖిల ప్రియ వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# టీడీపీ అధికారంలోకి వస్తే రాష్ట్రం అన్నివిధాలా అభివృద్ధి

- పాణ్యంలో గౌరు చరితరెడ్డి ఆధ్వర్యంలో బాబు ష్యూరిటీ - భవిష్యత్తుకు గ్యారెంటీ



**పాణ్యం (చైతన్యరథం):** రాష్ట్ర ప్రగతిని పరుగులు పెట్టించేందుకు చంద్రబాబు ష్యూరిటీ–భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం దోహదం చేస్తుందని నియోజకవర్గ టీడీపీ ఇన్ ఛార్జ్ గౌరు చరిత రెడ్డి వ్యాఖ్యానించారు. పాణ్యం నియోజకవర్గం ఓర్వకల్లు మండలం నన్నూరు గ్రామంలో బైరెడ్డి కాలనిలో బాబు ష్యూరిటీ – భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం, రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో ఇంటింటికి పర్యటించి టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాల గురించి ప్రజలకు అవగాహన కల్పించారు.

టీడీపీ అధికారంలోకి వస్తే రాష్ట్రం అన్నివిధాలా అభివృద్ధి చెందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు గోవింద్ రెడ్డి, పార్లమెంట్ ఉపాధ్యక్షుడు మోహన్ రెడ్డి,నన్నూరు గ్రామ నాయకులు విశ్వేశ్వర రెడ్డి,విజయుడు,మైనారిటీ నాయకులు ఖాజమియ, వార్డ్ మెంబర్ సర్దార్ బెగ్,షేరు,జాకీర్ హుస్సేన్,షఫీ,వెంకట నాయుడు,శేఖర్,చంద్ర శేఖర్,రెడ్డి,మోహన్, వడ్ల బాషా,నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు జవ్వాజి గంగాధర్ గౌడ్,జనసెనా సైనికులు సాయి, వేణు,మండల నాయకులు కనమడకల మాజీ సర్పంచ్ సుధాకరయ్యా, లక్ష్మీకాంత రెడ్డి, లొద్ది పల్లె గిడ్డయ్య,లక్ష్మీపురం శేఖర్ కళ్యాణ్,బొల్లారం రమణ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల సమస్యల పరిష్కారం కోసం ఏ వేషం వేయడానికైనా సిద్ధమే!


- ప్రసన్న కుమార్ రెడ్డి ఏనాడైనా రైతు సమస్యలు మాట్లాడారా
- నాలుగేళ్లలో రైతులు ధాన్యం మాఫియా చేతిలో బలైపోతే ప్రసన్న ఎక్కడ..?
- టీడీపీ ఇంచార్జి పోలంరెడ్డి దినేష్ రెడ్డి



**కోవూరు (చైతన్యరథం):** ప్రజలు,రైతుల అవసరాలు కోసం ఏ వేషం వేయడానికి అయినా సిద్ధమే అని కోవూరు నియోజకవర్గ టిడిపి ఇంచార్జి పోలంరెడ్డి దినేష్ అన్నారు. బుచ్చిరెడ్డి పాలెం మండల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ప్రసన్న కుమార్ రెడ్డి వ్యాఖ్యలు మీద ఆయన విరుచుకుపడ్డారు. కనిగిరి రిజర్వాయర్ వద్ద శాసన సభ్యులు ప్రసన్నకుమార్ రెడ్డి మాట్లాడుతూ రైతాంగం కోసం నీరు అందించడం లో మా ప్రభుత్వం ముందు ఉంటుందని మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందని రైతు సమస్యల మీద ప్రసన్న ఏనాడు అయినా పోరాటం చేసిన చరిత్ర ఉందా అని ప్రశ్నించారు. కేవలం రైతులకు నీళ్ళు ఇప్పించడం లో తెలుగుదేశం పాత్ర గుర్తించిన రైతులు టిడిపి పట్ల సానుభూతిగా మాట్లాడటం భరించలేని ప్రసన్న అక్కసుతో నోటికి వచ్చిన మాటలు మాట్లాడటం మన దౌర్భాగ్యం అని తెలిపారు. టీడీపీ వాళ్ళు వేషాలు వేసుకొని వచ్చారు అని చెప్పిన ప్రసన్నకు చెబుతున్నాం ప్రజలు,రైతుల అవసరాలు కోసం ఏ వేషం వేయడానికి అయినా సిద్ధమే అని తెలుపుతూ ఏ వేషగాడు వేషం వేసినా కేవలం పొట్టకూటి కోసం మాత్రమే వేస్తారు అని మీ లాగా కోట్లు దోచుకోవడానికి కాదు అని ఎద్దేవా చేశారు. కరోనా సమయంలో కానీ వరదల సమయంలో కానీ మేము చేసిన పనులు ఆదుకున్న విధానం మీరు తెలుసుకోవాలి అనుకుంటే మా సోషల్ మీడియా లో చూడండి పూర్తి సాక్ష్యాలతో సహా ఉన్నాయి అని మీ లాగా ట్రస్ట్ పెట్టి కోట్లు దోచుకుని నాటకాలు చేయలేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కోవూరు నియోజక వర్గ టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# దళితుల గొంతు నొక్కిన జగన్ సర్కార్

**- కొత్తపేట దళిత శంఖారావంలో ముఖ్య అతిథిగా ఎంఎస్ రాజు, సత్యానందరావు**



**కొత్తపేట (చైతన్యరథం):** దళితుల ఓట్లతో గద్దె నెక్కిన జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చాకా దళితుల గొంతు నొక్కారని కొత్తపేట నియోజకవర్గ టిడిపి ఇంఛార్జ్ బండారు సత్యానందరావు అన్నారు. కొత్తపేట కాపు కళ్యాణమండపంలో ఈరోజు జరిగిన దళితులపై జరుగుతున్న దమన కాండకు నిరసనగా టిడిపి రాష్ట్ర ఎస్సీ సెల్ అధ్యక్షులు ఎంఎస్ రాజు ముఖ్య అతిధిగా విచ్చేసిన దళిత శంఖారావం కార్యక్రమానికి సత్యానందరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కరోనా వంటి విపత్కర పరిస్థితులలో వైద్య సహాయం అందించేందుకు మాస్క్ అడిగిన సుధాకర్‌ని పొట్టన పెట్టుకున్న ఈ వైసీపీ ప్రభుత్వం దళిత వ్యతిరేఖ ప్రభుత్వం అని అన్నారు. ఉమ్మడి తూర్పు గోదావరిజిల్లాలో దళిత డ్రైవర్ ని చంపిన ఎమ్మెల్సీని తన పక్కన పెట్టుకు తిరుగుతున్న జగన్ రెడ్డిని ఏం చెయ్యాలో మీరే ఒకసారి ఆలోచించుకోవాలని దళిత సోదరులకు తెలిపారు.

ఇసుక అక్రమాలను ప్రశ్నించిన దళిత యువకుడుకి శిరోముండనం చేసిన ఈ ప్రభుత్వా నికి దళిత సోదర, సోదరీమణులంతా గుండు కొట్టి ఇంటికి సాగనంపేందుకు కృషి చేయాలని కోరారు. చరిత్రలో ఏనాడూ జరగని విధంగా కొత్తపేట ఎమ్మెల్యే జగ్గిరెడ్డి స్వగ్రామం గోపాల పురంలో అంబేద్కర్‌కి అవమానం జరిగిం దని, దానిపై ప్రశ్నించిన దళిత యువకులను అక్రమం గా అరెస్టు చేసి జైలుకి పంపించడం బాధకరమైన విషయమని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయం అంతా ఎమ్మెల్యేకి తెలిసే జరిగినా ఏమీ తెలియనట్టు నాటకాలు ఆడి దళితులను మోసం చేయడానికి ప్రయత్నించినా నమ్మలేదని గుర్తు చేశారు. విభజిత ఆంధ్రప్రదేశ్‌ను అభివృద్ధిలో నడిపేందుకు చంద్రబాబునాయుడు తీసుకొచ్చిన విధానలలో, యువతకు ఉద్యోగ కల్ప న కోసం ఏర్పాటు చేసిన స్కిల్ డెవలప్‌మెంట్ లో ఎటువంటి అవినీతి జరగకపోయినా రాజకియ కక్షతో జగన్ మోహన్ రెడ్డి అక్రమంగా అరెస్టు చంద్రబాబు నాయుడుని అరెస్టు చేశారని అన్నారు. నిన్న హైకోర్టు ఇచ్చిన బెయిల్ తీర్పులో కూడా స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో అవినీతికి ఎటువంటి ఆధారాలు చూపించలేకపోయారని తీర్పు కాపీలో పేర్కొన్నారని తెలిపారు. దళితులకు జగన్ మోహ న్ రెడ్డి అన్యాయం చేస్తున్నారని గుర్తించిన దళిత సోదర, సోదరీమణులు తమ కోసం ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు,పధకాలు తీసుకొచ్చిన చంద్రబాబునాయుడుకి మద్దతు ఇవ్వబోతున్నారని తెలుసుకునే ఈ విధమైన అక్రమ కేసులు పెట్టి చంద్రబాబుపై అవినీతి మరకలు వేయాలని ప్రయత్నించారని అన్నారు. దళితుల ప్రాణాలు తీసినా పట్టించుకోని దళిత వ్యతిరేకి జగన్మోహన్ రెడ్డిని ఇంటికి పంపేలా ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చి దళిత బాధవుడు చంద్రబాబు నాయుడుని ముఖ్యమంత్రిని చేసే విధంగా దళిత సోదరులంతా కృషి చేయాలని సత్యానందరావు కోరారు.

## అంగన్వాడీ డిమాండ్లను పరిష్కరించాలి

**- రిలే దీక్షకు టీడీపీ నేతల సంఘీభావం**

**జంగారెడ్డిగూడెం (చైతన్యరథం):** జీతాలు పెంచాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలని సుప్రీంకోర్టు గైడ్‌లైన్స్ పాటించాలని జంగారెడ్డిగూడెం ప్రాజెక్టు కార్యాలయం వద్ద అంగన్వాడీ వర్కర్స్ మరియు హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో చేపట్టిన రిలే దీక్షా శిబిరాన్ని తెలుగుదేశం పార్టీ నేతలు, టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ దాసరి శ్యామ్ చంద్రశేషు, జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి బొబ్బర రాజ్ పాల్, మండల అధ్యక్షుడు సాయిల సత్యనారాయణ, మండల ఎస్సిసెల్ అధికార ప్రతినిధి తాళ్లూరి వెంకటేశ్వరరావులు తమ సంఘీభావం తెలిపారు. ఈసందర్భంగా దాసరి శేషు మాట్లాడుతూ... సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యుటీతో పాటు వారు చేస్తున్న పని ఆధారంగా ప్రస్తుతం ఉన్న ధరలు ప్రకారం జీతాలు పెంచాలని, వారు చాలా న్యాయమైన డిమాండ్లు చేస్తున్నారని దానికి ప్రభుత్వం స్పందించకపోవడం దుర్మార్గమన్నారు. తమ హక్కుల కోసం పోరాటం చేస్తున్న వారిపై అక్రమ కేసులు పెట్టడం దుర్మార్గమని అన్నారు. బొబ్బర రాజ్ పాల్, సాయిల సత్యనారాయణలు మాట్లాడుతూ... అంగన్వాడీ వారిని అన్ని పనులకు వాడుకుంటున్న ప్రభుత్వం ఎందుకు వారిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించరని ప్రశ్నించారు. ఈ విధానం సరైన పద్ధతి కాదని అన్నారు. భవిష్యత్తులో అంగన్వాడీ కార్యకర్తలే మీ ప్రభుత్వానికి గుది బండలుగా మారతారని హెచ్చరించారు.




## గిరిజనుల సమస్యలపై వినతిపత్రం ఇవ్వాలని వస్తుంటే అడ్డుకున్న పోలీసులు

**- దారునాయక్ ఆధ్వర్యంలో ర్యాలీగా వస్తున్న గిరిజన నాయకులు**

**- ఐటీడీపీ కార్యాలయం వద్ద అడ్డుకున్న పోలీసులు**



**నెల్లూరు (చైతన్యరథం) :** కొండాయ పాళెం గేట్ వద్ద ఉన్న అంబేద్కర్ కార్యాలయం ఆఫీసు నుండి ర్యాలీగా ఐటిడీపీ కార్యాలయం వద్దకు టీడీపీ రాష్ట్ర గిరిజన విభాగం అధ్యక్షులు దారు నాయక్ ఆధ్వర్యంలో ర్యాలీగా గిరిజన సమస్యలు వినతి పత్రంగా ఇవ్వాలని వస్తుంటే మహిళా పోలీసులు లేకుండా గిరిజన నాయకురాలిని, నాయకులను దౌర్జన్యంగా అడ్డుకున్నారని దారు నాయక్ ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో గిరిజన సంక్షేమ పథకాలలోని అవకతవకలను సవరించా లని వినతి పత్రం ఇవ్వాలని వస్తుంటే ఇలా అడ్డుకోవడం హేయమైన చర్యని ఆయన అన్నారు. గత నాలుగున్నర ఏళ్లుగా రాష్ట్రంలో జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వంలో గిరిజనులపై దాడులు జరుగుతున్నాయని, అలాగే రద్దు చేసిన గిరిజన 16 సంక్షేమ పథకాలను వెంటనే అమలు చేయాలని ఆయన కోరారు. అదేవిధంగా ఎస్టీ బ్యాక్ లాక్ పోస్టులను భర్తీ చేయాలని గిరిజన నిధులు గిరిజనులకి ఖర్చు పెట్టాలని ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు వెంటనే అమలు చేయాలని గిరిజనులపై దాడి చేసిన నిందితులను వెంటనే శిక్షించాలని కోరారు.రాష్ట్ర కార్యదర్శి మొగిలి కల్లయ్య మాట్లాడుతూ.. జగన్ పాదయాత్రలో ఉన్నప్పుడు గిరిజనులకు కరెంటు బిల్ పూర్తిగా కట్టనవసరం లేదని హామీ ఇచ్చి, ఇప్పుడు మోయలేని భారం మోపి ఇబ్బందుల పాలుచేశాడన్నారు. రాష్ట్ర అధికార ప్రతినిధి పీరిగల నవీన్ మాట్లాడుతూ.. గిరిజన మహిళల పై దాడులు జరిగితే పట్టించుకోని ముఖ్యమంత్రి ఉంటే ఎంత లేకపోతే ఎంత అని ఎద్దేవా చేశారు. రాష్ట్ర అధికారపృథినిధి కళావతి మాట్లాడుతూ..గిరిజన హాస్టల్ లోని వసతులు సరిగ్గా లేవని..విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, వసతులు కల్పించాలని కోరారు.రాష్ట్ర కార్యదర్శి మనోహర్ నాయక్ మాట్లాడుతూ జగన్ మోహన్ రెడ్డి గద్దె దిగేదాకా గిరిజనులు పోరాడతారన్నారు. ఈ కార్యక్రమంలో మేదర రవి, తిరుమలశెట్టి శ్రీను, చలపతి, చెన్నకేశవులు, జయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు పేదల సంక్షేమం, రాష్ట్రాభివృద్ధికి ప్రణాళిక రూపొందించిన నాయకుడు

**- జగన్ రెడ్డి ముస్లిం మైనార్టీలను మోసం చేశాడు**

**- గుంతకల్లు మాజీ ఎమ్మెల్యే జితేంద్ర గౌడ్**

**గుంతకల్లు (చైతన్యరథం):** పట్టణం లోని 2వ వార్డు నందు గల పక్కిరప్ప కాలనిలో గుంతకల్లు నియోజకవర్గం ఇంచార్జ్, మాజీ శాసనసభ్యులు శ్రీ ఆర్. జితేంద్ర గౌడ్ బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా పర్యటించి బాబు ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ఇంటింటికి తిరుగుతూ వివరించడం జరిగింది. ఈ సందర్బంగా జితేంద్ర గౌడ్ మాట్లాడుతూ.. గత టీడీపీ హయాంలో బడుగు బలహీన వర్గాలు బాగుండాలనే ఉద్దేశం తో అనేక సంక్షేమ పథకాలు అందించామని, ముస్లిం, మైనార్టీల ఆడపడుచుల వివాహాల కోసం దుల్హన్ పథకం ద్వారా 50వేలు, రంజాన్ తోఫా,ఇమామ్, మౌజ్ లకు వేతనలను అందించమని ఈ వైసీపీ ప్రభుత్వం వచ్చాక నిలిపివేశారని,గత టిడిపి హయాంలో గుంతకల్లు పట్టణం లో ముస్లిం మైనార్టీ విద్యార్థుల కోసం నిర్మించిన ఉర్దూ కళాశాల, వసతి గృహాలు ఈనాటికి ప్రారంభించ లేదని,ఉర్దూ స్కూల్ భవనాల పనులు ప్రారంభించిన ఇప్పటికీ పూర్తి చేయలేదని ముస్లిం మైనార్టీ సోదరులను జగన్ రెడ్డి ప్రభుత్వం మోసం చేసిందని పేర్కొన్నారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రతి రైతుకు 20వేల ఆర్థిక సహాయం, నిరుద్యోగులకు



నిరుద్యోగ భృతి, ఇంటింటికి కొళాయి ద్వారా రక్షిత మంచినీరు, ఉచిత బస్సు ప్రయాణం, ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఇలా పేదల సంక్షేమానికి, రాష్ట్రభివృద్ధికి చంద్రబాబు ప్రత్యేక ప్రణాళికల రూపొందించాడని చంద్రబాబుని ముఖ్యమంత్రి చేసుకోవాలని తెలియజేశారు. వార్డు ప్రజలు మాట్లాడుతూ .. గత టీడీపీ ప్రభుత్వ హయాంలో వృద్ధాప్య పింఛన్ వచ్చేదని ఈ ప్రభుత్వం తొలగించిందని ఆవేదన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ముక్కన్న రామాంజనేయులు,ఆమ్లెట్ మస్తాన్, హనుమంతు,జింకల జగన్నాద్, వన్నూరప్ప,చలపతి, నందిశ్వర్,బండి లక్ష్మిదేవి, అంజలి, నల్లదసారపల్లి గోపాల్,2వ వార్డు, గుంతకల్లు పట్టణం, మండలం టీడీపీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం ఉండాలంటే చంద్రబాబుతోనే సాధ్యం!

**- బాబు ష్యూరిటి - భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమంలో దేవదత్**

**తిరువూరు (చైతన్యరథం):** నియోజకవర్గం విస్సన్నపేట మండలం, చంద్రుపట్ల గ్రామంలో తెలుగుదేశం పార్టీ తిరువూరు నియోజకవర్గ ఇన్చార్జ్ శావల దేవదత్ ఆధ్వర్యంలో 18 వ రోజు “బాబు షూరిటీ – భవిష్యత్తుకు గ్యారంటీ” కార్యక్రమం నిర్వహించటం జరిగినది. గ్రామంలో బీసీ బజారులో వున్న కుటుంబాల దగ్గరకు వెళ్లి భవిష్యత్తు గ్యారెంటీ నమోదు చేసి, చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయితే సంక్షేమ పథకాల ద్వారా బాబు అందజేయబోయే లబ్ధిని వివరంగా ఆ కుటుంబాలకు తెలియజేశారు. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం అభివృద్ధిలో, సంక్షేమం రెండింటిలో ముందుకు వెళ్లాలంటే మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మిని మ్యానిపెస్టోలో ఉన్న సూపర్–6 పథకాలతోనే సాధ్యమన్నారు. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం లో కుటుంబాలు అభివృద్ధి పథంలో ముందగుడు వెయ్యటానికి ఆ పథకాలను ప్రతీ కుటుంబానికి తెలియజేయడం జరిగింది. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఆడబిడ్డ నిది, తల్లికి వందనం ఏడాదికి నాలుగు గ్యాస్ సిలిండర్లు ఉచితం, అన్నదాత



పథకం కింద ప్రతి రైతుకు ఏడాదికి 20 వేల రూపాయల ఆర్థిక సాయం, యువగళం నిధి నెలకు 3000 రూపాయలు ఆర్థిక సాయం, బీసీలకు రక్షణ చట్టం, ఇంటింటికి కుళాయి కనెక్షన్లు, ఐదేళ్లలో పేదల ఆదాయం రెట్టింపు పేదలను సంపన్నులు చేయటమే తెలుగుదేశం పార్టీ ధ్యేయం. చంద్రబాబుతోనే మన రాష్ట్రంలో అధివృధి, సంక్షేమం రెండూ అమలు అవుతాయి, కావున మనం అందరం కలిసి, రాబోయే 150 రోజులు పార్టీ కోసం కష్టపడి చంద్రబాబు నాయుడుని ముఖ్యమంత్రిని చేసుకోవాల్సిన అవసరం వుంది అని ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షలు మట్టా వేణుగోపాల్ , మండల పార్టీ ఉపాధ్యక్షులు వడ్లమూడి శివ రామ కృష్ణ,ఐటీడీపీ పెద్దగమళ్ళ హనుమంతరావు, టీడీపీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## బాబుతోనే ఆంధ్ర రాష్ట్రం బాగు.. కాలవ



**రాయదుర్గం (చైతన్యరథం) :** మండలంలో మేచ్చిరి గ్రామ పరిధిలో మంగళవారం నందు టీడీపీ పోలిట్ బ్యూరో సభ్యులు, అనంతపురం టీడీపీ పార్లమెంట్ అధ్యక్షులు కాలవ శ్రీనివాసులు బాబు షూరిటీ – భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. బాబు వస్తానే... ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం బాగుపడుతుంది. బాబు ప్రకటించిన 6 వరాలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో డీ హిరేహాల్ మండల కన్వీనర్ హనుమంత రెడ్డి, రాయదుర్గం మండల కన్వీనర్ హనుమంతు మరియు టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నిడిగల్లు గ్రామం వేదికగా

# ఫ్యాక్షన్ ప్రాంతాలకు మంచి సందేశం ఇద్దాం

- మనం చేస్తున్న మంచి ప్రయత్నాన్ని నలుగురికి తెలిసేలా చేద్దాం
- పార్టీ శ్రేణులకు, కలిసి వచ్చే వారికి పరిటాల శ్రీరామ్ పిలుపు
- ఈనెల 23న నిడిగల్లు గ్రామానికి రానున్న ఎంపీ రామ్మోహన్ నాయుడు

**ధర్మవరం (చైతన్యరథం):** ధర్మవరం నియోజకవర్గంలోని తాడిమర్రి మండలం నిడిగల్లు గ్రామం వేదికగా జరగబోయే కార్యక్రమం ద్వారా ఫ్యాక్షన్ ప్రాంతాలకు మంచి సందేశాన్ని ఇద్దామని ధర్మవరం నియోజకవర్గ ఇన్చార్జ్ పరిటాల శ్రీరామ్ పిలుపునిచ్చారు. వర్గ కక్షలు రాజకీయ గొడవలతో చెట్లు నరికే విష సంస్కృతికి ముగింపు పలకాలన్న ఉద్దేశంతో పరిటాల రవీంద్ర మెమోరియల్ ట్రస్టు ద్వారా మొక్కల పంపకాన్ని పరిటాల శ్రీరామ్ చేపట్టారు. ఇప్పటికే తాడిమర్రి మండలంలో విస్తృతంగా ఈ కార్యక్రమం జరుగుతోంది. అయితే ఈనెల 23న ఈకార్యక్రమానికి ఎంపీ రామ్మోహన్ నాయుడు హాజరు కానున్నారు. గ్రామంలో పెద్ద ఎత్తున ఈ కార్యక్రమాన్ని నిర్వహించాలని టిడిపి శ్రేణులు భావించాయి. గ్రామానికి మొత్తం పంచేందుకు తీసుకువచ్చిన మొక్కలను పరిటాల శ్రీరామ్ తో పాటు టిడిపి నాయకులు పరిశీలించారు. ఎక్కడెక్కడ ఏ ఏ కార్యక్రమాలు చేయాలన్నది చర్చించారు. ఈనెల 23న ఎంపీ రామ్మోహన్ నాయుడు వస్తున్న నేపథ్యంలో తగిన విధంగా ఏర్పాటు చేయాలని శ్రీరామ్ సూచించారు. కార్యక్రమంలో పాల్గొనే ప్రతి ఒక్కరికి భోజన సౌకర్యం ఉండాలని ఆయన ఆదేశించారు. ఈ సందర్భంగా పరిటాల శ్రీరామ్ మాట్లాడుతూ రాజకీయాలకు అతీతంగా ప్రజల్లో మార్పు కోసం తాము మొక్కలు పెంపకాన్ని చేపట్టినట్లు తెలిపారు. ఇప్పటికే ఈ కార్యక్రమం పై



ప్రజల్లో పెద్ద ఎత్తున చర్చ జరుగుతోందన్నారు. మిగిలిన ప్రాంతాల్లో కూడా ఇలాంటి కార్యక్రమాలు చేపట్టాలన్న ఆలోచన అందరికీ వస్తోందన్నారు. ఎంపీ రామ్మోహన్ నాయుడు కూడా ఇంత మంచి కార్యక్రమంలో పాల్గొనాలన్న ఉద్దేశంతో నిడిగల్లు గ్రామానికి వస్తున్నట్లు చెప్పారు. రైతులు ఎన్నో వ్యయ ప్రయాసలకోర్చి ఉద్యాన పంటలు సాగు చేస్తారని.. కానీ రాజకీయ కక్షలు కారణంగా వాటిని నరికి వేయడం అన్నది దుర్మార్గమైన చర్య అని శ్రీరామ్ అన్నారు. తాడిమర్రి మండలంలో ఇలాంటి పనులు జరగడం తనను బాధించిందన్నారు. అందుకే ప్రజల్లో మార్పు తెచ్చే విధంగా ఒక్క మండలంలోని 10వేల మొక్కలు పంచుతున్నట్లు అయిన వివరించారు. 23న జరిగే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## జగన్ మొద్దు నిద్ర విడవడానికి 50 నెలలు సమయం పట్టింది

- టీడీపీ నేత దేవినేని ఉమామహేశ్వరరావు

**విజయవాడ (చైతన్యరథం):** కృష్ణా జలాల పంపిణీ అంశంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందని టీడీపీ నేత దేవినేని ఉమ విమర్శలు గుప్పించారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. జగన్ కేసులు వాదించడానికి వందల కోట్లు లాయర్లకి ఇస్తున్న జగన్ కృష్ణా జలాలపై కోర్టుకి వెళ్ల లేకపోతున్నారన్నారు. ప్రభుత్వం కరువు మండలలుగా ప్రకటించిన ప్రాంతాల్లో తీసుకొన్న చర్యలు ఏంటి అని ప్రశ్నించారు. చంద్రబాబును తిట్టడానికి తప్ప ఇరిగేషన్ మంత్రి శాఖాపరమైన అంశాలపై మాట్లాడం లేదన్నారు. షెడ్యూల్ 9, 10 ప్రకారం రాష్ట్రానికి లక్ష కోట్లు రావాలన్నారు. జగన్ మొద్దు నిద్ర విడవడానికి 50 నెలలు సమయం పట్టిందని వ్యాఖ్యలు చేశారు. తెలివి తక్కువ, చేత కాని, చేయలేని ముఖ్యమంత్రిని ఇప్పటి వరకు చూడలేదు.. భవిష్యత్‌లో చూడమన్నారు. పోలవరం డ్యాంని జగన్ బ్యారేజ్ చేశారని దేవినేని ఉమా ఆగ్రహం వ్యక్తం చేశారు.



## భవిష్యత్తు గ్యారెంటీ విజయవంతంతో వైసీపీ నేతల్లో వణుకు

- ప్రజల్ని తప్పుదోవ పట్టించేందుకే తప్పుడు కుట్రలు, ప్రకటనలు
- గడపగడపకూ అంటూ జగన్ రెడ్డి ముఠా ఇళ్లకు వెళ్తే.. ప్రజలు చీపుర్లతో చీత్కరిస్తుంటే....
- భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంతో ప్రజల్లోకి వెళ్తున్న టీడీపీ నేతలకు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు
- మన్నవ మోహనకృష్ణ వ్యాఖ్యలు



చంద్రబాబుకు సాధారణ బెయిల్ రావడంతో గుంటూరులో మన్నవ మోహనకృష్ణ ఆధ్వర్యంలో సంబరాలు నిర్వహిస్తున్న టీడీపీ కార్యకర్తలు, తెలుగుయువత నేతలు

**గుంటూరు (చైతన్యరథం):** టీడీపీ చేపట్టిన భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమానికి ప్రజల నుంచి వస్తున్న స్పందన చూసిన వైసీపీ నేతలు తమ భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారుతోందనే భయంతో నిద్రలేని రాత్రులు గడుపుతున్నారని, వైసీపీ ప్రభుత్వ అసత్య ఆరోపణలను తిప్పికొడుతూ న్యాయస్థానం తీర్పులివ్వడం, ఓటర్ లిస్టు అక్రమాలపై టీడీపీ నేతలు ఢిల్లీలోని సీఈసీకి ఫిర్యాదు చేయడం, కరువు, రోడ్ల దుస్థితి వంటి ప్రజా సమస్యలపై నిలదీస్తుండడంతో.. మతిచలించి వైసీపీ నేతలు మీడియా ముందుకు వచ్చి పిచ్చి పిచ్చిగా మాట్లాడుతున్నారని టీడీపీ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి, గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ నేత మన్నవ మోహనకృష్ణ మండిపడ్డారు. చంద్రబాబునాయుడు బెయిల్ ఆర్డర్‌లో జగన్‌రెడ్డి ప్రభుత్వాన్ని కొట్టిన చెంపదెబ్బలకు ఫ్యాన్ రెక్కలు ఇరిగి ఉక్కపోతతో వైసీపీ విలవిలలాడుతోందన్నారు. చంద్రబాబు బెయిల్‌ను జీర్ణించుకోలేకే సజ్జల రామకృష్ణా రెడ్డి కడుపు మంటతో ప్రెస్ మీట్ పెట్టి అసంబద్ధమైన వ్యాఖ్యలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు గుంటూరులో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... ప్రజల డేటాను దొంగలించిన దొంగలే నేడు దొంగ దొంగ అని అరవడం విడ్డూరంగా ఉందన్నారు.

రాష్ట్ర వ్యాప్తంగా 2.60 లక్షల మంది వాలెంటీర్లతో గడపగడపకు వెళ్లి వ్యక్తిగత సమాచారాన్ని సేకరించి వైసీపీ బ్లాక్ మెయిల్ చేస్తుందన్నారు. ఒకే డోర్ నెంబర్‌తో పదుల సంఖ్యలో దొంగ ఓట్లు నమోదు చేసుకుంటున్న నీచమైన చరిత్ర జగన్ రెడ్డిదేనన్నారు. దొంగ ఓట్లలో జగన్ రెడ్డి పీహెచ్ డీ సాధించారని, తిరుపతి, కుప్పం, స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలిచిన జగన్‌రెడ్డి... రానున్న సార్వత్రిక ఎన్నికల్లోను ఇదే పద్ధతిని అవలంభించాలని ప్రయత్నిస్తున్నారని అన్నారు. గడపగడపకూ అంటూ జగన్‌రెడ్డి ముఠా ఇళ్లకు వెళ్తే.. ప్రజలు చీపుర్లతో చీత్కరిస్తుంటే.... భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంతో ప్రజల్లోకి వెళ్తున్న టీడీపీ నేతలకు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని మోహనకృష్ణ పేర్కొన్నారు. నాలుగున్నరేళ్లుగా జగన్‌రెడ్డి పాలనలో పడుతున్న అవస్థల్ని ప్రజలు పూసగుచ్చి వివరిస్తున్నారని ఈ కార్యక్రమాన్ని అడ్డుకునేందుకే డేటా చౌర్యం అంటూ వైసీపీ నేతలు దుష్ప్రచారానికి తెరలేపడం దుర్మార్గమన్నారు. డేటా చోరీ చేస్తున్నది వైసీపీ నాయకులేనని, వాలంటీర్ల ద్వారా ఫీల్డ్ ఆపరేటింగ్ ఏజెన్సీని పెట్టి కుటుంబ వివరాలు, వారి ఆర్థిక మూలా లు, ఇతర వివరాలన్నీ సేకరించడం వాస్తవం కాదా అని మన్నవ మోహనకృష్ణ ప్రశ్నించారు.

## కృష్ణా జలాల పునఃపంపిణీ ఆంధ్ర ప్రదేశ్ రైతులకు శరాఘాతం

- విజయవాడలో సి.పి.ఐ నిర్వహించిన నిరసన దీక్షలో వెల్లడించిన "ఆళ్ళ"

**విజయవాడ (చైతన్యరథం):** కేంద్ర గజెట్‌తో రెండు తెలుగు రాష్ట్రాలకు కృష్ణ జలాల పునఃపంపిణీ చేయాలని నిర్ణయించడం ఆంధ్రప్రదేశ్ రైతులకు తీరని అన్యాయం అని సాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు ఆళ్ళ వెంకట గోపాల కృష్ణారావు అన్నారు. విజయవాడ ధర్నా చౌక్‌లో భారత కమ్యూనిస్టు పార్టీ, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో కృష్ణా జలాల పునఃపంపిణీ, కేంద్ర ప్రభుత్వం గజెట్ నోటిఫికేషన్‌లపై 30 గంటల నిరసన దీక్షలో సాగునీటి సంఘాల రాష్ట్ర ప్రతినిధిగా పాల్గొన్న ఆళ్ళ వెంకట గోపాల కృష్ణారావు మాట్లాడుతూ... 2020 అక్టోబర్ లో జరిగిన రెండవ అపెక్స్ కౌన్సిల్ సమావేశంలో రెండు తెలుగు రాష్ట్రాలకు కృష్ణా జలాలను పునః పంపిణీ చేయాలని కేంద్ర జలశక్తి శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షేకావత్ ను తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ కోరగా.. దీనిమీద జగన్మోహన్ రెడ్డి కనీసం అభ్యంతరం చెప్పకపోవడంతో పాటు పల్లెత్తు మాటైనా అనకపోవడంతో నేడు కేంద్ర ప్రభుత్వం కృష్ణా జలాల పునఃపంపిణీకి తెలంగాణకు అనుకూలంగా ఆదేశాలు ఇవ్వటానికి ప్రధాన కారణం అయిందని, ఇటువంటి అసమర్ధ చర్యలతో జగన్మోహన్ రెడ్డి రైతు ద్రోహిగా మారారన్నారు. తాజాగా కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన గజెట్ వలన శ్రీశైలం ఎగుబాగాన తెలంగాణ ప్రభుత్వం సిడబ్ల్యూసి, అపెక్స్ కౌన్సిల్,కే.ఆర్.ఎం.బి నుండి ఏ విధమైన




అనుమతులు తీసుకోకుండా 105 టీఎంసీలతో పాత ప్రాజెక్టులు విస్తరణ, 150 టిఎంసి లతో పాలమూరు-రంగారెడ్డి, దిండి తదితర కొత్త ప్రాజెక్టులతో కలిపి మొత్తం 255 టీఎంసీలతో నిర్మాణాలు పూర్తి చేసుకుంటే శ్రీశైలం దిగు భాగాన అన్ని రకాల నికర కేటాయింపులు ఉన్న నాగార్జునసాగర్ కుడి ఎడమ కాలువల కింద ఉన్న 15 లక్షల ఎకరాలు, కృష్ణా డెల్టా కింద ఉన్న 13 లక్షల ఎకరాలు , ఎస్.ఆర్.బీ.సి క్రింద ఉన్న 2 లక్షల ఎకరాలు మొత్తం 30 లక్షల ఎకరాలకు చుక్క నీరు అందకుండా శాశ్వతంగా బీడుగా మారిపోయే అవకాశం ఉందని తీవ్రమైన ఆందోళన వ్యక్తం చేస్తూ.. దీనికి ప్రధాన కారణం జగన్మోహన్ రెడ్డి అసమర్ధ వైఖరే అన్నారు. రాష్ట్రానికి జరుగుతున్న అన్యాయంపై అన్ని రాజకీయ పక్షాలు, రైతు సంఘాలు, ప్రజా సంఘాలు, కర్నూలు నుంచి కృష్ణా వరకు ఉన్న తొమ్మిది ఉమ్మడి జిల్లాల కృష్ణా పరివాహక ప్రాంత రైతుల్లో చైతన్యం తెచ్చి పెద్ద ఎత్తున ఆందోళన చేయాల్సిన అవసరం ఉందన్నారు.

## ఎమ్మెల్యే అసమర్ధత వల్లే నియోజకవర్గంలో రోడ్లన్నీ అధ్వాన్నం

- యల్లమిల్లి గండేపల్లి సింగరంపాలెం రోడ్డులో 4కిలోమీటర్ల పాదయాత్ర చేసి నిరసన తెలియజేసిన జ్యోతుల నెహ్రూ
- జగన్ పాలనలో ఆంధ్రప్రదేశ్ గుంతల ఆంధ్రప్రదేశ్ గా మారింది

**గండేపల్లి (చైతన్యరథం) :** జగన్ పాలనలో నియోజవర్గ ఎమ్మెల్యేల అసమర్ధత వల్లే రోడ్లన్నీ అద్వానంగా ఉన్నాయని.. ఆంధ్రప్రదేశ్ గుంతలప్రదేశ్ గా మారిందని రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీ ఆద్వర్యంలో జ్యోతుల నెహ్రూ, ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా జనసేన సంయుక్త కార్యదర్శి సూరంపాలెం బాలు జనసేన, టిడిపి నాయకులకు తో కలిసి గండేపల్లి మండలం యల్లమిల్లి అడ్డరోడ్డు వద్ద నుండి గండేపల్లి శివారు సింగరంపాలెం రోడ్డు వరకు నాలుగు కిలోమీటర్ల పాద యాత్ర చేసిఅధ్వానంగా ఉన్న రోడ్లు పరిస్థితిపై నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా నెహ్రూ రాష్ట్రంలో అధ్వానంగా ఉన్న రోడ్లపై టీడీపీ, జనసేన సంయుక్తంగా నిర్వహిస్తున్న గుంతల ఆంధ్రప్రదేశ్ కు దారి ఇది కార్యక్రమంలో భాగంగా మూడోరోజు గండేపల్లి మండలంలో నిర్వహించామని పెద్దాపురం మండలం గండేపల్లి మండలం కోరుకొండ, గోకవరం మండలాలకు అతి ముఖ్యమైన లింకు రోడ్డుగా ఉన్న ఈ రోడ్డు అద్వాన్న పరిస్థితిలో ఉందని దీనిని వెంటనే మరమ్మతులు చేసి ప్రజల ను ప్రమాదాల నుండి కాపాడాలని కోరుతూ ఈ కార్యక్రమం చేపట్టామని ఈ అసమర్ధ ఎమ్మెల్యే వల్లే ఈరోజు నియోజకవర్గంలో రోడ్లన్నీ అధ్వానంగా ఉన్నాయని ఎన్నికల ముందు ఐదు కోట్ల రూపాయలు



కేటాయించి నియోజకవర్గం లోని రోడ్లన్నీ గుంతలు ,గొయ్యిలు పుట్చాలని కోరారు. అదే విధంగా ఈ రాష్ట్రంలో 1200 కోట్ల రూపాయలు ఈ ముఖ్యమంత్రి కేటాయిస్తే రాష్ట్రం రోడ్లన్నీ తాత్కాలిక మరమ్మతులు చేయవచ్చని అన్నారు. ప్రతి మంగళవారం నువ్వు తీసుకువచ్చే రిజర్వ్ బ్యాంక్ అప్పులో 1200 కోట్ల రూపాయల కేటాయిస్తే రాష్ట్రం రోడ్లన్నీ తాత్కాలిక రిపేర్లు పూర్తవుతాయని ఎన్నికల ముందు ఈ కార్యక్రమం తీసుకుని మీరు ఓట్లు కోసం రావాలని, ఎన్నికల ప్రచారం రావాలని డిమాండ్ చేసిన జ్యోతుల నెహ్రూ లేదంటే రేపు రాబోయే జనసేన, టిడిపి సంకీర్ణ ప్రభుత్వంలో రోడ్లన్నీ పూర్తి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ వి ఎస్ అప్పలరాజు, పోతుల మోహనరావు, కోర్పు సాయి తేజ, అడబాల భాస్కరరావు, బొల్లం రెడ్డి రామకృష్ణ, పాలకుర్తి ఆదినారాయణ, వెలమాటి కాశి, య ర్రంశెట్టి బాబ్జి, షీలామంతుల వీరబాబు, దిడ్డి శ్రీను కాటేపల్లి భద్రరావు, తదితరులు పాల్గొన్నారు.

# కోర్టు తీర్పుతోనైనా జగన్‌రెడ్డి బుద్ధి తెచ్చుకోవాలి



- అక్రమ కేసులు చంద్రబాబు ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీయలేవు
- టీడీపీ అధినేతకు రెగ్యులర్ బెయిల్ రావడంపై కువైట్ లోని ఎన్ఆర్ఐ టీడీపీ నేతల సంబరాలు
- చంద్రబాబుకు చిత్రపటానికి తెలుగు ఎన్ఆర్ఐల పాలాభిషేకం

**గల్ఫ్ (చైతన్యరథం):** అక్రమ కేసులతో టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడి ఆత్మస్థైర్యాన్ని జగన్‌రెడ్డి దెబ్బతీయలేరని కువైట్ పర్యావియ కోఆర్డినేటర్ కొల్లపనేని రమేష్ వ్యాఖ్యానించారు. స్కిల్ డెవలప్ మెంట్ కేసులో చంద్రబాబునాయుడుకి హైకోర్టు రెగ్యులర్ బెయిల్ మంజూరు చేయటంపై కువైట్ లోని ఎన్ఆర్ఐ టీడీపీ నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేస్తూ చంద్రబాబు నాయుడు చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సంధర్భంగా నేతలు మాట్లాడుతూ..... చంద్రబాబుకు రెగ్యులర్ బెయిల్ రావడం సంతోషకరంగా ఉందని, న్యాయస్థానాలపై పూర్తి నమ్మకంతోనే ఇన్ని రోజులు అక్రమ కేసులపై పోరాటం చేశామన్నారు. తప్పుడు కేసులు న్యాయాస్థానాల ముందు నిలబడవని జగన్‌రెడ్డి ప్రభుత్వం ఇప్పటికైనా తెలుసుకోవాలన్నారు. జగన్ రెడ్డి అక్రమ కేసులు చంద్రబాబునాయుడి ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీయలేవని, సంబంధం లేని ప్రతిదానికీ చంద్రబాబును బాధ్యుడిని చేయాలని వైసీపీ ప్రభుత్వం చూస్తుందని, ఈ కేసులో ఆయన పాత్రపై కనీసం ప్రాథమిక ఆధారాలు కూడా లేవని కోర్టు స్పష్టం చేసిందన్నారు.

చంద్రబాబుని అక్రమంగా అరెస్ట్ చేసి ఇన్ని రోజులు గడచినా ఏ ఒక్క ఆధారమూ చూపలేకపోయారని, కోర్టు తీర్పుతోనైనా జగన్‌రెడ్డి బుద్ధి తెచ్చుకోవాలన్నారు. వైసీపీ అరాచక పాలన పట్ల ప్రజలు విసుగు చెందారని, వచ్చే ఎన్నికల్లో వైసీపీని చిత్తు చిత్తుగా ఓడించి చంద్రబాబునాయుడుని ముఖ్యమంత్రిని చేసేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో బిసి అధ్యక్షులు శంకర్‌యాదవ్, పర్యావియ కారునిర్వక సభ్యుడు మల్లి శెట్టి రవి, పతకమూరు శ్రీరాములు, రెడ్డియ్య నాయుడు, మల్లికార్జున నాయుడు, రెడ్డయ్య, నర్సారెడ్డి, టిడిపి కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## ఎప్పటికైనా సత్యమే గెలుస్తుంది

# చంద్రబాబు విషయంలో మరోసారి నిజమైంది

- హైకోర్టు తీర్పు ప్రభుత్వానికి చెంపపెట్టులాంటింది
- ఎన్ఆర్ఐ టీడీపీ గల్ఫ్ అధ్యక్షుడు రావి రాధాకృష్ణ



**గల్ఫ్ (చైతన్యరథం) :** చేయని తప్పుకు 53 రోజులు అన్యాయంగా, అక్రమంగా చంద్రబాబుని జైలులో నిర్బంధించినందుకు ఏ వ్యవస్థ బాధ్యత వహిస్తుందో చెప్పాలని ఎన్ఆర్ఐ టీడీపీ గల్ఫ్ అధ్యక్షుడు రావి రాధకృష్ణ డిమాండ్ చేశారు. తప్పుడు కేసులు న్యామస్థానాల్లో నిలబడవనే విషయాన్ని జగన్‌రెడ్డి ప్రభుత్వం తెలుసుకోవాలి సూచించారు. స్కిల్ డెవలప్మెంట్ కేసులో చంద్రబాబుకు హైకోర్టు సాధారణ బెయిల్ మంజూరు చేయడాన్ని రావి రాధకృష్ణ హర్షం వ్యక్తం చేస్తూ... తెలుగు ఎన్ఆర్ఐ టీడీపీ నేతలతో కలిసి సంబరాలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... చంద్రబాబుపై అవినీతి ఆరోపణలు చేస్తూ వైసిపి నాయకుల అవతారం ఎత్తి విజయవాడ, హైదరాబాద్, ఢిల్లీలలో ప్రెస్‌మీట్లు పెట్టి కాకి లెక్కలు, కట్టు కథలు చెబుతూ... ఎప్పటికైనా సత్యమే గెలుస్తుందని, చంద్రబాబు విషయంలో మరోసారి ఇది నిజమైందన్నారు. హైకోర్టు తీర్పు ప్రభుత్వానికి చెంపపెట్టులాంటిదన్నారు.

స్కిల్ కేసులో మొదటి నుంచి ప్రభుత్వం కోర్టులను తప్పుదారి పట్టించిందని, ఒకసారి రూ,3000 కోట్లు అవినీతి జరిగింది. తర్వాత రూ.371 కోట్లని, చివరకు రూ.241 కోట్ల మేర అవినీతి జరిగిందంటూ నోటికి వచ్చిన ఆరోపణలు చేశారు. చంద్రబాబు ప్రధాన నిందితుడని ఆరోపణలు చేసి అందుకు తగిన ఆధారాలు సీఐడి చూపలేకపోయినందుకు ప్రభుత్వం వెంటనే చంద్రబాబుకు క్షమాపణ చెప్పాలన్నారు. న్యాయస్థానం తీర్పు ధర్మానికి అనుకూలంగా వచ్చిందని ఇప్పటికైనా ప్రభుత్వం గ్రహించాలి. తప్పుడు కేసులు..అక్రమ అరెస్టులతో చంద్రబాబుని, ఇతర టీడీపీ నేతల్ని ఏరకంగా జగన్‌రెడ్డి ఇబ్బంది పెడుతున్నాడో ప్రజలు గమనించాలి.

భవిష్యత్‌లో జగన్‌రెడ్డి.. వైసీపీ నేతలు ఇప్పుడు చేస్తున్నదానికి రెండింతలు అనుభవిస్తారు. తెలుగుదేశం అధికారంలోకి వచ్చాక జగన్ రెడ్డి నిర్ణయాలు.. అతని పాలనాపరమైన లోపాలపై కచ్చితంగా న్యాయవి చారణ జరిపించి తగిన విధంగా శిక్షిస్తుందని రావి రాధాకృష్ణ స్పష్టం చేశారు.

# చెప్పిన పథకాలన్నీ ఇస్తాం.. ఇది చంద్రబాబు ఇచ్చిన గ్యారెంటీ

- టీడీపీ, జనసేన ప్రభుత్వంతోనే సంక్షేమ అభివృద్ధి సాధ్యం
- మరోసారి వైసీపీ ప్రభుత్వానికి అవకాశం ఇవ్వబోమని ప్రజలే అంటున్నారు
- భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమంలో పరిటాల సునీత వ్యాఖ్యలు



**రాప్తాడు (చైతన్యరథం):** టీడీపీ, జనసేన సంయుక్తంగా ఇస్తున్న హామీలన్నీ కచ్చితంగా నెరవేరుస్తామని ఇది చంద్రబాబు ఇచ్చిన గ్యారెంటీ అని మాజీ మంత్రి పరిటాల సునీత అన్నారు. రాప్తాడు నియోజకవర్గం, అనంతపురం రూరల్ మండలం పాపంపేట పంచాయతీలో బాబు ష్యూరిటీ - భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. టిడిపి జనసేన నాయకులు సంయుక్తంగా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఉదయం పాపంపేట పరిధిలోని గణేష్ నగర్, ఆంజనేయస్వామి దేవస్థానం, మధ్యాహ్నం రామాలయం, వీర బ్రహ్మేంద్రస్వామి దేవాలయం పరిసర ప్రాంతాలలో ఇంటింటికి వెళ్లి టిడిపి జనసేన సంయుక్తంగా తీసుకొచ్చిన మేనిఫెస్టో కరపత్రాన్ని పంపిణీ చేశారు. అందులోని పథకాలను వివరిస్తూ ముందుకు సాగారు. తాము ఇప్పుడు చెబుతున్న ప్రతి హామీని ప్రతి ఇంటికి ఖచ్చితంగా అందిస్తామ న్నారు. ముఖ్యంగా మహిళలు మెచ్చే విధంగా ప్రతినెల 15వందల రూపాయలు ఆర్థిక సాయం, మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు, ఆర్టీసీలో ఉచిత ప్రయాణం, ఇంట్లో ఎంతమంది పిల్లలు ఉన్నా అందరికీ అమ్మకు వందనం కార్యక్రమం పేరుతో 15వేల ఆర్థిక సాయం చేస్తామన్నారు. నిరుద్యోగ యువతకు అధికారంలోకి వచ్చిన వెంటనే ఉద్యోగాలు కల్పన. అప్పటివరకు నిరుద్యోగ భృతి కల్పిస్తున్నట్లు వివరించారు. రైతులకు కూడా ప్రతి ఏటా 20 వేల రూపాయల పెట్టుబడి సాయం అందిస్తామని చెప్పారు. ఈ సందర్భంగా కాలనీ వాసులతో మాట్లాడుతున్న సమయంలో స్థానికంగా ఉన్న సమస్యలను పరిటాల సునీత దృష్టికి తీసుకెళ్లారు. ముఖ్యంగా తాగునీరు, రోడ్లు వంటి అంశాల గురించి సునీతతో చర్చించారు. అనంతపురం సమీపంలోని కాలనీలు కావడంతో రోజురోజుకి జనాభా పెరుగుతోందని ఇక్కడ అవసరాలు కూడా ఎక్కువగా ఉన్నాయని అందుకు తగిన విధంగా ఇక్కడ అభివృద్ధి కార్యక్రమాలు జరగడంలేదని అన్నారు. ప్రజలకు అది చేస్తాం.. ఇది చేస్తామని మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన ప్రకాష్ రెడ్డి ఎమ్మెల్యే అయ్యాక సంపాదన తప్ప మరో దాని మీద ధ్యాస లేదని విమర్శలు చేశారు. ప్రజలు ఎన్ని ఇబ్బందులు పడుతున్నా.. వారికి మాత్రం పట్టడం లేదన్నారు. ఎమ్మెల్యే సోదరులకు నిత్యం ఆస్తులు పెంచుకునే దాని మీద ఉన్న శ్రద్ధ ప్రజా సమస్యల మీద లేదని విమర్శలు చేశారు. ఇలాంటి ప్రభుత్వానికి మరోసారి ఓటు వేయబోమని ప్రజలే స్వచ్ఛందంగా చెబుతున్నారని సునీత అన్నారు..

# నిజం గెలిచింది...న్యాయం గెలిచింది

- నియోజకవర్గ తెలుగు మహిళా అధ్యక్షురాలు బండే కనకదుర్గ



**అవనిగడ్డ (చైతన్యరథం):** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు పై రాష్ట్ర ముఖ్య మంత్రి జగన్ అక్రమ కేసులు పెట్టి జైలుకు పంపిన విషయంలో నిజమే గెలిచిందని, న్యాయమే గెలిచిందని తెలుగు మహిళా అవనిగడ్డ నియోజకవర్గ అధ్యక్షురాలు బండే కనకదుర్గ అన్నారు. స్కిల్ డెవలప్మెంట్ కేసులో తమ నాయకుడు చంద్రబాబుకు బెయిల్ రావడంతో అవనిగడ్డ రాజీవ్ గాంధీ చౌక్‌లో చంద్రబాబు చిత్రపటానికి తెలుగు మహిళలు పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ న్యాయ వ్యవస్థపై ప్రజలకు మరింత నమ్మకం పెరిగిందని అన్నారు. చంద్రబాబుకు బెయిల్ రావడం హర్షించదగ్గ విషయ మని, లక్షలాదిమంది ఆశలు ఫలించాయని అన్నారు. సుప్రీంకోర్టు లో పెండింగ్ లో ఉన్న క్వాష్ పిటిషన్ లో కూడా తీర్పు ఇదేవిధంగా రావాలని కోరుకుంటున్నామని తెలిపారు. నవంబర్ 29 నుండి చంద్రబాబు ఎటువంటి ఆంక్షలు లేకుండా ప్రజాక్షేత్రంలోకి రానున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మోపిదేవి ఎంపీపీ రావి దుర్గావాణి, చల్లపల్లి ఎంపీపీ కోట విజయ రాధిక, తెలుగుదేశం మహిళా జిల్లా కార్యనిర్వహణ కార్యదర్శి దివి యుగంధరి, మాజీ ఎంపీపీ మోర్ల జయలక్ష్మి, బోలెం నాగమణి, పోతుమర్తి నాగమణి,కనగాల రాధ, కొల్లూరి షాలిని, జిల్లా అధికార ప్రతినిధి కొల్లూరి వెంకటేశ్వరరావు, అవనిగడ్డ మండల అధ్యక్షులు యాసం చిట్టిబాబు, కోడూరు మండల అధ్యక్షులు బండే శ్రీనివాసరావు, నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు మద్దూరి కాంతారావు, మండలి రామమోహనరావు, బచ్చు రఘునాథ్, మేడికొండ విజయ్, లుక్కా పిచ్చి య్య, బర్మా శ్రీను, దాసినేని శ్రీనివాసరావు, గుగ్గిలం శ్యాం కుమార్, బడే సుబ్బారావు, ఎలవర్తి చిన్న, విశ్వనాధుని మురళి, కొట్టే విజయ్, మెగావతు గోపి, తదితరులు పాల్గొన్నారు.

# విశాఖలో జరిగిన ప్రమాదానికి నష్ట పరిహారం చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన వర్మ



**పిఠాపురం (చైతన్యరథం) :** విశాఖపట్నంలో జరిగిన ఫైర్ ఆక్సిడెంట్ మత్స్యకారులు జరిగిన నష్టం సుమారు దగ్గర 80 కోట్ల రూపాయలు, ఆ నష్టానికి మనమందరం చింతించవలసిన బాధ్యత ఉంది. ప్రభుత్వం 80% నష్టపరిహారం ఇస్తా అంటున్నారు, నూటికి నూరు శాతం నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేస్తూ విశాఖపట్నం మత్స్యాకార సోదరులకు పిఠాపురం నియోజకవర్గ మత్స్యకారులందరూ వారితో పాటుగా మాజీ ఎమ్మెల్యే వర్మ సంఘీభావం తెలియజేసారు. ప్రపంచ మత్స్యకారుల దినోత్సవ సందర్భంగా వర్మ పిఠాపురం నియోజకవర్గ కొత్తపల్లి మండల ఉప్పాడ, అమీనాబాద్, కోనపాపేట, మూలపేట, పొన్నాడ మత్స్యకారులందరికీ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మత్స్యకారుల నాయకులతో హార్బర్ వద్ద సమావేశం అయ్యారు. వర్మ మాట్లాడుతూ.. ఉప్పాడ హార్బర్ లో 1100 బోట్లు ల్యాండ్ అయి ఉంటాయి. రాబోయే రోజుల్లో భద్రత చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ, ఇక్కడ ఫైర్ ఇంజన్ ఒకటి హార్బర్లో భద్రతా నిమిత్తం ఇక్కడే ఉంచాలని చెప్పి తెలుగుదేశం పార్టీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తుంది. మీరు పెట్టని పరిస్థితుల్లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఇక్కడ ఫైర్ ఇంజన్ వెహికల్ పెట్టి ఇక్కడ ఏ విధమైన అగ్ని ప్రమాదాలు జరగకుండా చర్యలు భద్రతాపరంగా తీసుకోవడం జరుగుతుందని చెప్పి తెలియజేస్తున్నాం.

ఇవాళ సీఎం జగన్ రెడ్డి మత్స్యకార దినోత్సవం చేయడం విడ్డురంగా ఉంది, మత్స్యకారులను ఆశర్యపరిచేలా ఉంది, ఏ విధంగా చేస్తున్నారు అసలు ఈ ప్రభుత్వానికి సిగ్గుందా అని నేను అడుగుతా ఉన్నాను. మత్స్యకార దినోత్సవ సందర్భంగా ఏ మత్స్యకార కైనా ఈ వైసీపీ ప్రభుత్వం అధికారంలో వచ్చాక ఒక వల గానీ, ఒక అయిల్ ఇంజన్ గాని, సేఫ్టీ ఎక్కువ మెంట్ గానీ, ఒక బోటు గాని, ఈ నాలుగున్నారేళ్లలో ఇచ్చింది అని చెప్పి ప్రస్నించడం జరిగింది.

ఇక్కడ హార్బర్ లో మొగ రఫ్ గా ఉండడం, సరైన సౌకర్యాలు లేకుండానే వైసీపీ ప్రభుత్వం మొగ ప్రారంభించారు. ఇది రఫ్ గా ఉండడం వల్ల సుమారు మూడు, నాలుగు బోట్లు ప్రమాదాలకు గురై తునా తునకలవడం, 10 నుండి 12 వరకూ వలలు పోవడం లక్షల రూపాయలు నష్టం రావడం కూడా జరిగింది. సుమారు 4 కోట్ల రూపాయల నష్టం మత్స్యకారులకు జరిగింది. వీరందరికీ నూటికి నూరు శాతం నష్టపరిహారం ఇవ్వాలి పగిలిపోయిన బోట్లకు కొత్త బొట్లు అందించాలని ఈ సందర్భంగా తెలియజేసారు. ఈ కార్యక్రమంలో మత్స్యకార నాయకులు పాల్గొన్నారు.

# బీసీల భవిష్యత్తు బాగుండాలంటే జగన్‌ని గద్దె దించాల్సిందే!

- నాలుగున్నరేళ్ల నరకానికి స్వస్తి పలికి ప్రజాపాలనను ఏర్పాటు చేసుకుందాం
- జగన్ రెడ్డి పాలనలో బీసీలపై జరిగినన్ని అకృత్యాలు బ్రిటీష్ పాలనలో కూడా జరగలేదు
- బీసీలకు జగన్ రెడ్డి ద్రోహం, పథకాల రద్దు, నిధుల దారి మళ్లింపు, హత్యలపై ఎగ్జిబిషన్ ఏర్పాటు
- నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్-ఛార్జ్ డాక్టర్ చదలవాడ అరవింద బాబు ఆధ్వర్యంలో 'బీసీలకు ప్రభుత్వ అన్యాయం పై ఐక్యపోరాటం' రౌండ్ టేబుల్ సమావేశం





**నరసరావుపేట (చైతన్యరథం):** స్వతంత్ర భారత దేశ చరిత్రలో జగన్ రెడ్డి నాలుగున్నరేళ్ల పాలనలో జరిగినంత ద్రోహం, దగా, దాడులు, అరాచకాలు, హత్యలు బ్రిటీష్ పాలనలో కూడా చోటు చేసుకోలేదని బీసీ నేతలు ధ్వజమెత్తారు. నరసరావుపేట పట్టణంలో నరసరావుపేట నియోజక వర్గ టీడీపీ ఇన్–ఛార్జ్ డాక్టర్ చదలవాడ అరవింద బాబు ఆధ్వర్యంలో 'బీసీలకు ప్రభుత్వ అన్యాయం పై ఐక్యపోరాటం' రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఒంగోలు పార్లమెంటు అధ్యక్షులు నూకసాని బాలాజీ గౌరవాధ్యక్షులుగా హాజరయ్యారు.తెలుగుదేశం పార్టీ బీసీ సాధికార సమితి ప్రధాన కార్యదర్శి వీరంకి వెంకట గురుమూర్తి పర్యవేక్షణలో,పల్నాడు బీసీ సెల్ అధ్యక్షులు మున్నా రాంబాబు అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్ కార్యక్రమానికి వచ్చిన నేతలను ఆకర్షించింది. నాలుగున్నర సంవత్సరాలుగా బీసీలకు జరిగిన అన్యాయం వివరిస్తూ ఎగ్జిబిషన్ ఏర్పాటు చేయడాన్ని అభినందించారు. రద్దు చేసిన పథకాలు,దారి మళ్లించిన నిధులు,హత్యలు గురించి ఫోటో ఎగ్జిబిషన్ ఏర్పాటు చేశారు.

**నరసరావుపేట నియోజకవర్గ ఇన్–ఛార్జ్ డాక్టర్ చదలవాడ అరవింద బాబు మాట్లాడుతూ..** తెలుగుదేశం ప్రభుత్వం బీసీల అభ్యున్నతికి అధిక ప్రాధాన్యమిచ్చిందన్నారు. జగన్ రెడ్డి పాలనలో బీసీలపై దాడులు, దౌర్జన్యాలు తీవ్రమయ్యాయని ధ్వజమెత్తారు.జగన్ పాలనలో బీసీలు బిక్కుబిక్కుమంటూ బతికే పరిస్థితి కల్పించారన్నారు.వాలంటీర్లతో వేధింపులకు దిగే జగన్ రెడ్డి,బీసీల గురించి మాట్లాడే అర్హత ఉందా అన్నారు.కార్పొరేషన్లు ఏర్పాటు చిసినా, రూపాయ నిధులివ్వలేదు.మరి 56 కార్పొరేషన్లు ఎవరి కోసం ఏర్పాటు చేశారని ప్రశ్నించారు.అక్రమ కేసులు పెట్టి బీసీలను దగా చేసే జగన్ రెడ్డిని ఓడించేందుకు బీసీలంతా ఏకమై ముందుకు నడవాలని పిలుపునిచ్చారు.

**నూకసాని బాలాజీ మాట్లాడుతూ..** ఎన్నికలు సమీపిస్తున్న కొద్దీ జగన్ రెడ్డి వెన్నులో వణుకు మొదలైందని డాక్టర్.నూకసాని బాలజీ ఎద్దేవా చేశారు.నేతి బీరలో నెయ్యి లేనట్లే.. జగన్ రెడ్డి పాలనలో సామాజిక న్యాయం కరువైందన్నారు. సామాజిక యాత్ర పేరుతో రోడ్డెక్కిన వైసీపీ నేతలకు రాష్ట్ర వ్యాప్తంగా బీసీలు చీకొట్టారన్నారు.అసలు వారికి యాత్రలు చేసే అర్హత ఉందా అని ప్రశ్నించారు. పూలే, అంబేద్కర్ ఆశయాల మేరకు బడుగు బలహీన వర్గాలకు అండగా నిలిచింది తెలుగుదేశం పార్టీ మాత్రమేనన్నారు.బీసీల సాధికారత తెలుగుదేశం పార్టీతో మాత్రమే సాధ్యం అన్నారు. పార్టీలో, ప్రభుత్వంలో, నామినేటెడ్ పదవుల్లో తెలుగుదేశం బీసీలకు అగ్రతాంబూలం ఇస్తే, జగన్ రెడ్డి మొత్తాన్ని రెడ్ల చేతుల్లో పెట్టడం బీసీలను అవమానించడం కాదా అని ప్రశ్నించారు.సలహాదారులు, యూనివర్శిటీ వీసీలు,రాష్ట్ర స్థాయి కార్పొరేషన్లలో బీసీలకు ఎందుకు అవకాశాలు తగ్గించారో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.రానున్న ఎన్నికల్లో నరసరావుపేట నియోజకవర్గ బీసీ అభ్యర్థి చదలవాడ అరవింద బాబును అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.

**తెలుగుదేశం పార్టీ క్రమశిక్షణా సంఘం సభ్యులు గుంటుపల్లి నాగేశ్వరరావు మాట్లాడుతూ..** బీసీలకు చెందిన దాదాపు 30 సంక్షేమ పథకాలు రద్దు చేశారు. బెస్ట్ అవైలబుల్ స్కూల్స్, స్టడీ సర్కిల్స్, స్కిల్ డెవలప్మెంట్ కేంద్రాలు, విదేశీ విద్య లాంటి పథకాలు రద్దు చేసి చదువులు దూరం చేశారు. కార్పొరేషన్లకు నిధులివ్వకుండా నిర్వీర్యం చేశారు.రిజర్వేషన్లు కుదించి రాజకీయంగా అణగదొక్కారు. నామినేటెడ్ పదవులు బీసీలకు ఇవ్వకుండా మోసం చేశారు.ఇలాంటి జగన్ రెడ్డి ఇప్పుడు బీసీలను మరసారి మోసం చేసేందుకు బస్సు యాత్ర అంటున్నాడని మండిపడ్డారు.

**తెలుగుదేశం పార్టీ బీసీ సాధికార సమితి ప్రధాన కార్యదర్శి వీరంకి వెంకట గురుమూర్తి మాట్లాడుతూ..** జగన్ రెడ్డి హయాంలో అత్యధికంగా నష్టపోయింది బీసీలు మాత్రమే. నాలుగున్నర సంవత్సరాలుగా 74 మందిని హత్య చేశారు. వేలాది మందిపై దాడులు, దౌర్జన్యాలకు పాల్పడ్డారు. నిదులు మళ్లించి, రిజర్వేషన్లు కుదించి ఏం ఉద్ధరించారని సభలు పెడుతున్నారో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. బీసీలు ఆక్రందనలు పెడుతుంటే.. జగన్ రెడ్డి పైశాచిక ఆనందం పొందుతున్నారన్నారు. హత్యా రాజకీయాలకు పాల్పడే జగన్ రెడ్డిని గద్దె దించినపుడే బీసీలు అభివృద్ధి చెందుతారని తెలిపారు.

**రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి వేల్పుల సింహాద్రి యాదవ్ మాట్లాడుతూ..** నాలుగున్నరేళ్ల నరకానికి స్వస్తి పలికేందుకు రాష్ట్రంలోని బీసీలంతా ఉమ్మడిగా పని చేయాల్సిన అవసరం ఉందన్నారు. బీసీలకు ఇచ్చిన ఒక్క హామీని కూడా జగన్ రెడ్డి నెరవేర్చలేదు. నిధులు లాక్కున్నారు. విధులు లాక్కున్నారు. అధికారాలు దూరం చేసి బస్సు యాత్రలు చేసేందుకు సిగ్గుపడాలని ఎద్దేవా చేశారు.

**దళిత బహుజన హక్కుల పోరాట సమితి అధ్యక్షులు గోదా రమేష్ కుమార్ మాట్లాడుతూ..** బీసీల ఆక్రందనలు విని పరవశించే జగన్ రెడ్డికి అధికారంలో ఉండే అర్హత లేదన్నారు. తోట చంద్రయ్య, కంచర్ల జల్లయ్య లాంటి బీసీ బిడ్డల గొంతు కోసి చంపిన జగన్ రెడ్డికి బీసీ అనే పదం పలికే అర్హత కూడా లేదని మండిపడ్డారు. గతంలో అమలు చేసిన పథకాలన్నీ అమలు చేయాల్సిందే. కార్పొరేషన్లకు నిధులివ్వాలి. ఆదరణతో చేతివృత్తుల్ని ఆదరించాలి, చంద్రబాబు బీసీలకు అండగా నిలిస్తే.. జగన్ రెడ్డి బీసీల గొంతులు కోస్తున్నాడన్నారు.

**గౌడ కార్పొరేషన్ మాజీ ఛైర్మన్, తాతా జయప్రకాశ్ నారాయణ మాట్లాడుతూ..** కుల వృత్తుల్ని జగన్ రెడ్డి అణచివేస్తున్నారు. గతంలో కుల వృత్తుల్ని ప్రోత్సహించేలా ఆదరణ పథకం తెచ్చారు. కార్పొరేషన్లకు నిధులిచ్చి స్వయం ఉపాధఇ కల్పించారు. కానీ జగన్ రెడ్డి పథకాలు రద్దు చేసి, నిదులు లాక్కుని బీసీ వర్గాల వెన్ను విరుస్తున్నారన్నారు.

బీసీ సంక్షేమ సంఘం నాయకుడు బాదుగున్నల శ్రీనివాసరావు,యామా మురళి మాట్లాడుతూ.. బీసీ కులాలను జగన్ రెడ్డి తీవ్రమైన ద్రోహం చేశారు. హామీలిచ్చి అమలు చేయకుండా వాడుకుని వదిలేశారు. కార్పొరేషన్లు ఏర్పాటు చేసి నిధులివ్వలేదు. తెలుగుదేశం ప్రభుత్వం వచ్చాక కార్పొరేషన్లకు నిధులివ్వాలి, కులవృత్తుల్ని ప్రోత్సహించాలి. ఈ ప్రభుత్వం బీసీలపై దాడులు చేస్తూ జీవితాలను ఛిద్రం చేస్తున్నారు. ఇబ్బందులకు గురి చేస్తున్నారని ధ్వజమెత్తారు. బీసీ సమస్యలను తెలుసుకోవాలనే ప్రయత్నం అభినందనీయం. బీసీలకు సామాజికంగా, రాజకీయంగా, ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు టీడీపీ ప్రోత్సహించింది. జగన్ రెడ్డి అణగదొక్కారు. బీసీలకు తెస్తామన్న రక్షణ చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలి. స్థానిక సంస్థలు, నామినేటెడ్ పదవుల్లో, కాంట్రాక్టుల్లో బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలి. విదేశీ విద్య, పెళ్లి కానుకల వంటి పథకాలను పునరుద్ధరించాలి. రాజధానిలో ప్రతి కులానికీ ఎకరం స్థలం కేటాయించి హాస్టల్, స్టడీ సర్కిల్స్ ఏర్పాటు చేయాలి.

ఉచిత వైద్యానికీ తోడ్పాటు అందించాలన్నారు. ఈ కార్యక్రమానికి యాదవ సంఘం నాయకులు కడియకోటి సుబ్బారావు, నూర్ బాషా నాయకులు ఖాసిం సైదా,రజక సంఘం నాయకులు ఉదయగిరి వెంకట స్వామి,నాయీ బ్రాహ్మణ సంఘం నాయకులు కొర్నెపాటి సంజీవరావు,గౌడ సంఘం నాయకులు యడ్లపల్లి ఏడుకొండలు, ఎంబీసీ నాయకులు బిజిలి వెంకట్రావు,వడ్డెర నాయకులు తన్నీరు ఆంజనేయులు, విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు కొలగాని నంద వీరప్రసాద్,భట్రాజ సంఘం నాయకులు బొగ్గరం ఆంజనేయరాజు,పెరిక సంఘం నాయకులు తోట వీరాంజనేయులు,వాల్మీకి సంఘం నాయకులు రామినేని సాయిబాబు,మేదర సంఘం నాయకులు జరిగే తిరుమల శ్రీనివాస్, తొగట సంఘం నాయకులు సూపోరి బాలయ్య, కృష్ణ బలిజ నాయకులు బత్తుల వెంకటేశ్వరులు, శాలివాహన సంఘం నాయకులు దుర్గా గణేష్, రజక సాధికార సమితి కన్వీనర్ రామకృష్ణ, మేదర సాధికార సమితి కన్వీనర్ ఏసుబాబు, దాసరి సాధికార సమితి కన్వీనర్ తుపాకుల అప్పారావు, భట్రాజ సాధికార సమితి కన్వీనర్ ఆంజనేయరాజు, నగరాల సాధికార సమితి కన్వీనర్ తిరుమలేసు, హెచ్.ఆర్.డి సభ్యులు వల్లెపు నాగేశ్వరరావు,బీసీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పేరేపి ఈశ్వర్, నల్లమేక వెంకటేశ్, ప్రధాన కార్యదర్శి మద్దిరాల గంగాధర్, జనసేన నాయకులు షేక్ అద్రుఫ్,మిరియం వెంకట సుబ్బమ్మ, బార్ అసోసియేషన్ సభ్యులు పూజ్యుల వెంకట కోటయ్య, ఎంఐఎం నాయకులు కరీముల్లా,సహా పలువురు నాయకులు, సంఘం నేతలు పాల్గొన్నారు.

## కోళ్ల ఆధ్వర్యంలో నిత్యాన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న అయ్యన్నపాత్రుడు



**శృంగవరపుకోట (చైతన్యరథం):** పేదలి ఆకలిని తీర్చడమే లక్ష్యంతో శృంగవరపుకోట మండల కేంద్రంలో మాజీ మంత్రివర్యులు స్వర్గీయ కోళ్ల అప్పలనాయుడు జ్ఞాపకార్థం, కోళ్ల పైడితల్లమ్మ ఆశీస్సులతో ఏర్పాటు చేసిన అన్న క్యాంటీన్ శృంగవరపుకోట నియోజకవర్గ టీడీపీ ఇంఛార్జ్, మాజీ ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి ఆధ్వర్యంలో నిర్విరామముగా కొనసాగుతూ 111వ రోజుకు చేరుకున్న సందర్భంగా శృంగవరపుకోట నియోజకవర్గానికి ముఖ్య అతిథిగా విచ్చేస్తున్న తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు మాజీ మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడుకి శృంగవరపుకోట తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు అపూర్వ ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆయన చేతులు ముందుగా 111వ రోజు అన్న క్యాంటిన్ కేక్ కట్ చేయడం జరిగింది. ఆయన కోళ్ల దంపతులను మనస్ఫూర్తిగా అభినందించారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి నియోజకవర్గ టీడీపీ ఇంఛార్జ్ పీలా గోవింద సత్యనారాయణ రాయణ, విశాఖ జివిఎంసి ఫ్లోర్ లీడర్ పీలా శ్రీనివాసరావు, ఎస్.కోట నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త ఒబ్బిన సత్యనారాయణ (సత్తిబాబు), వసంత్ విహార్ అధినేత వల్లూరి జైప్రకాష్ బాబు, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి కోళ్ల బాలాజీ అప్పల రాంప్రసాద్, శృంగవరపుకోట నియోజకవర్గంలో ఉన్న రాష్ట్ర స్థాయి నుండి గ్రామ స్థాయి వరకూ వివిధ హోదాలలో ఉన్న తెలుగుదేశం, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, పార్టీ కుటుంబసభ్యులు, యువత, మహిళలు, రైతులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## సంగం డెయిరీ అస్థిరతకు కుట్రలో భాగమే ధూళిపాళ్ళపై అక్రమ కేసులు

- ఫిర్యాదుదారుడు సంగం డెయిరి రైతు కాదు...
- సంఘటన వెనుక వైసిపి కుట్రలు...
- ధూళిపాళ్ళ నరేంద్రపై వైసీపీ సోషల్ మీడియాలో దుష్ప్రచారం



**పొన్నూరు (చైతన్యరథం):** ప్రగతి పథంలో నడుస్తున్న సంగం డెయిరిని అస్థిరతపరిచి, ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్‌ని అప్రతిష్ట పాలు చేయాలనే వైసీపీ కుట్రలో భాగమే ధూళిపాళ్ళ నరేంద్రపై అక్రమ కేసులు బనాయించారని పొన్నూరు నియోజకవర్గ టీడీపీ నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. ధూళిపాళ్ళ నరేంద్ర నియోజకవర్గం నుంచి పారిపోయారని, వైసీపీ సోషల్ మీడియాలో విషప్రచారం నిర్వహిస్తున్నారని, కళ్లున్న కబోదుల్లా వైసీపీ నాయకుల వ్యవహారశైలి ఉందన్నారు. పొన్నూరులో నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటున్న నరేంద్రపై దుష్ప్రచారం చేయడం దుర్మార్గమని, ఎటువంటి అధారాలు లేని కేసులో పారిపోవాల్సిన అవసం తమకు లేదన్నారు. సంగం డెయిరి ప్రతి 10 రోజులకు ఒకసారి రాష్ట్రంలోని డెయిరి పరిధిలోని రైతులందరికీ పాల బిల్లును చెల్లించడంతో పాటు... ప్రతి ఏడాది ఆర్జించిన లాభాలను నిష్పత్తి ప్రకారం పాల రైతులకు బోనస్‌గా చెల్లిస్తుందన్నారు. అమూల్ కోసమే సహకార రంగంలో ఉన్న సంగం డెయిరీని అస్థిరపరచాలని కుట్రలకు వైసీపీ ప్రభుత్వం తెర తీసిందన్నారు. ప్రభుత్వం పెంచి పోషిస్తున్న అమూల్ కు మేలు కలిగించేలా సంగం డెయిరిని అప్రతిష్ట పాలు చేసలా కుట్రలు జరుగుతున్నాయన్నారు. పలు జిల్లాల్లో డెయిరికి చెందిన ఉత్పత్తులను ప్రజలకు అందజేస్తున్న సరఫరాదారులపై దాడులకు పాల్పడుతున్నారని అన్నారు. ఏలూరు జిల్లా వాసులకు వడ్లమూడి గ్రామంలోని దళిత, బీసీ సామాజిక వర్గానికి చెందిన యువకుల పేర్లు, ఇంటి పేర్లు, తండ్రి పేర్లు ఎలా తెలిసాయో చెప్పాలన్నారు. కుట్ర కోణంలో భాగంగానే అక్రమ కేసులు పెట్టారని అనడానికి ఇదే నిదర్శనమన్నారు. మొదటి రోజు ఎఫ్ఐఆర్ లో కేవలం 13 మంది పేర్లు ఉంటే... రెండో రోజు ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ ని లక్ష్యంగా చేసుకొని మరో రెండు పేర్లు చేర్చడం వెనుక వైసీపీ నాయకుల ప్రమేయం ఉందనే విషయం బహిరంగ సత్యమన్నారు. ఈ సంఘటన జరిగిన తర్వాత అమాయకులైన యువకుల్ని సీఐ, పోలీస్ అధికారులు అక్రమ నిర్బంధంతో వేధించడం దుర్మార్గమన్నారు. వడ్లమూడి గ్రామంలో జరిగిన సంఘటనలో ఫిర్యాదుదారులకు సంగం డెయిరికి ఎటువంటి సంబంధం లేదన్నారు. వారికి సంగం డెయిరి ఎటువంటి బకాయిలు ఇవ్వనవసరం లేదని, సంగం డెయిరి బకాయిలు ఉన్నట్లుగా ఏనాడైనా సంగం డెయిరి కి లిఖితపూర్వకంగా తెలియజేశారా అని ప్రశ్నించారు.. ఏలూరు జిల్లా వాసి రాము పథకం ప్రకారమే అనుకున్న విధంగానే స్థానిక వైసీపీ నాయకుల్ని, ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య ను కలిసి ఈ దాడికి పాల్పడ్డారని అన్నారు.

# దళితబంధు స్కీమ్‌లో అవినీతి జరుగుతోంది

## బీఆర్ఎస్ ఇచ్చిన హామీలు నీటి మూటలు: పురంధేశ్వరి

హైదరాబాద్: దళితబంధు స్కీమ్‌లో అవినీతి జరుగుతుందని.. ఈ విషయాన్ని ముఖ్యమంత్రి కేసీఆర్ కూడా ఒప్పుకున్నారని ఆంధ్రప్రదేశ్ బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురంధేశ్వరి అన్నారు. మంగళవారం నాడు హైదరాబాదులోని కూకట్‌పల్లిలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పురంధేశ్వరి మీడియాతో మాట్లాడుతూ...బీజేపీ మిత్రపక్షమైన జనసేన పార్టీకి చెందిన అభ్యర్థి ప్రేమ్ కుమార్‌కు ఓటు వేసి గెలిపించాలి. ప్రేమ్ కుమార్‌ని గెలిపిస్తే నియోజక వర్గంలో అభివృద్ధి పనులకు కేంద్రం మద్దతు ఉంటుంది. తెలంగాణ రాష్ట్రంలో మార్పు అనేది అవసరమని ప్రజలు భావిస్తున్నారు. బీఆర్ఎస్ ఇచ్చిన హామీలు నీటి మూటలుగా మారిపోయాయి. బీజేపీ, జనసేన పార్టీలు ప్రజాసమస్యలపై గళం విప్పి పోరాడే పార్టీలు. ఈ పార్టీల అభ్యర్థులను ఆదరిస్తే ప్రజల సమస్యలు పరిష్కారం అవుతాయి. నియోజకవర్గంలో ట్రాఫిక్, మౌలిక వసతుల సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారు. మోస పూరిత వాగ్దానాలతో రెండు సార్లు అధికారం లోకి వచ్చిన బీఆర్ఎస్ పార్టీ గురించి ప్రజలు ఆలోచించుకోవాలి. ఇక్కడ లక్ష ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చి తొమ్మిదేళ్లు అధికారంలో ఉండి కేసీఆర్ మాట తప్పారు. ఒక్కసారి టీఎస్‌పిఎస్‌సీ నోటిఫికేషన్ ఇచ్చి, అదే కార్యాలయం ద్వారా పేపర్ లీక్ అవ్వటంతో అభ్యర్థులు ఇక్కట్లు ఎదుర్కొంటున్నారు" అని దగ్గుబాటి పురంధేశ్వరి మండిపడ్డారు.

### ఆ విషయంలో కేసీఆర్ మాట తప్పారు

అసలు ఎన్ని ఉద్యోగాలు ఇచ్చారో బీఆర్ఎస్ ప్రభుత్వం చెప్పాల్సిన అవసరం ఉంది. పేద ప్రజలకు డబుల్ బెడ్ రూం ఇళ్లు ఇస్తామని గొప్ప వాగ్దానాలు చేశారు.. కానీ ఆ హామీ నెరవేర్చలేదు. జీహెచ్ఎంసీలో 9 లక్షల అప్లికేషన్స్ ఉండగా కేవలం 50 వేల ఇళ్లు మాత్రమే నిర్మించారు. పేదవాడి సొంతింటి కల కలగానే మిగిలిపోయింది. దళితుడిని ముఖ్యమంత్రి చేస్తానని కేసీఆర్ మాట తప్పారు. దళితులకు భూమి ఇస్తానని కేసీఆర్ హామీ ఇచ్చి నెరవేర్చలేదు. దళితబంధు స్కీమ్‌లో అవినీతి జరుగుతోంది. ఆ అవినీతిని కేసీఆర్ స్వయంగా ఒప్పుకున్నారు. పాఠశాలలు, కాలేజీలు, యూనివర్సిటీల్లో ఉపాధ్యాయులకు వేల పోస్టులు ఖాళీగా ఉన్నాయని చెబుతూ, వాటిని భర్తీ చేయటం లేదు. ఏ హామీ నెరవేర్చారనేది చెప్పి కేసీఆర్ ఓటు అడగాలి. దేశంలో 4 కోట్ల ఇళ్లను కేంద్రం మంజూరు చేసింది. వాటిలో 3 కోట్ల ఇళ్లను నిర్మించింది. రాష్ట్రంలో డబుల్ బెడ్ రూం ఇళ్ల నిర్మాణంలో కేంద్రం ఇచ్చిన డబ్బులు ఉన్నాయి. సబ్ కె సాత్ సబ్ కా వికాస్ బీజేపీ పార్టీతోనే సాధ్యం అని పురంధేశ్వరి స్పష్టం చేశారు.



తెలంగాణలో నేటి నుంచి

## పవన్ కల్యాణ్ ప్రచారం



హైదారాబాద్: జనసేన అధినేత పవన్ కల్యాణ్ బుధవారం నుంచి తెలంగాణలో ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ, జనసేన కూటమిగా పోటీ చేస్తున్నాయి. 119 నియోజకవర్గాలకు గాను బీజేపీ 111, జనసేన 8 స్థానాల్లో పోటీ చేస్తున్నాయి. ఇటీవల హైదారాబాద్ లోని ఎల్బీ స్టేడియంలో నిర్వహించిన బీసీల ఆత్మగౌరవ సభలో ప్రధాని నరేంద్రమోదీతో పాటు పవన్ పాల్గొన్నారు. ఇప్పుడు బీజేపీ, జనసేన అభ్యర్థుల తరపున ప్రచారం నిర్వహించనున్నారు. బుధవారం వరంగల్ వెస్ట్ నియోజకవర్గంలో బీజేపీ అభ్యర్థి రావు పద్మకు మద్దతుగా ప్రచారం నిర్వహించనున్నారు. ఈనెల 25న తాండూరులో జనసేన అభ్యర్థి శంకర్‌గౌడ్, 26న కూకట్‌పల్లిలో జనసేన అభ్యర్థి ప్రేమ్‌కుమార్‌కు మద్దతుగా ప్రచారం నిర్వహించనున్నారు. తెలంగాణలో ప్రధాని నరేంద్ర మోదీ పాల్గొనే సభలలోనూ ఆయన పాల్గొననున్నారు.

### బంగారు తెలంగాణను కేసీఆర్ అప్పుల తెలంగాణగా మార్చారు: నిర్మలా సీతారామన్

హైదరాబాద్: కేసీఆర్ బంగారు తెలంగాణ అని చెబుతున్నారని, కానీ ఉన్న బంగారు తెలంగాణను అప్పుల తెలంగాణగా మార్చారని కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్ విమర్శించారు. మంగళవారం హైదరాబాదులోని జూబ్లీహిల్స్‌లో ఆమె ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... తొమ్మిదిన్నరేళ్లు పాలించిన బీఆర్ఎస్ తెలంగాణను భ్రష్టు పట్టించిందని విమర్శించారు. ఇచ్చిన ఏ ఒక్క హామీని అమలు చేయలేదన్నారు. దళితుడిని ముఖ్యమంత్రి చేస్తానని చెప్పి,మాట తప్పారని విమర్శించారు. ఒక్క ప్రాజెక్టును కూడా సరిగ్గా పూర్తి చేయలేదని ఆరోపించారు. ప్రజలకు ఉపయోగపడే పని ఏదీ బీఆర్ఎస్ చేయడం లేదన్నారు.

కుటుంబ పాలన, అవినీతికి పాల్పడిన ప్రభుత్వం మనకు కావాలా? ప్రజలు ఆలోచించాలని కోరారు. కేంద్రం పెట్రోల్ ధరలు తగ్గించినా కేసీఆర్ వ్యాట్ తగ్గించకుండా బీజేపీపై బురద జల్లే ప్రయత్నాలు చేస్తున్నారని మండిపడ్డారు. దేశంలో అత్యధిక ద్రవ్యోల్బణం ఉన్న రాష్ట్రం తెలంగాణ అన్నారు. కానీ ప్రధాని మోదీ అద్భుతంగా పాలిస్తున్నారన్నారు. కరోనా సమయంలో ఆర్థికవ్యవస్థ దెబ్బతినకుండా... రాష్ట్రాలపై భారం లేకుండా మోదీ ప్రభుత్వాన్ని నడిపించారన్నారు. కేంద్ర ప్రభుత్వం పాలసీల వల్ల హైదరాబాద్‌కు పెద్ద పెద్ద కంపెనీలు వస్తున్నాయన్నారు. రాష్ట్రంలోనూ గెలిచి డబుల్ ఇంజిన్ సర్కార్‌వస్తే తెలంగాణ మరింత ముందుకు సాగుతుందన్నారు.

## తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీకి ఒక్క అవకాశం ఇవ్వాలి: రేవంత్



వనపర్తి: తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీకి ఒక్క అవకాశం ఇవ్వాలని టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి ప్రజలను కోరారు. పదేళ్లు కేసీఆర్కు అవకాశం ఇస్తే.. ప్రజలకు చేసిందేమీ లేదన్నారు. భారాసకు మరోసారి అవకాశం ఇస్తే తెలంగాణ పరిస్థితిని ఊహించలేమన్నారు. వనపర్తిలో మంగళవారం నిర్వహించిన ఎన్నికల ప్రచార సభలో రేవంత్ మాట్లాడుతూ ఇకపై అభివృద్ధి కోసం ఎవరి దగ్గరో చేతులు చాచాల్సిన అవసరం లేదన్నారు. మన అభివృద్ధి.. మన భవిష్యత్తు మన చేతుల్లోనే ఉంది. వనపర్తికి పరిశ్రమలు రావాలంటే ఇక్కడ కాంగ్రెస్ గెలవాలి. పాలమూరు జిల్లాను రాష్ట్రానికే ఆదర్శంగా తీసుకునేలా ప్రజల నిర్ణయం ఉండాలి. తెలంగాణ వస్తే రైతులు, నిరుద్యోగుల ఆత్మహత్యలు ఉండవు అనుకున్నాం. సింగరేణి, విద్యుత్ కార్మికులు తమ బతుకులు బాగుపడతాయని అనుకున్నారు. దళితులు, గిరిజనులు ఆత్మగౌరవంతో బతకాలనుకున్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడినా ప్రజల ఆకాంక్షలు నెరవేరలేదు. కేసీఆర్ కుటుంబం.. భారాస నేతల కలలు మాత్రమే నెరవేరాయి.

తెలంగాణ తీసుకొచ్చామని చెప్పిన వారికి పదేళ్లు అవకాశం ఇచ్చారు. తెలంగాణ ఇచ్చింది సోనియా గాంధీ కాదా? ప్రత్యేక రాష్ట్రం ఇవ్వడం ద్వారా కాంగ్రెస్ పార్టీకి ఎంతో నష్టం జరుగుతుందని తెలిసినా సోనియా గాంధీ తెలంగాణ ఇచ్చారు. మరి అలాంటి కాంగ్రెసుకు ఒక్క అవకాశం ఇవ్వాల్సిన బాధ్యత ప్రజలపై లేదా? భారాసకు మరో అవకాశం ఇచ్చే విషయంలో ఈ రాష్ట్ర ప్రజలు అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉంది. తెలంగాణలో కాంగ్రెస్ గెలవాలి. అధికారంలోకి వచ్చిన వెంటనే ఆరు గ్యారంటీలు అమలు చేసి తీరుతామని రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు.

### పాలమూరు ఎత్తిపోతల ఎందుకు పూర్తి చేయలేదు?

పాలమూరు ఎత్తిపోతల పథకాన్ని భారాస ప్రభుత్వం ఎందుకు పూర్తి చేయలేదని రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. నాగర్‌కర్నూల్లో నిర్వహించిన కాంగ్రెస్ విజయభేరి సభలో రేవంత్ పాల్గొని ప్రసంగించారు. పదేళ్లలో గిరిజనులను ఆదుకునే ప్రయత్నం ఎందుకు చేయలేదని సీఎం కేసీఆర్‌ను నిలదీశారు. డిసెంబరు 9న తెలంగాణ గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగురవేస్తాం. ఇందిరమ్మ రాజ్యం తెస్తాం. భారాస నేతలు ఓట్లు కొనుగోలు చేసి అందలం ఎక్కాలని కలలు కంటున్నారు. కాంగ్రెస్ హయాంలోనే మేజర్ ప్రాజెక్టులన్నీ పూర్తయ్యాయి. కేసీఆర్ స్వగ్రామం చింతమడకలో రోడ్డు, గుడి, బడి నిర్మించింది కాంగ్రెస్సే. ప్రపంచానికి ఐటీ నిపుణులను ఎగుమతి చేసింది ఇందిరమ్మ రాజ్యం. తెలంగాణ రాష్ట్రం ఏర్పడినా పాలమూరులో వలసలు ఆగలేదని రేవంత్ రెడ్డి ఆరోపించారు.

## హైదరాబాద్‌లో ప్రారంభమైన హోమ్ ఓటింగ్

- ఎనభై ఏళ్లకు పైబడిన వృద్ధులు, దివ్యాంగులకు ఇంటి వద్దే ఓటు వేసే సదుపాయం
- హైదరాబాద్ జిల్లాలో 857 మందికి హోమ్ ఓటింగ్‌కు అవకాశం
- పోలింగ్‌కు మూడ్రోజుల ముందే ప్రక్రియ పూర్తి కావాలి




హైదారాబాద్: తెలంగాణలో అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో భాగ్యనగరంలో హోం ఓటింగ్ ప్రారంభమైంది.ఎనభై ఏళ్లకు పైబడిన వృద్ధులు, దివ్యాంగులకు ఇంటి వద్దే ఓటు వేసే సదుపాయాన్ని ఎన్నికల సంఘం కల్పించింది. హైదరాబాద్ జిల్లా పరిధిలో 857 మందికి ఇంటి వద్ద నుంచి ఓటు వేసే అవకాశం వచ్చింది. మొత్తం 966 మంది దరఖాస్తు చేసుకోగా 857 మందికి ఈసీ ఆమోదం తెలిపింది. రిటర్నింగ్ అధికారులు రెండు తేదీలను ఓటర్లకు సూచించాలి. మొదటి తేదీన ఓటు వేయడం కుదరకపోతే రెండో తేదీలో వేయ వచ్చు. స్థానిక అధికారులు ఇంటి వద్దకు ఎన్నికల సామగ్రితో వెళ్లి ఓటు వేయించాలి. ఇంటి వద్ద సాధారణ పోలింగ్ కేంద్రం మాదిరి ఏర్పాటు చేస్తారు.

అధికారులు ఓటరు ఇంటికి వెళ్లి ఓ తాత్కాలిక గదిని ఏర్పాటు చేస్తారు. ఓటరు ఆ గదిలోకి వెళ్లి బ్యాలెట్ పేపర్ పైన తనకు నచ్చిన అభ్యర్థికి ఓటు వేయాలి. ఆ తర్వాత బ్యాలెట్ పేపరును చిన్న కవరు (ఫామ్ 13బీ)లో ఉంచి ఎన్నికల అధికారికి ఇవ్వాలి. ఓటు ధ్రువీకరణ పత్రం ఫామ్ 13ఏ పైన సంతకం చేయాలి. ఆరెండు ఫామ్‌లను పెద్ద కవరులో వేసి,ఓటును సీల్‌చేస్తారు. ఈప్రక్రియ మొత్తం పోలింగ్‌కు మూడు రోజుల ముందు పూర్తి కావాలి.

## మాజీ ఎంపీ వివేక్ ఇళ్లు, కార్యాలయాల్లో ఐటీ సోదాలు

హైదరాబాద్: తెలంగాణలో చెన్నూరు కాంగ్రెస్ అభ్యర్థి, మాజీ ఎంపీ వివేక్ ఇళ్లు, కార్యాలయాల్లో ఐటీ అధికారులు సోదాలు నిర్వహించారు. హైదరాబాద్ తో పాటు వివేక్ పోటీ చేస్తున్న చెన్నూరులోనూ సోదాలు జరిగియి.

మంగళవారం తెల్లవారుజాము నుంచి హైదరాబాద్‌లోని సోమాజీగూడ, మంచిర్యాలలోని ఆయన నివాసాలతో పాటు, బేగంపేటలోని ఆయన కార్యాలయంలో కూడా సోదాలు జరిగాయి. దాదాపు నాలుగున్నర గంటల పాటు సోదాలు జరిగాయి. వివేక్ కంపెనీల్లోకి రూ. 8 కోట్లు చేరాయనే అంశంపై ఐటీ అధికారులు ఆరా తీసినట్లు సమాచారం.

మరోవైపు కుమరం భీమ్ అసిఫాబాద్ జిల్లాల్లోని వివిధ ప్రాంతాల్లో ఐటీ అధికారులు సోదాలు నిర్వహించారు. అసిఫాబాద్, కాగజ్ నగర్‌ల్లోని కాంట్రాక్టర్లు, వ్యాపారుల ఇళ్లల్లో తనిఖీలు జరిపారు.

# చరిత్ర పుస్తకాల్లో రామాయణ, మహాభారత ఇతిహాసాలు

## - ఎన్‌సిఇఆర్‌టి సిఫార్సులు





**న్యూఢిల్లీ:** పాఠశాల పాఠ్యపుస్తకాల్లో మార్పులు చేర్పుల విషయంలో నేషనల్ కౌన్సిల్ ఆఫ్ ఎడ్యుకేషనల్ రీసెర్చ్ అండ్ ట్రైనింగ్ కమిటీ కీలక సిఫార్సులు చేసింది. చరిత్ర పుస్తకాల్లో రామాయణం, మహాభారతం వంటి ఇతిహాసాలను పాఠ్యాంశాలుగా చేర్చాలని ఈ కమిటీ ప్రతిపాదించినట్లు తెలుస్తోంది. దీంతో పాటు తరగతి గదుల్లోని గోడలపై రాజ్యాంగ పీఠికను స్థానిక భాషల్లో రాయాలని ఎన్‌సీఈఆర్‌టీ కమిటీ సూచించినట్లు పలు జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. సాంఘిక శాస్త్రానికి సంబంధించి ఎన్‌సీఈఆర్‌టీ ఏర్పాటు చేసిన ఉన్నత స్థాయి కమిటీ... ఈ సబ్జెక్టులోని పాఠ్యాంశాల్లో పలు మార్పులను ప్రతిపాదించినట్లు సదరు కథనాలు పేర్కొన్నాయి. "ప్రస్తుతం సాంఘిక శాస్త్రంలో ఉన్న చరిత్రను 'ప్రాచీన, మధ్య, ఆధునిక యుగాలు'గా విభజించారు. అయితే, మన చరిత్రను నాలుగు భాగాలుగా విభజించాలని ప్యానెల్ సిఫార్సు చేసింది. క్లాసిక్ పీరియడ్ (సంప్రదాయ చరిత్ర), మధ్య యుగం, బ్రిటిష్ కాలం, ఆధునిక భారతం... ఇలా నాలుగు భాగాలుగా వర్గీకరించి చరిత్రను బోధించాలి. క్లాసిక్ పీరియడ్‌లో రామాయణం, మహాభారతం వంటి ఇతిహాసాలు, పురాణాలను చేర్చాలి. రాముడంటే ఎవరు? ఆయన ఉద్దేశాలు ఏంటీ? అనేది విద్యార్థులు తెలుసుకోవాలి. ఇతిహాసాల గురించి విద్యార్థులు కొంతవరకైనా తెలుసుకోగలగాలి" అని ఈ కమిటీ ఛైర్మన్ సీఐ ఐజాక్ వెల్లడించారు. ఇక చరిత్ర పుస్తకాల్లో భారతీయ రాజుల పాలనకు మరింత ఎక్కువగా స్థానం కల్పించాలని ఈ కమిటీ సిపార్సు చేసింది. సుభాష్ చంద్రబోస్ వంటి స్వాతంత్ర్య సమరయోధుల గురించి పాఠాలను చేర్చాలని పేర్కొంది. ఇక దేశవ్యాప్తంగా అన్ని పాఠశాలల్లో తరగతి గదుల గోడలపై రాజ్యాంగ పీఠికను రాయాలని ప్రతిపాదించింది. పాఠ్య పుస్తకాల్లో ఇండియా బదులు 'భారత్' పేరును ఉపయోగించాలని ఇటీవల ఈ కమిటీ సిఫార్సులు చేసిన విషయం తెలిసిందే. ఇదిలా ఉండగా... చరిత్ర పాఠ్యాంశాల్లో కమిటీ సిఫార్సుల గురించి మీడియాలో వచ్చిన కథనాలపై ఎన్‌సీఈఆర్‌టీ స్పందించింది. "పాఠ్యపుస్తకాల్లో కొత్త సిలబస్ రూపకల్పన ప్రక్రియ కొనసాగుతోంది. అయితే ఈ వివరాలు ఇప్పుడే వెల్లడించలేం" అని వెల్లడించింది. ప్యానెల్ సిఫార్సులకు ఎన్‌సీఈఆర్‌టీ నుంచి ఇంకా ఆమోదం లభించలేదు.

# ప్రధాని మోడీ, సీఎం యోగికి బెదిరింపులు...వ్యక్తి అరెస్ట్



**ముంబయి:** దేశ ప్రధాని నరేంద్ర మోదీ, యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్‌ను హత్య చేస్తామని ముంబయి పోలీస్ కంట్రోల్ రూమ్‌కు మంగళవారం బెదిరింపు కాల్స్ వచ్చాయి. ఫోన్ చేసిన వ్యక్తి తనను తాను మాఫియా డాన్ దావూద్ ఇబ్రహీం గ్యాంగ్ సభ్యుడిగా చెప్పుకొన్నాడు. ఈ నాయకుల హత్యకు పథకం వేయాల్సిందిగా గ్యాంగ్ తనను కోరిందని పేర్కొన్నాడు. అదే సమయంలో ముంబయిలోని జేజే ఆస్పత్రిని కూడా పేల్చేస్తానని హెచ్చరించాడు. ఈ కాల్‌తో అప్రమత్తమైన పోలీసులు కాల్ చేసిన వ్యక్తిని అరెస్టు చేసి ఇంటరాగేషన్ చేస్తున్నారు వివిధ సెక్షన్ల కింద కేసులు నమోదు చేశారు. ఇదీ చదవండి: రన్‌వే నుంచి అదుపుతప్పి సముద్రంలోకి దూసుకెళ్లిన విమానం...! ప్రధాని మోదీకి ప్రాణహాని తలపెడతామని బెదిరింపులు రావడం ఇదే తొలిసారి కాదు. ఇటీవల క్రికెట్ ప్రపంచకప్ సమయంలో కూడా ప్రధానిని హత్య చేస్తామని.. గుజరాత్‌లోని అహ్మదాబాద్ స్టేడియంను పేల్చివేస్తామని ముంబయి పోలీసులకు బెదిరింపు మెయిల్స్ వచ్చాయి. అంతేకాదు... సదరు దుండగుడు రూ. 500 కోట్లు చెల్లించాలని డిమాండ్ చేశాడు. అప్పటికే దాడికి తమ మనుషులు రంగంలోకి దిగారని బెదిరించాడు. వీటిపై దర్యాప్తు చేసిన జాతీయ దర్యాప్తు సంస్థ సదరు మెయిల్స్ ఐరోపా నుంచి వచ్చినట్లు గుర్తించింది. ఇక ఈ ఏడాది ఆగస్టులో కేరళ పర్యటన సందర్భంగా ప్రధానిపై ఆత్మాహుతి దాడి చేస్తామని బెదిరింపులు వచ్చాయి. ఈ కేసుకు సంబంధించి ఓ వ్యక్తిని అరెస్టు చేశారు. తన పొరుగింటి వ్యక్తిని, తన మిత్రుడిని కేసులో ఇరికించడానికే అతడు ఇలా చేసినట్లు తర్వాత గుర్తించారు.

# జమిలి ఎన్నికలతో అందరికీ ప్రయోజనం: రామ్‌నాథ్



**రాయబరేలి:** జమిలి ఎన్నికలు దేశ ప్రయోజనాలతో ముడిపడిన అంశమని మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ అన్నారు. దేశానికి మేలు చేసే విధంగా అన్ని రాజకీయ పార్టీలు ఒకే దేశం-ఒకే ఎన్నికకు మద్దతు ఇవ్వాలని కోరారు. ఉత్తర్ ప్రదేశ్‌లోని రాయ్‌బరేలిలో ఓ ప్రైవేటు కార్యక్రమంలో పాల్గొన్న అనంతరం మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఒకే దేశం-ఒకే ఎన్నికకు ఆయన మద్దతు తెలిపారు. ఏ పార్టీకైనా వీటితో ప్రయోజనమేనని అన్నారు. జమిలి ఎన్నికలపై అధ్యయనానికి కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన కమిటీకి రామ్‌నాథ్ కోవింద్ ఛైర్మన్‌గా వ్యవహరిస్తున్నారు. "ఒకే దేశం-ఒకే ఎన్నికపై అధ్యయనానికి కేంద్ర ప్రభుత్వం కమిటీని ఏర్పాటు చేసి, దానికి నన్ను ఛైర్మన్‌గా నియమించింది. ఈ కమిటీ జమిలి ఎన్నికలు అమలు చేసేందుకు ప్రభుత్వానికి సూచనలు చేస్తుంది. దేశవ్యాప్తంగా గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలతో సంప్రదింపులు జరిపి వారి అభిప్రాయాలు, సూచనలు తీసుకున్నాం.

ఏదో ఒక సమయంలో అన్ని పార్టీలు జమిలి ఎన్నికలకు మద్దతు తెలిపాయి. ఇది దేశ ప్రయోజనాలతో ముడిపడిన అంశం. దేశ ప్రయోజనాల కోసం అన్ని రాజకీయ పార్టీలు ఒకే దేశం-ఒకే ఎన్నికకు మద్దతు తెలపాలని కోరుతున్నా. జమిలి ఎన్నికల వల్ల ఆదా అయ్యే డబ్బును అభివృద్ధి పనుల కోసం ఖర్చు చేయొచ్చు. దానివల్ల అంతిమంగా ప్రజలకే మేలు జరుగుతుంది" అని రామ్‌నాథ్ కోవింద్ తెలిపారు. ఒకే దేశం-ఒకే ఎన్నికపై అధ్యయనానికి కేంద్ర ప్రభుత్వం సెప్టెంబరులో కమిటీని ఏర్పాటు చేసింది.

దీనికి మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ ఛైర్మన్‌గా వ్యవహరిస్తుండగా.. కేంద్ర హెూం మంత్రి అమిత్‌షా, లోక్‌సభలో విపక్ష నేత అధిర్ రంజన్ చౌదరి, గులాం నబీ ఆజాద్, 15వ ఆర్థిక సంఘం మాజీ ఛైర్మన్ ఎన్‌కే సింగ్, లోక్‌సభ మాజీ సెక్రెటరీ జనరల్ సుభాష్ కశ్యప్, సీనియర్ న్యాయవాది హరీశ్ సాల్వే, మాజీ చీఫ్ విజిలెన్స్ కమిషనర్ సంజయ్ కొఠారీ సభ్యులుగా ఉన్నారు. ప్రత్యేక ఆహ్వానితుడిగా కేంద్రమంత్రి అర్జున్‌రామ్ మేఘ్వాల్, కమిటీ సెక్రెటరీగా కేంద్ర ప్రభుత్వ కార్యదర్శి నితిన్ చంద్రలకు బాధ్యతలు అప్పగించారు. జమిలి ఎన్నికలు నిర్వహించాల్సి వస్తే ఎదురయ్యే సవాళ్లు, ఈ ఎన్నికల వల్ల ప్రయోజనాలను, ఇతర సాధ్యాసాధ్యాలను ఈ కమిటీ పరిశీలించి నివేదిక ఇవ్వనుంది.

# రాజస్థాన్ ఎన్నికలు

- ఓబిసి ఓట్లపైన గురిపెట్టిన కాంగ్రెస్
- గుజ్జర్లను ఆకర్షించే పనిలో బిజెపి
- హస్తం గుర్తుకు అండగా ముస్లీమ్‌లు, ఆదివాసీలు
- కమలంకు దన్నుగా రాజపుత్‌లు



**జైపూర్:** ఈనెల 25వ తేదీన రాజస్థాన్‌లోని 200 అసెంబ్లీ స్థానాలకు ఎన్నికలు జరగబోతున్నాయి. ప్రతి ఐదేళ్లకొకసారి ప్రభుత్వం మారడం రాజస్థాన్‌లో అనవాయితీగా వస్తోంది. ఈసారి దాన్ని మార్చి చరిత్ర తిరగరాయాలని సిఎం అశోక్ గెహ్లాత్ భావిస్తున్నారు. అందుకోసం ఇప్పటికే అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతోపాటు మళ్లీ గెలిస్తే మరిన్ని సంక్షేమ పథకాలు అమలు చేస్తామని ఏడు గ్యారంటీలతో హామీల వర్షం కురిపించారు. అంతటితో ఆగక సోషల్ ఇంజనీరింగ్‌పైన కూడా దృష్టి పెట్టారు. ఈసారి ఓబిసి ఓట్లపైనే ప్రధానంగా కాంగ్రెస్ పార్టీ గురిపెట్టింది. అందుకునుగుణంగా తాము అధికారంలోకి వస్తే బీహార్‌లో మాదిరి కులగణన జరిపిస్తామని, దాని ఆధారంగా ఓబీసిలకు విద్యా, ఉద్యోగ అవకాశాల్లో రిజర్వేషన్లు కల్పిస్తామని హామీనిచ్చారు. తమకు సంప్రదాయంగా మద్దతునిస్తున్న ముస్లీమ్‌లు, ఆదివాసీలతోపాటు ఈసారి పెద్ద ఎత్తున ఓబిసిలను కూడా తమవైపు తిప్పుకోవాలని భావిస్తోంది. దీనికి బిజెపి కూడా కౌంటర్ స్ట్రాటజీని రూపొందిస్తోంది. కాంగ్రెస్‌కు వెన్నుదన్నుగా ఉన్న గుజ్జర్లు, మీనాలు, దళితుల్లో చొచ్చుకుపోయేందుకు ప్రయత్నిస్తోంది.

**ఆ 20 శాతం ఓబిసిలపై కాంగ్రెస్ గురి**

రాజస్థాన్ రాష్ట్ర రాజకీయాల్లో ఓబీసీలది ప్రముఖ స్థానం. రాష్ట్రంలో ప్రధానంగా ఉన్న రెండు కులాలైన జాట్లు, గుజ్జర్లు ఓబిసికి చెందిన కులాలే. జనాభాలో 35 నుండి 40 శాతం వరకు ఓబీసీలు ఉన్నారు. రాష్ట్ర అసెంబ్లీలో ఉన్న 200 మంది ఎమ్మెల్యేల్లో 60 మంది ఎమ్మెల్యేలు ఓబీసీలకు చెందిన వారే. ఈ ఓబిసిల్లో ఎక్కువ మంది బిజెపి వైపు మొగ్గుచూపుతున్నారు. బిజెపికున్న 25 మంది ఎంపీల్లో 11 మంది ఎంపీలు ఓబిసిలకు చెందిన వారే. అయితే ఓబీసీలకు రాష్ట్రంలో 21 శాతం రిజర్వేషన్లు ఉన్నప్పటికీ వీటిల్లో ప్రధానంగా నాలుగు కులాలైన జాట్లు, యాదవులు, సైనీలు, కుమావత్‌లు 70 శాతం రిజర్వేషన్లను అనుభవిస్తున్నారు. మిగిలిన దాదాపు 89 ఓబీసీ కులాల్లో తమకు తగిన న్యాయం జరగడం లేదనే ఆందోళన అధికంగా ఉంది. వీరు దాదాపు రాష్ట్ర జనాభాలో 20 శాతం మంది దాకా ఉన్నారు. వీరిపైన కాంగ్రెస్ పార్టీ దృష్టి పెట్టింది. వీరి కోసం కుల గణన చేయిస్తానని హామీనిచ్చింది. ఆ గణాంకాల ఆధారంగా రిజర్వేషన్లు కల్పిస్తామని తెలిపింది. ఇప్పటికే ఓబిసిలో ఐదు కులాలను ప్రత్యేకంగా బయటకు తీసి ఎంబిసి పేరుతో ఆరు శాతం రిజర్వేషన్లను కల్పించింది. అయినప్పటికీ మిగిలిన కులాలకు కూడా పూర్తి స్థాయిలో న్యాయం చేసేలా చర్యలు తీసుకుంటామని కాంగ్రెస్ పార్టీ హామీనిచ్చింది. జాట్‌లు మినహా మిగిలిన ఓబిసి కులాలపై కాంగ్రెస్ పార్టీ ప్రత్యేకంగా దృష్టి పెట్టింది. ఈ కులాల వారికి తగిన సంఖ్యలో టిక్కెట్లు కూడా ఇచ్చింది. ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీకి ఎప్పటి నుండో వెన్నుదన్నుగా ఉన్న గుజ్జర్లలో ఉన్న అసంతృప్తిని తొలగించే పనిలో ఉంది. ఈ సామాజిక వర్గానికే చెందిన సచిన్ పైలెట్‌కు ముఖ్యమంత్రి పదవి ఇవ్వకపోవడంతో మొన్నటి వరకు గుజ్జర్లు కాంగ్రెస్‌పై ఆగ్రహంగా ఉన్నారు. అందుకే 2019 ఎన్నికల్లో బిజెపికి ఓటు వేశారు. కానీ ఈసారి రాహుల్ గాంధీ జోక్యం చేసుకొని సచిన్ పైలెట్‌కు, గెహ్లాత్‌కు మధ్య రాజీ కుదిర్చారు. సచిన్ పైలెట్ కోరిన సభ్యులకు టిక్కెట్లు ఇచ్చారు. దీంతో గుజ్జర్లను కూడా తిరిగి దారిలో పెట్టుకున్నట్లయింది.

**బిజెపిపై జాట్‌లలో అసంతృప్తి**

రాజస్థాన్‌లో బలమైన సామాజిక వర్గం జాట్‌లు. వీరు రాష్ట్ర జనాభాలో 9 శాతం దాకా ఉన్నారు. అన్ని పార్టీలు కలిపి గత అసెంబ్లీలో 42 మంది జాట్ ఎమ్మెల్యేలు ఉన్నారు. జాట్‌లలో కాంగ్రెస్‌కూ కొంత పట్టు ఉన్నప్పటికీ మొదటి నుండి బిజెపివైపే ఎక్కువమంది మొగ్గు చూపేవారు. మొన్నటి వరకు కాంగ్రెస్‌తోపాటు బిజెపికి కూడా రాష్ట్ర అధ్యక్షులుగా జాట్ నేతలే ఉన్నారు. అయితే 2023లో బిజెపి జాట్ సామాజిక వర్గానికి చెందిన సతీష్ పూనియాను పార్టీ అధ్యక్ష పదవి నుంచి తొలగించి బ్రహ్మణ సామాజిక వర్గానికి చెందిన పిసి జోషికి ఇచ్చింది.

ఇది జాట్‌లలో పెద్ద వ్యతిరేకతను కలుగజేస్తోంది. తమకు ముఖ్యమంత్రి పదవి కావాలని కోరుకుంటున్న జాట్‌లకు పార్టీ అధ్యక్ష పదవి కూడా దక్కకపోవడంతో సహజంగానే వారు బిజెపిపై కోపంగా ఉన్నారు. దీనికితోడు గతంలో బిజెపి నుండి బయటకు వచ్చి రాష్ట్రీయ లోక్‌తంత్రిక్ పార్టీ(ఆర్‌ఎల్‌పి) అని స్వంత కుంపటి పెట్టుకున్న జాట్ నేత హనుమాన్ బెనీవల్ బిజెపికి తలనొప్పిగా మారాడు. ఈయన జాట్ ఓట్లను ఛాంపియన్ చేస్తూ బిజెపి అవకాశాలను తగ్గిస్తున్నాడు. గతంలో రాజస్థాన్‌లో జరిగిన ఉప ఎన్నికల్లో ఈయన పార్టీ పోటీ చేసి జాట్ ఓట్లను చీల్చిన కారణంగా కాంగ్రెస్ పార్టీ సునాయాసంగా గెలిచింది.

**రాజపుత్‌లలో బిజెపికి తిరుగులేని ఆధిక్యత**

రాజస్థాన్ మొత్తం జనాభాలో రాజపుత్‌లు ఆరు శాతం వరకు ఉన్నారు. వీరు మొదటి నుండి బిజెపి వైపే ఉన్నారు. గతంలో బిజెపికి ముఖ్యమంత్రులుగా పనిచేసిన వసుంధరరాజే, భైరాంసింగ్ షెకావత్‌లు ఈ వర్గానికి చెందిన వారే. వీరితోపాటు రాజ్యవర్ధన్‌సింగ్ రాథోడ్, దియా కుమారిలకు కూడా బిజెపి అధిక ప్రాధాన్యత ఇవ్వడంతో ఈ వర్గంలో బిజెపి పట్టు చెక్కు చెదరలేదు. గతంలో రాజపుత్‌ల ఓట్లను లాగేందుకు కాంగ్రెస్ ప్రయత్నించినప్పటికీ అది పెద్దగా సక్సెస్ కాలేదు. గత ఎన్నికల్లో బిజెపి 29 మంది రాజపుత్‌లను ఎంఎల్ఎ అభ్యర్థులుగా నిలబెడితే 24 మంది గెలిచారు. అదే కాంగ్రెస్ పార్టీ 15 మంది నిలబెడితే కేవలం ఇద్దరు మాత్రమే గెలిచారు.

**ఆదివాసీలు, దళితుల్లో కాంగ్రెస్‌దే పట్టు**

రాజస్థాన్‌లో ఆదివాసీలు, దళితులకు కూడా రాజకీయాల్లో ప్రత్యేకపాత్ర ఉంది. ఆదివాసీలు పూర్తిస్థాయిలో కాంగ్రెస్ పార్టీకి మద్దతునిస్తుండగా దళితుల్లో మాత్రం అత్యధిక మంది కాంగ్రెస్ వైపు మొగ్గు చూపుతున్నారు. ఆదివాసీలు మొత్తం జనాభాలో 13.5 శాతం ఉండగా వీరిలో రెండు కులాలు మీనాలు 6.5 శాతం, బిల్లులు ఐదు శాతం దాకా ఉన్నారు. ఈ రెండు కులాలు కాంగ్రెస్‌కు పూర్తిస్థాయిలో మద్దతునిస్తున్నాయి. అయితే దళితుల్లో మాత్రం కాంగ్రెస్‌తోపాటు బిజెపికి కూడా కొంత పట్టు ఉంది. గత ఎన్నికల్లో రాష్ట్రంలో ఉన్న 34 ఎస్‌సి రిజర్వడ్ సీట్లలో కాంగ్రెస్ 19, బిజెపి 12 గెలుచుకున్నాయి. ఈసారి కూడా ఇదే పరిస్థితి ఉంటుందని కాంగ్రెస్ భావిస్తుండగా మరిన్ని ఎస్‌సి సీట్లు గెలవాలని బిజెపి ప్రయత్నిస్తోంది.

# తుది దశకు కాల్పుల విరమణ చర్చలు: హమాస్

గాజాలో కాల్పుల విరమణ చర్చలు తుది దశకు చర్చలు చేరుకున్నట్లు ఉగ్రసంస్థ హమాస్ ఓ కీలక ప్రకటన చేసింది. ఇజ్రాయెల్‌తో సంధికి చేరువవుతున్నట్లు హమాస్ అధినేత ఇస్మాయిల్ హనియా ప్రకటించారు. ఈ మేరకు సామాజిక మాధ్యమంలో పోస్ట్ కూడా చేశారు. హమాస్, ఇజ్రాయెల్ రక్షణదళం–IDFకు మధ్య జరుగుతున్న పోరాటంలో సామాన్య ప్రజలే ఎక్కువగా బలైపోతున్న నేపథ్యంలో ఇరుపక్షాల మధ్య సంధి కుదిర్చే ప్రయత్నాలు ముమ్మరంగా సాగుతున్నాయి. ఖతార్ మధ్యవర్తిత్వంలో ఈజిప్టు, కొన్ని అరబ్ దేశాలు, అమెరికా కొద్దిరోజులుగా సంధి కుదిర్చేందుకు ఇరుపక్షాలతో చర్చలు జరుపుతున్నాయి. అక్టోబర్ 7న హమాస్ ఉగ్రసంస్థ అపహరించిన బందీలను విడుదల చేసే వరకూ దాడులు ఆపబోమని.. ఇజ్రాయెల్ చెబుతోంది. ఈ నేపథ్యంలో సంధి ప్రయత్నాలు తుదిదశకు చేరుకుంటున్నట్లు సోమవారం అమెరికా అధ్యక్షుడు బైడెన్ వెల్లడించారు. తాజాగా హమాస్ సంస్థ అధిపతి ఇస్మాయిల్ హనియా కూడా ఇదే విషయాన్ని సోషల్ మీడియా వేదికగా వెల్లడించారు.

ఇజ్రాయెల్‌తో సంధికి చేరువవుతున్నామని హమాస్ అధినేత ఇస్మాయిల్ హనియా తెలిపారు. సంధికి 5 రోజుల పాటు కాల్పులు విరమణ ప్రతిపాదనలు చేసినట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. ఈ ఐదు రోజులు



క్షేత్రస్థాయిలో కాల్పుల విరమణ, దక్షిణ గాజాలో ఇజ్రాయెల్ వైమానిక దాడులు తగ్గించాలని ప్రతిపాదించినట్లు తెలిసింది. ప్రతిగా 50 నుంచి 100 మంది బందీలను హమాస్ విడుదల చేయనుందట. విడుదల చేసే బందీల్లో సామాన్య పౌరులు, విదేశీయులు ఉంటారని.. బందీలుగా ఉన్న ఇజ్రాయెల్ సైనికులను విడుదల చేయబోమని హమాస్ చెప్పినట్లు సమాచారం. ఈ ఒప్పందంలో భాగంగా ఇజ్రాయెల్ జైళ్లలో ఉన్న 300 మంది పాలస్తీనా వాసులను విడుదల చేయాలని హమాస్ ప్రతిపాదించినట్లు తెలిసింది.

# కార్గో షిప్ హైజాక్ వీడియో విడుదల చేసిన హౌతీ ఉగ్రవాద సంస్థ



గెలాక్సీ లీడర్ రవాణా నౌకను హైజాక్ చేసిన వీడియోను హౌతీరెబల్స్ బహిర్గతం చేశారు. ఎర్ర సముద్రంపై వెళుతున్న ఆ కార్గో షిప్‌ను ఓ హెలికాప్టర్‌తో వెంబడించి రెబల్స్ అదుపులోకి తీసుకున్నారు. దీనికి సంబంధించిన దృశ్యాలు.. హాలీవుడ్ సినిమాలో యాక్షన్ సీన్లకు ఏ మాత్రం తీసిపోని విధంగా ఉన్నాయి.

తిరుగుబాటుదారులు హెలికాప్టర్‌లో ఎర్రసముద్రంపై ఉన్న నౌక దగ్గరకు చేరుకున్నారు. షిప్‌పై ఎవరూ లేని సమయంలో దాదాపు 10 మంది సాయుధ వ్యక్తులను హెలికాప్టర్ సహాయంతో ఓడ డెక్‌పై దింపినట్లు వీడియోలో చూపించారు. ఆయుధాలు ధరించిన వ్యక్తులు సిబ్బందిని బెదిరించారు. అందులోంచి దిగిన హౌతీరెబల్స్ నినాదాలు చేస్తూ, కాల్పులు జరుపుతూ పరిగెత్తి.. వీల్‌హౌస్, కంట్రోల్ సెంటర్‌ను తమ ఆధీనంలోకి తీసుకున్నారు. తర్వాత నౌకను యెమెన్‌లోని సలీఫ్ పోర్టుకు మళ్లించారు. ఓడపై దాడి కేవలం ఆరంభం మాత్రమే అనీ.. గాజాపై యుద్ధాన్ని ఆపేంత వరకు ఇజ్రాయెల్‌పై సముద్ర దాడులు చేస్తామని హౌతీ అధికార ప్రతినిధి తెలిపారు. నౌక తుర్కియే నుంచి భారత్‌కు వస్తున్న సమయంలో హైజాక్ జరిగింది. అందులోని 25 మంది సిబ్బందిని హౌతీ రెబల్స్ బందీలుగా తీసుకున్నారు. కాగా.. ఆ నౌక తమది కాదని ఇజ్రాయెల్ స్పష్టం చేసింది. హమాస్‌పై యుద్ధంలో ఇజ్రాయెల్ నౌకలను లక్ష్యంగా చేసుకుంటామని ఇప్పటికే రెబల్స్ శపథం చేశారు.

కార్గో నౌకను హైజాక్ చేసిన హౌతీ తిరుగుబాటుదారులను నేరుగా సంప్రదిస్తున్నట్లు జపాన్ తెలిపింది. గెలాక్సీ లీడర్‌ను విడుదల చేయించేందుకు ఇతర దేశాలతో పాటు.. ఇజ్రాయెల్‌తోనూ సంప్రదింపులు జరుపుతున్నట్లు సోమవారం వెల్లడించింది. ఈ చర్యను తీవ్రంగా ఖండించిన జపాన్ ప్రభుత్వం... తిరుగుబాటుదారుల నుంచి నౌకను విడుదల చేయించేందుకు కృషి చేయాలని ఇరాన్, సౌదీ అరేబియా, ఒమన్ దేశాలకు విజ్ఞప్తి చేసింది. కాగా, నౌక హైజాక్ ఘటనపై ఇజ్రాయెల్ ప్రధానమంత్రి బెంజిమిన్ నెతన్యాహు ఖండించారు. దీనిని చాలా తీవ్రమైన సంఘటనగా పేర్కొన్నారు.

## ఆఫ్ఘనిస్తాన్‌లో 4.1 తీవ్రతతో మరో భూకంపం



ఆఫ్ఘనిస్థాన్‌లో భూకంపం సంభవించింది. సోమవారం అర్ధరాత్రి దాటిన కొద్దిసేపటికే రాజధాని కాబూల్‌కు పశ్చిమాన 4.1 తీవ్రతతో భూకంపం సంభవించిందని నేషనల్ సెంటర్ ఫర్ సిస్మోలజీ (ఎన్‌సిఎస్) తెలిపింది. మంగళవారం అర్ధరాత్రి 12.03 గంటలకు భూకంపం సంభవించగా, భూకంప కేంద్రం కాబూల్‌కు పశ్చిమాన ఉంది.

భూమి అంతర్భాగంలో 73 కిలోమీటర్ల లోతులో ఈ ప్రకంపనలు సంభవించాయని పేర్కొంది. అర్ధరాత్రి భూమి కంపించడంతో ప్రజలు ఇళ్ల నుంచి బయటకు పరుగులు తీశారు. నష్టం వివరాలు తెలియరాలేదని అధికారులు తెలిపారు.

## అమెరికా రక్షణ శాఖ మంత్రితో ఉక్రెయిన్ అధ్యక్షుడు భేటీ



ఉక్రెయిన్ పర్యటనలో ఉన్న అమెరికా రక్షణ మంత్రి లాయిడ్ ఆస్టిన్ ఉక్రెయిన్ అధ్యక్షుడు వోలోడిమిర్ జెలెన్స్కి సోమవారం సమావేశమై సైనిక సాయం కొనసాగింపుపై చర్చించారు. రష్యా–ఉక్రెయిన్ యుద్ధంలో ప్రస్తుత పరిస్థితి గురించి ఆస్టిన్‌కు జెలెన్స్కి వివరించారు. ఉక్రెయిన్ వ్యూహాత్మక లక్ష్యాలు, ప్రాధాన్యతలు, అవసరాల గురించి తెలియజేశారు. ఉక్రెయిన్‌కు నిరంతరాయంగా ఆయుధాలు, మందుగుండు సామగ్రి సరఫరాను కొనసాగించాలని యునైటెడ్ స్టేట్స్, జెలెన్స్కి ఇతర భాగస్వాములను కోరారు. నల్ల సముద్రంలో భద్రత, ప్రత్యామ్నాయ నల్ల సముద్రం ఎగుమతి కారిడార్ పనితీరు గురించి కూడా చర్చించారు.

# కూలిన బంగారు గని.. 10 మంది మృతి

దక్షిణ అమెరికా దేశమైన సురినామ్ రాజధాని పరామారిబోలో విషాదకర ఘటన చోటు చేసుకుంది. బంగారు గనిలో అక్రమంగా పసిడిని తవ్వేందుకు వెళ్లి 10 మంది ప్రాణాలు కోల్పోయారు. ఒక్కసారిగా గని కూలడం వల్ల వీరంతా చనిపోయారని ఆ దేశ అధ్యక్షుడు చాన్ సాంటోకి వెల్లడించారు. అక్రమంగా బంగారాన్ని తవ్వేందుకు అక్రమంగా సోమవారం బంగారు గనిలోకి వెళ్లారు కొంత మంది వ్యక్తులు. అప్పటికే కొంత భాగం కూలిపోయిందని తెలిపారు. అయితే విషయం తెలుసుకున్న అక్కడి పోలీసులు ఘటనా స్థలానికి వెళ్లి రెస్క్యూ చేపట్టారు. అప్పటికే అందులోకి దిగినవాళ్లు చనిపోయారని నిర్ధారించారు.



గనిలోపల మరెవరైనా ఉన్నారా అనేది తెలియాల్సి ఉంది. సురినామ్ బంగారు గనులకు పెట్టింది పేరు. ఈ గోల్డ్ మైన్స్‌లో అమెరికా, కెనడాకు చెందిన అనేక కంపెనీలు భారీగా పెట్టుబడులు పెట్టాయి. అయితే ఇటీవల కాలంలో అనధికారికంగా కూడా బంగారు గనులను కొందరు అక్రమార్కులు తవ్వుతున్నట్లుగా అధికారులు చెబుతున్నారు. అయితే అక్రమ మైనింగ్‌ను అరికట్టేందుకు అధికార యంత్రాంగం కఠిన చర్యలు తీసుకుంటున్నా ఫలితం లేకుండా పోతోంది. ప్రస్తుతం ఈ అంశం అక్కడి ప్రభుత్వానికి పెను సవాల్‌గా మారిందని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు.

## నేటి నుండి సూపర్ ఫ్రైడే సేల్ ప్రారంభం




కువైట్: లులూ హైపర్‌మార్కెట్, రిటైల్ షాపింగ్ కోసం ఎంపిక చేసుకునే గమ్యస్థానం, నవంబర్ 22 నుండి రెండు వారాల పాటు తన మెగా సూపర్ సేల్ ఆఫ్ ది ఇయర్‌ను ప్రారంభించనుంది. పక్షం రోజుల సూపర్ సేల్స్‌లో ఆన్‌లైన్ మరియు ఆఫ్‌లైన్ మరియు కువైట్‌లోని అన్ని లులూ హైపర్‌మార్కెట్ అవుట్‌లెట్‌లలో విస్తృత శ్రేణి వర్గాలలో అపూర్వమైన తగ్గింపులు, అద్భుతమైన ఆఫర్‌లను వాగ్దానం చేస్తుంది. సూపర్ సేల్‌లో మొబైల్‌లు, టాబ్లెట్‌లు, ల్యాప్‌టాప్‌లు, టీవీలు, ఎలక్ట్రానిక్స్, గేమింగ్ పరికరాలు, గృహోపకరణాలు, అందం గాడ్జెట్లు, ఫ్యాషన్, పాదరక్షలు వంటి వాటితో సహా అద్భుతమైన ధరలకు కొనుగోలుదారులు షాపింగ్‌లో మునిగిపోతారు. కళ్లజోడు, మేకప్, అందం, జీవనశైలి, బొమ్మలు, నిత్యావసర వస్తువులు వంటి కిరాణా, తాజా ఆహారాలు కూడా. రెండు వారాల మెగా సూపర్ సేల్ యొక్క హైలైట్ 'సూపర్ ఫ్రైడే'లో అన్ని ఉత్పత్తి వర్గాలపై ఫ్లాట్ 50 శాతం తగ్గింపును అందజేస్తుంది, షాపర్‌లు సంవత్సరంలో అత్యుత్తమ ధరలకు ఎంపిక చేసిన వస్తువులను కొనుగోలు చేయడానికి వీలు కల్పిస్తుంది. సూపర్ సేల్ కాలంలో నమ్మశక్యం కాని డిస్కౌంట్‌లతో పాటు, లులూ హైపర్‌మార్కెట్ క్రెడిట్ కార్డ్ హోల్డర్‌లకు ప్రత్యేకమైన ఆఫర్‌లు మరియు ప్రత్యేక తక్షణ డిస్కౌంట్‌లను అందించడానికి అనేక ప్రముఖ బ్యాంకులతో సహకరిస్తోంది, సూపర్ సేల్ పక్షం రోజులను మరింత ఆకర్షణీయంగా, బడ్జెట్–స్నేహపూర్వకంగా చేస్తుంది. ఆశ్చర్యకరమైన ఆఫర్‌ల శ్రేణి, మునుపెన్నడూ లేని ధరలతో, సూపర్ సేల్ పీరియడ్ లులూ హైపర్‌మార్కెట్‌లో షాపింగ్‌ను మరింత ఉత్తేజకరమైన మరియు చిరస్మరణీయ ఈవెంట్‌గా మార్చడానికి కట్టుబడి ఉంది.

## అదుపుతప్పి సముద్రంలోకి దూసుకెళ్లిన నిఘా విమానం..




అమెరికా సంయుక్త రాష్ట్రాల్లోని హవాయి దేశంలో ప్రమాదం జరిగింది. అమెరికా నావికాదళానికి చెందిన ఓ భారీ విమానం రన్‌వేపై అదుపుతప్పి సముద్రంలోకి దూసుకెళ్లింది. హవాయిలోని మెరైన్ కోర్ బేస్ వద్ద సోమవారం మధ్యాహ్నం 2 గంటల ప్రాంతంలో ఈ ఘటన జరిగింది. కోర్ ప్రతినిధి ఓర్లాండో ప్రెజ్ దీనిని ప్రకటించారు. ప్రమాదం జరిగిన వెంటనే కోస్ట్ గార్డు సిబ్బంది స్పందించారు. విమానంలోని సిబ్బంది సురక్షితంగా బయటపడ్డారు.

అక్కడ సముద్రంలో బోటు షికారు చేస్తున్న వ్యక్తులు నీటిపై తేలియాడుతున్న ఈ విమానాన్ని చూసి ఆశ్చర్యపోయారు. ఇప్పుడు దీనికి సంబంధించిన వీడియో వైరల్‌గా మారింది. ప్రమాదం జరిగిన సమయంలో దృశ్యమానత తక్కువగా ఉన్నట్లు తెలుస్తోంది. పి–8 పోసిడాన్ విమానం అమెరికా నౌకాదళంలో చాలా ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. ఇది గాలి ద్వారా జలాంతర్గాములపై దాడి చేయగలదు. అంతేకాదు.. ఈ విమానం భారీ నిఘాను కూడా సేకరించగలదు. ఇది టార్పెడోలు, క్రూయిజ్ క్షిపణులను కూడా మోసుకెళ్లగలదు. ప్రమాదం జరిగిన సమయంలో విమానంలో ఎలాంటి ఆయుధాలు ఉన్నాయో వెల్లడించలేదు. ఈ విమానాన్ని నిర్వహిస్తున్న పెట్రోల్ స్క్వాడ్రన్ కనోహే బేలో ఉంది. మెరైన్ కోర్ ప్రధాన కార్యాలయం కూడా హవాయిలో ఉంది. ప్రపంచంలో, పి–8 విమానాలను ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, బ్రిటన్, నార్వే, భారతదేశం యొక్క సైన్యాలు కూడా ఉపయోగిస్తాయి.

## “ బాబు ష్యూరిటీ - భవిష్యత్తుకు గ్యారెంటీ ”



# అన్నదాత పథకం




# ప్రతి రైతుకి ఏడాదికి

# రూ. 20,000 ఆర్థిక సాయం